ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 295, పేజీలు : 12 వెల : 6.50

**ఇజ్రాయెల్-హామాస్ మధ్య కాల్పుల విరమణ మొదలు** 5లో

**ఉత్తరకాశీ టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతా సిద్ధం**

## గ్రామీణ ఆరోగ్యకేంద్రాల నుంచే
# కేన్సర్ పరీక్షలు



బోధనాస్పత్రిలో కేన్సర్ బాధిత పిల్లల కోసం ప్రత్యేక వైద్యవిభాగం

ఆరోగ్యశ్రీ పథకంలో అపరిమిత సేవలు

ఆరోగ్య సురక్షలోనూ తక్షణ వైద్యసేవలు: సీఎం జగన్

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** కేన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు నూతన సేవలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది. అత్యాధునీకంగా అందుబాటులో ఉండే విధంగా 54కు కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది.ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు పరిధి ఆస్పత్రుల్లో కేన్సర్ వ్యాధిగ్రస్తుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఇప్పటికే సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ రోగులకు అందించే సేవల పట్ల అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేసారు.ఈ క్రమంలో క్యాన్సర్ వైద్యసేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తరించింది.ఈ పథకం పరిధిలో వైద్యసేవలను అపరిమితం చేసింది.వ్యాధిగ్రస్తులకు అవసరతలకు అనుగుణంగా వైద్యసేవలను అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని గ్రామీణ పరిధిలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఆందోళనకరమైన పరిస్దితుల్లో ఉంది.మహిళల్లో ఎక్కువగా రొమ్ము.సర్వైకల్ క్యాన్సర్ ఎక్కువగా ఉంటున్నట్లు సమాచారం.దీంతో పాటుగా శ్వాస సంబంధమైన క్యాన్సర్ కన్పిస్తోంది.పిల్లల్లోను క్యాన్సర్‌వ్యాధి లక్షణాలను గుర్తిస్తున్నారు.క్యాన్సర్ బాధితులకు పూర్తి స్వస్థత,ఈ వ్యాధితో జరుగుతున్న మరణాలను నియంత్రించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులోభాగంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయి నుంచి క్యాన్సర్‌ను గుర్తించేందుకు స్క్రినింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రతి కమ్యూనిటీ.ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది ఏపీ ప్రభుత్వం, ఇందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పరధిలోకి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను తీసుకుని వచ్చి,వారికి కిమో సైకిల్స్,ఇతర చికిత్సా విధానాల్లో ఎంత ఖర్చుయిన భరిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా సందర్భాల్లో ప్రకటించారు.ఈ వ్యాది గ్రస్తులకు రాష్ట్రంలోని,పోరుగు రాష్ట్రాల వైద్యశాలల్లో సేవలు వర్తింపచేస్తున్నట్లు ప్రకటించారు.అంతేకాకుండా వీరికి చికిత్స అనంతర విశ్రాంతి సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు. ప్రతి కమ్యూనిటీ, ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తుంది.రాష్ట్రంలో ఆరోగ్యశ్రీపరంగా క్యాన్సర్ వైద్యసేవల విస్తరణకు సంబంధించి అధికారిక ఆదేశాలను రాష్ట్ర ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వుల రూపంలో జారీ చేసారు. వీటితో పాటు రాష్ట్రంలోని ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందించేందుకు వీలుగా గ్రామాల్లో విలేజీ క్లినిక్,పట్టణాలు,నగరాల్లో అర్బన్‌క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతికేంద్రంలో ల్యాబ్స్ ఉంటాయన్నారు. ఇక్కడనుంచి క్యాన్సర్ స్క్రినింగ్‌కు చర్యలు తీసుకుంటామన్నారు.ఆరోగ్యశ్రీ ≫2



ఐఆర్ఆర్ కేసు: చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై

# విచారణ 29కి వాయిదా

## ఇసుక స్కాం కేసులో విచారణ 30కి

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షతనేత చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కేసుపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు తదపురి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.ఈ లోపుగా ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో చంద్రబాబు పూర్తిస్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.ఆయనకు ఈ కేసులో కీలకప్రమేయం ఉందనడానికి అనేక ఆధారాలున్నాయని సీఐడీ న్యాయవాదులు వాదించారు.ఇది కేవలం చంద్రబాబును వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అభాసుపాలు చేసేందుకు సీఐడీ ఆధారాలు లేకుండా ఈ కేసును ఆపాదించిందని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. చంద్రబాబుకు ఈ ≫2



# డిసెంబరు 9నుంచి కులగణన మొదలు
## -మంత్రి చెల్లుబోయిన

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపీలో కులగణన కార్యక్రమం డిసెంబరు నెల 9నుంచి ప్రక్రియ మొదలవుతుందని స్పష్టం చేసారు. ప్రతిపక్షాలకు కులగణన అనగానే వెన్నులో చలిపుడుతుందన్నారు.సామాజిక కోణంలోనే కులగణన జరుగుతుందన్నారు. ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారపత్రంలో దాదాపు వందేళ్ల తరువాత కులాల వారీగా లెక్కల సేకరణ రాష్ట్రంలో జరుగనుందన్నారు. పేదవాడి జీవితానికి సమగ్రత కులగణన భద్రత కల్పిస్తుందన్నారు.సామాజిక సాధికారితకు చిరుమామాగా సీఎంజగన్ ఉన్నారన్నారు. ప్రస్తుతం కులగణన కోసం కులసంఘాల నాయకుల అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. విజయవాడ, తిరుపతి, కర్నూలు విశాఖ, రాజమహేంద్రవరం నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు.బీసీ సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్, మెయిల్ ద్వారా కూడా సూచనలు తీసుకుంటామన్నారు. కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం ≫2

## 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'తో
# ప్రజలకు మెరుగైన సేవలు
### కేంద్రపథకాల ప్రయోజనాలు అందరికి అందించడమే లక్ష్యం: గవర్నర్ నజీర్

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ అందించటమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్యఉద్దేశ్యమని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరుకు సమీపంలోని లాల్‌పురంలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దూల నజీర్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభరి అధికారి పియూష్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు, రాజ్యసభ సభ్యుడు, అయోధ్య రామిరెడ్డి, జడ్పీ చైర్స్‌పర్సన్ హెనీ క్రిస్టినా. జెసి రాజకుమారి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, గుంటూరు మేయర్ కావటి మనోహార్ నాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి, జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ సందర్శించారు. పంట పొలాల్లో రసాయనాలు వెదజల్లెందుకు ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ ప్రదర్శనలను పరిశీలించారు. వికసిత్ సంకల్ప యాత్ర ఐఈసీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం గవర్నర్ మాట్లాడారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రజల సంతృప్తిస్థాయిని పెంచే ప్రధాన ఉద్దేశనయంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాపనతంగా అన్ని గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు , పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించేలా నిర్వహించటం జరుగుతోందన్నారు. అర్హత ఉండి పథకాల ప్రయోజనాలు పొందని వారికి లబ్దిని అందించటం, పథకాల గురించి వివరించటం, యాత్ర సమయంలో గుర్తించిన అర్హులకు పథకాలు అమలుకు నమోదు చేయటం ప్రధాన లక్ష్యాలని తెలిపారు. భారత ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గ్రామీణ, పట్టణ నగరపాంతాల్లో నివసించే ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలను సంతృప్తి స్థాయిలో అమలు చేస్తోందన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ప్రధాన కార్యక్రామల్లో పేదకుటుంబాలకు ఉచిత ఆరోగ్య సంరక్షణకు సంవత్సరానికి రూ. 5లక్షలు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా అందిస్తోందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,అర్బన్ హౌసింగ్‌స్కీమ్, స్వచ్ఛభారత్ ≫2




శుక్రవారం గుంటూరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న గవర్నర్ నజీర్

# వైజాగ్ మీకు చేసిన అన్యాయం ఏమిటి?
## ఇక్కడికి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ఎందుకు వద్దంటున్నారు?
### మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్న

**విశాఖపట్నం, నవంబరు 24, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ రాష్ట్రంలో లేదా? ఈ ప్రాంతం అభివృద్ధి చెందాల్సిన అవసరం లేదా అని పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శుక్రవారం సర్క్యూట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం పై ఎందుకంత అక్కసు వెళ్లగక్కుతున్నారు. గ్రాఫిక్స్‌లో చూసిన అమరావతిలోనే ప్రభుత్వం ఉండాలా? అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నుంచైనా పరిపాలించవచ్చు ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించడం సరికాదు విశాఖ పట్నం ఎంతో శక్తివంతమైన నగరం నగరానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంది ఎగ్జిక్యూటివ్ క్యాపలిటల్ వల్ల ఇక్కడ ఎంతో పురోగతి ఉందని మంత్రి సృష్టీకరించారు. పొలిటికల్ టూరిస్టులుగా చంద్రబాబు ఆయన పుత్రులు ప్రభుత్వ నిర్ణయాన్ని అదే పనిగా తప్పుపడుతున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ప్రజలు హర్షిసున్నారు. ఇకనైనా చంద్రబాబు వాస్తవాలు గుర్తించాలి అని వైఖరి మార్చుకోవాలని కోరారు.



**ఎందుకంత అక్కసు?:** విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలు తరలింపునకు సంబందించి నిన్న ప్రభుత్వం జీఓ జారీ చేసింది శాఖలకు నగరంలో భవనాల కేటాయింపును అందులో వివరించారు. దీనిపై ఉత్తరాంధ్రబిడ్డగా ఈ ప్రాంత ≫2

# రెండు ఘోర ప్రమాదాల్లో
## ఏడుగురు మృతి

**తిరుపతి జిల్లాలో కాలేజీ బస్సు-కారు ఢీ: నలుగురు దుర్మరణం**

**మరొక మహిళ పరిస్థితి విషమం, 10మంది విద్యార్థులకు గాయాలు**




కాలేజీ బస్సు-కారు ఢీకొన్న దృశ్యం

**నారాయణవనం(తిరుపతి జిల్లా), నవంబర్ 24 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలం స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పుత్తూరు నుంచి పిచ్చాటూరు వైపుగా వెలుతున్న పుత్తూరు డిగ్రీ కళాశాలకు సంబందించిన బస్సు, చెన్నై నుంచి పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం గ్రామానికి చెందిన రమేష్‌నాయుడుతో పాటు కుటుంబసభ్యులు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో కారులోని నలుగురు అక్కడక్కడే దుర్మరణం చెందారు. కారులోని మరో మహిళలకు తీవ్రగాయాలు ఏర్పడింది. ఈ ఘనటలో కాలేజీ బస్సులో ప్రయాణిస్తున్న ≫2

## కావలి జాతీయ రహదారిపై మరో ముగ్గురు దుర్మరణం

**కావలి(నెల్లూరు), నవంబరు 24 ప్రభాతవార్త:** తిరుమల వెంకన్న దర్శనం చేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రూరల్‌మండలం రుద్రకోట సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. విజయవాడకు చెందిన వస్త్రవ్యాపారి ≫2



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు




శుక్రవారం పాలకొండ మండలం చినమంగళాపురంలో జరిగిన సాధికారిత సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం రాజన్న దొర. బస్సు యాత్రలో పాల్గొన్న అశేష జనసందోహం

# అందరికి సమన్యాయం జగన్ లక్ష్యం

బడుగు, బలహీనవర్గాలకు అనేక పథకాలు

అగ్రవర్ణపేదల సంక్షేమానికీ ప్రాధాన్యం

పాలకొండ ప్రజాసాధికారత యాత్రలో డిప్యూటీ సిఎం రాజన్న దొర

**పాలకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి అమలుచేయలేని పథకాలు అవలంభించి తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజాహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, పేద, గిరిజన, బడుగు బలహీన వర్గాలు, అగ్రవర్ణాల పేదలకు కూడా సమ న్యాయం, సామాజిక న్యాయం చేశారని గిరిజన శాఖామాత్యులు, డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర వ్యాఖ్యానించారు. పాలకొండ మండలం చినమంగళాపురంలో శుక్రవారం సామాజిక సాధికారత యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర పాలకొండ ఎంఎల్ఎ విశ్వసరాయి కళావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అతిధిగా వ్యవహరించిన రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర మాట్లాడుతూ నిరుపేద బడుగు, బలహీన వర్గాల వారికి అన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే చెల్లిందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీలతో విబేధం లేకుండా సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఎక్కడా చేయలేని సంక్షేమాలను అమలు చేసి ఎటువంటి అవినీతి జరగకుండా నేరుగా నిరుపేదలకు బ్యాంకు అకౌంట్లలో జమచేసే విధానం అమలు చేశారన్నారు. గత ప్రభుత్వంతో సరిపోల్చుకోవాలన్నారు. గత టిడిపి ప్రభుత్వం ≫2

# ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

కేంద్ర కేబినెట్ కార్యదర్శికి ప్రధాని మోడీ ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్24:** ఎస్సీ రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా,ఇతర అధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఎన్నికల నేపథ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పిఎస్) నిర్వహించిన సభలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌కు సంబంధించి త్వరలో ఓ కమిటీ ఏర్పాటు ≫2




శుక్రవారం న్యూఢిల్లీలోని జాతీయవార్ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న బ్రిటన్ రక్షణమంత్రి కార్యదర్శి డేవిడ్ విలియమ్స్

## విచారణ 29కి వాయిదా

>> కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని వాదించారు.ఇరుపక్షాల వాదనను విన్న తరువాత హైకోర్టు ధర్మాసనం కేసును ఈ నెల 29కి వాయిదా వేసింది.ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.సీఐడీ ఆపాదించిన మరో కేసు ఇసుక కుంభకోణంలో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ గురువారం జరిగింది.ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.ఈ కేసులో చంద్రబాబు ప్రభుత్వ హయంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి ఆయన విధానాల కారణంగా తీవ్ర నష్టం జరిగిందని సీఐడీ ఆరోపించారు.చంద్రబాబు తన అనుచరులకు,పార్టీ నేతలకు ఇసుకలో భారీగా సంపాదించుకునేందుకు అవకాశం కల్పించారని ఆరోపించారు.

## ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

>> చేయనున్నట్లు ప్రకటించారు. రిజర్వేషన్ల ఫలాలు తమకు అందడం లేదంటూ ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల నుంచి చేస్తున్న ప్రతి పోరాటంలో బీజేపీ వారికిఅండగా నిలిచిందని మోదీ చెప్పారు. ఈ అన్యాయానికి వీలైనంత త్వరగా ముగింపు పలికేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఎస్సీలకు సాధికారత కల్పించడానికి సాధ్యమైన అన్నిమార్గాలను అనుసరించే కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులకు ప్రధాని సూచించినట్లు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎకె గోయెల్ ఇంట్లో ఎన్నికల సంఘం తనిఖీలు

**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:** నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో గల విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గోయల్ ఇంట్లో శుక్రవారం రాత్రి ఎన్నికల సంఘం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. గోయల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచి వుంచారని అందిన సమాచారం మేరకు పోలీసుల సహాయంతో ఎన్నికల సంఘం అధికారులు ఈ సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా గోయల్ ఇంటి బయట జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవిల నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆందోళనకు దిగడంతో పాటు ఇం ట్లోకి చొప్పుకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో గోయల్ ఇంటి వద్ద కొద్దిసేపు ఉద్రిక్త నెలకొంది. రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ అక్రమ నగదు తరలింపు విషయంలో, డబ్బులు దాచివుంచిన అంశంలో పోలీసులతో పాటు ఎన్నికల సంఘం అధికారులు తీవ్రంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల దాడులు, సోదాలు చేసిన పోలీసులు 600 కోట్ల రూపాయల నగదు, నగలు, ఇతర విలువైన వస్తువులను జప్తు చేశారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో వుంటున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గో యల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచివుంచారని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఇదే సమయంలో ఇందులో నిజం వుందని కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఎన్నికల సంఘం అధికారులు టాస్క్‌ఫోర్స్, శాంతి భద్రతల పోలీసులతో కలిసి సర్చ్ వారంట్‌తో ఆకస్మికంగా తనిఖీలు చేబట్టారు.

## కేన్సర్ పరీక్షలు

>> పథకం పరిధిలో క్యాన్సర్ వైద్యసేవలతో పాటుగా కుష్టు వ్యాధిగ్రస్తులకు,బోదకాలు వారికి నెలవారి సామాజిక పెన్షన్‌ను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చర్యలు చేపట్టారు.ఆ దిశలో కార్యాచరణను ఆరంభించారు. వీరికి ప్రభుత్వం నెలకు రూ.మూడువేలు నుంచి అయిదువేల వరకు పెన్షనుగా అందిస్తోంది.డయాలసిస్ బాధితులకు రూ.10వేల వరకు పెన్షన్ ఇచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ఇదే సందర్భంలో ప్రభుత్వం బోన్‌మారోవంటి శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది.పిల్లల్లో కన్పిస్తున్న అనేక క్యాన్సర్ సమస్యలను నియంత్రించే క్రమంలో రక్తితాల సంఖ్యను గణనీయంగా పెంచే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది.పిల్లల్లో క్యాన్సర్‌ను నియంత్రించేందుకు వీలుగా బోధనాస్పత్రుల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పెంచుతుంది.అవసరతను బట్టి వారికి పోషకాలు వంతో కూడిన ఆహారాన్ని ఇస్తూ వైద్యసేవలను విస్తృతం చేయాలనే దిశలోను ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది.కేసీసం ప్రతిజిల్లా స్థాయి ఆస్పత్రుల్లోను.జీజీహెచ్‌లోను ఒక అంకాలజీ వైద్యనిపుణుడు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.వీటితో పాటు కేంద్ర ఆరోగ్యమిషన్ సహకారంతో క్యాన్సర్ తీవ్రస్థాయిలో ఉండి మంచానకు పరిమితమైన వారికి, వృద్ధులకు జిల్లా,ఆస్పత్రిలో ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా పాలియేటివ్ వార్డులను ఏర్పాటు చేస్తారు. ఇక్కడి వ్యాధిగ్రస్తులకు జనరల్ ఫిజీషియన్స్‌ద్వారా వైద్యం అందిస్తారు.క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అవసరమై అన్ని చికిత్సలను అందించేందుకు వీలుగా మొత్తం వైద్య వ్యవస్థలో మౌలికమైన మార్పులను చేపట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్యశాఖ అధికారులతో పలు పర్యాయాలు నిర్వహించిన క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అపరిమిత వైద్య సేవలను అందించాలని ఆదేశించారు..ప్రతి కమ్యూనిటీ,ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ముఖ్యమంత్రి జగన్ తన ఆదేశాల్లో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెల్లడించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ తదనుగుణంగా కార్యచరణను చేపట్టింది. మెడికల్ అంకాలాజీ(క్యాన్సర్)కు మందులవైమైన చికిత్సను అందించే విభాగం)లో 26 వైద్యసేవలను అదనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చారు.రేడియేషన్ విభాగంలో అదనంగా రెండు సేవలను,సర్జికల్ అంకాలాజీ(శస్త్రచికిత్స వరంగా క్యాన్సర్ నివారణకు సేవలు అందించే విభాగం)లో 16 సేవలను విస్తరించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత్-యుకె రక్షణ సలహాబృందం సమావేశ దృశ్యం

## రెండు ఘోర ప్రమాదాల్లో ఏడుగురు మృతి

>> సుమారు 10మంది విద్యార్థులకు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ ఘనటకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. పుత్తూరు మండలం పరమేశ్వరమం గళం గ్రామానికి చెందిన వి రమేష్‌నాయుడు కుటుంబసభ్యులు శుక్రవారం ఉదయం చెన్నైలోని బంధువుల వివాహానికి సంబందించి పెళ్లి పత్రికలు కొట్ట డానికి బయలుదేరి వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో సరిగ్గా 5.30గంటల ప్రాంతంలో నారాయణ వనం పోలీస్‌స్టేషన్ సమీపంలోకి రాగానే పుత్తూరు శ్రీవిద్య డిగ్రీ కళాశాలకు చెందిన కాలేజీ బస్సు ఢీకొనడంతో కారులోని వి. రమేష్‌నాయుడు (63), అతని భార్య వి.పుష్ప(62), కుమార్తె ఎస్ భాను(52), వి వనజాక్షమ్మ(65)లు అక్కడకక్కడే మృతి చెందారు. ఇదే కారులో ప్రయాణించిన రమేష్‌నాయుడు బంధువు అయిన శివమ్మ(69)కి తీవ్రగాయాలు ఏర్పడడంతో పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించిన తర్వాత మెరుగైన వైద్యసేవల కోసం ఆమె తరలించారు. ఇదే ఘటనలో శ్రీ విద్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మౌనిక, సంతోష్, అబినయ్‌లతో పాటు మరో కొంత మంది విద్యార్థులకు స్వల్పగాయాలు ఏర్పడినది. గాయపడ్డ విద్యార్థులు కొంతమంది పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలను అందుకున్నారు. స్థానిక పోలీసులు జరిగిన ప్రమాదానికి సంబంధించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### కావలి జాతీయ రహదారిపై

>> బైసాని జీవన్ కుమార్ రెండు కార్లలో తిరుమల దర్శనానికి వెళ్లారు. జీవన్ కుమారుడు వివాహం కావడంతో దైవదర్శనానికి వెళ్లారు. పెళ్లికొడుకు, పెళ్లికూతురు ఒక కారులో, కుటుంబ సభ్యులు మరో కారులో విజయవాడకు వెళ్తున్నారు. మార్గమ ధ్యంలోని కావలి జాతీయ రహదారిపై రుద్రకోట సమీపంలో రోడ్డు దాటుతున్న మద్దూరుపాడుకు చెందిన కనకమెట్ల సుబ్బమ్మ(60)ను బైసాని జీవన్‌కుమార్ కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అతివేగంగా వెళ్తున్న ఈ కారు లారీని ఢీకొట్టింది. కారు నుజ్జునుజ్జు అయింది. ఈ సంఘటనలో బైసాని జీవన్‌కుమార్(55), మహంకాళి సునీత (50)లు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న బైసాని నీలిమ,మహంకాళి లక్ష్మీనరసింహారావులు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. పెళ్లి కూతురు, పెళ్లి కుమారుడు పయనిస్తున్న కారు ముందుగా వెళ్లిపోవడంతో వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. రూరల్ ఎస్ఐ సుమన్,పోలీస్ సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిసెంబరు 9నుంచి కులగణన మొదలు

>>కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు.అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపా మన్నారు.అక్కడనుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను,కులగణనలో జాప్యత ఎక్కువ అవుతుందని గుర్తించామన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు.25వేల జనాభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.బీసీ సంక్షేమానికి సీఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.కులగణన అంశంలో గ్రామ,సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుంటామని తెలిపారు.కులగణనలోవిషయంలో ప్రతిఅంశాన్ని ప్రామాణికంగా తీసుకుంటామన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు

>> అభియాన్ అర్బన్ వంటి పథకాలతో పాటు, జాతీయగ్రామీణ జీవనోపాధి మిషన్ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, పిఎం స్వానిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఆర్థికసాయాన్ని అందించటం, తదితర కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభారి అధికారి పీయూష్ కుమార్, రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయాలు, హౌసింగ్ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్ జైన్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, రాజ్యసభసభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ క్రిస్టినా ప్రసంగించారు. అడిషనల్‌ఎస్పీ సుప్రజా, ద్వామా పీడీ వెంకట రామిరెడ్డి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘిక సంక్షేమ శాఖఉపసంచాలకులు మధుసూధనరావు,జిల్లా ఏ.ఎన్.వెంకటేశ్వర్లు పలువురుజిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైజాగ్ మీకు చేసిన అన్యాయం ఏమిటి?

>> ప్రజలందరి తరపున సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అయితే దీనిపై ఎల్లో మీడియా మాత్రం నిన్నటి నుంచి విషం కక్కుతోంది ఉత్తరాంధ్ర అసలు ఈ రాష్ట్రంలో లేనట్లు, ఈ ప్రాంతంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రాష్ట్రానికి పొలిటికల్ టూరిస్టుగా వచ్చి పోతున్న చంద్రబాబు కానీ ఆయన కుమారుడు కానీ దత్తపుత్రుడు కానీ, టీడీపీ అనుకూల మీడియా కానీ అందరూ ఈ ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాలు ఎలా తరలిస్తారని బాధ పడుతున్నారు. ఈ ప్రాంతంపై కోపం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్నప్పుడు తప్ప ఈ నాలుగున్నర ఏళ్లలో ఏనాడైనా 50రోజుల రాష్ట్రంలో ఉన్నారా? అదే కదా మీ భయం? చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కానీ ఓడిపోయిన తర్వాత కూడా ఇక్కడ కేవలం గెస్టుగానే ఉన్నారు. తప్పు ఏనాడు ఈ ప్రాంతాన్ని ఓన్ చేసుకోలేదు. ఆయన సొంత ఇల్లు కూడా హైదరాబాద్ లోనే ఉంది ఓడిపోయిన తర్వాత మొత్తం ఆయన అక్కడే ఉంటున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తీసుకున్న నిర్ణయాన్ని చంద్రబాబుకానీ, ఆయన అనుకూల మీడియా కానీ ఒప్పుకోవడం లేదు. కేవలం గ్రాఫిక్స్ లో చూపిన అమరావతి నుంచే పరిపాలన సాగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖకు తరలిస్తే అమరావతిలో తమ భూములను విలువ పడిపోతుందని చంద్రబాబు భయం ఆందోళన తమ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టపోతామని భయం. అదే వారిలో బాధ అదే కనిపిస్తోంది.

**ఇక్కడి వారు మిమ్మల్ని క్షమించరు:** ప్రభుత్వ నిర్ణయం వల్ల ఈ ప్రాంతం బాగా వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్ర కూడా బాగు పడుతుందని కానీ శక్తివంతమైన నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని కనీస ఆలోచన చేయడం లేదు ఇది బాధాకరం విశాఖ పేరు ఎత్తినా, అక్కడి నుంచి పరిపాలన చేస్తామని చెప్పినా సరే, ఈ ప్రాంతంపై చంద్రబాబు ఆయన కుమార్డు ఈ ప్రాంతంపై విషం కక్కుతున్నారు. చివరకు ఇదే ప్రాంతానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పు పట్టడం సరికాదు దీని ఇక్కడి ప్రజలు క్షమించరు. సీఎం నిర్ణయం ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుంది. అయినా వారు వ్యతిరేకించడంఏమాత్రం సరికాదు నిజానికి ప్రభుత్వ నిర్ణయాన్ని ఇక్కడి ప్రజలంతా ఆమో దిస్తున్నారు. అయినా ఇక్కడ విశాఖలో కార్యాలయాలు ఎలా పెడతారని ప్రధాన విపక్షం ప్రశ్నిస్తోంది.

**ప్రశ్నించే హక్కు మీకు లేదా:** మీ మాదిరిగా జగన్ హైదరాబాద్ లో ఉండడం లేదు కదా? రాష్ట్రంలోనే ఉంటున్నారు. విజయవాడ నుంచి విశాఖ వస్తామని చెబుతున్నారు. కాబట్టి ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించే హక్కు మీకు లేదా సీఎం ఎక్కడి నుంచైనా పరిపాలించవచ్చు దాన్ని ఆపే శక్తి ఎవరికి లేదు. దీన్ని అందరూ గుర్తించాలి కాబట్టి ఎల్లో మీడియాలో దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. నిజానికి ఉత్తరాంధ్రతో పాటు ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు విశాఖ సెంటర్ హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో విశాఖ కు గుర్తింపు ఉంది. నాడు ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైయస్సార్ విశాఖను ఎంతో అభివృద్ధి చేశారు.

**అవి ప్రభుత్వ భవనాలు తప్పేమిటి:** నగరంలోని మిలేనియం టవర్స్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు కేటాయిస్తే అక్కడ ఐటీ పరిశ్రమలు రావని రాయడం దారుణం అది 2లక్షల చదరపు అడుగుల్లో కట్టిన భవనం అది ప్రభుత్వానిది అక్కడ ప్రభుత్వ కారా ్యలయాలు పెడితే తప్పేమిటి? ప్రభుత్వ నిర్ణయం వల్ల, విశాఖకు ఐటీ పరిశ్రమల రావా? ఏమిటా రాతలు? విశాఖ మీకు ఏం అన్యాయం చేసింది? ఎందుకా విమర్శలు అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. మీరు మాత్రం అదే పనిగా విషం చిమ్ముతున్నారు.

**వాటిని మేనిఫెస్టోలో పెట్టగలరా?** ప్రజలకు మరింత చేరువలో సేవలందించేందుకు గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశాం పరిపాలన సౌలభ్యం కోసం 13జిల్లాలను 26జిల్లాలు చేశాం దానికి అనుగుణంగా అధికారులు పెరిగారు దీనివల్ల ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. ఇకనైనా వాస్తవాలు గుర్తించండి 72గంటల్లోనే ఆదుకున్నాం: ఎక్కడ ఏం జరిగినా వేగంగా స్పందిస్తున్నాం ఇక్కడ ఫిషింగ హార్బర్‌లో బోట్లు తగలబడితే మూడు రోజుల్లోనే చొరవ చూపి దాదాపు రూ. 7.5కోట్లు ఇచ్చాం దాదాపు 49మంది పడవల యజమానులు, వాటిపై ఆధారపడిన మరో 450మందికి కూడా ఆర్థిక సాయం చేశాం.

**మత్స్యకారులకు భరోసా అండ:** ఇవాళ దత్తపుత్రుడు వస్తున్నాడు ఆయన రూ. 50వేలు ఇస్తాడట, మళ్లీ టీడీపీ వారొచ్చి లక్ష ఇస్తారట నిజానికి బోట్లు తగలబడితే పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అండగా నిలబడిన సీఎం వారు ఊహించిన దాని కంటే ఎక్కువగా ఇచ్చారు.

## అందరికి సమన్యాయం జగన్ లక్ష్యం

>> రైతులకు రుణమాఫీ చేస్తామని, మహిళలకు పొదుపు, డ్వాక్రా లోన్లు రుణమాఫీ చేస్తామని చెప్పి కల్లబొల్లి కబుర్లు చెప్పి మోసం చేశారని, కానీ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు, మహిళలకు ఎటువంటి ప్రయోజనం కలిగిందో ఇప్పటికే తెలిసిందన్నారు కుల, మత, రాజకీయ సంబంధాలు లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేశారన్నారు. అట్టడుగన వున్న బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేసిన ఘనత అయనకే దక్కిందన్నారు. తాము చేస్తున్న సామాజిక సాధికారిక యాత్ర అనేది ప్రతి నియోజకవర్గంలో ఎంతో స్పందన లభిస్తుందని ప్రజలు కూడా ఒక జాతరలా, యాత్రలా భావించి తమకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం మద్యంపై చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. మద్యం బ్రాండ్లు తాము తెచ్చినవి కావని, గత ప్రభుత్వం అమలు చేసినవేనని, తప్పులన్నీ ఆ ప్రభుత్వం చేసి తమపై రుద్ది ప్రజల్లో అభూత కల్పన చేస్తున్నారని విమర్శించారు. బెల్ట్ షాపులను తమ ప్రభుత్వం నిర్మూలించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరుపేదలకు వివిధ సంక్షేమ పథకాల రూపేనా వారి బ్యాంకు అకౌంట్లకు నేరుగా జమచేసి రుజువు చేసుకున్నామన్నారు. తమ నేత జగన్మోహనరెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను దాదాపు 90 శాతం నెరవేర్చాని, ఇలాంటి ముఖ్యమంత్రి కావాలా లేక బాబు వస్తాడు జాబు ఇస్తాడని అబద్దాలతో చెప్పిన ఇతర ప్రభుత్వం కావాలా నిర్ణయించుకోవాలన్నారు. అనంతరం ఎంఎల్‌సి, విప్ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల వారికి సంక్షేమ రూపేనా సహాయ సహకాలు చేశామన్నారు. నిరుపేదలకు 1010 కోట్లు రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాలు, అలాగే నాన్‌డిబిటి కేడర్‌లో మరో 200 కోట్లు సంక్షేమ రూపేనా జమచేయడం జరిగిందన్నారు. గతంలో ఏ పరిపాలకులు చేయనటువంటి సాహసోపేతర నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకున్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం గొప్ప విషయమన్నారు. ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలో ఒక పండగ ఈ సాధికారిత యాత్ర అన్నారు. కార్యక్రమంలో టిటిడి చైర్మన్, రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి గొట్టేటి మాధవి, పార్వతీపురం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, ఎంఎల్‌సి పి.సురేష్‌బాబు, రాజాం ఎంఎల్ఏ కంబాల జోగులు, సాంఘిక సంక్షేమం తరుపున ఎం.నాగార్జున, జిసిసి చైర్మన్ భోభాస్వాతిరాణి, డిసిఎంఎస్ చైర్మన్ గొండు క్రిష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎంపిపి బొమ్మాళి భాను, వైస్ ఎంపిపిలు కనపాక సూర్య ప్రకాష్, వాకముడి అనిల్, పట్టణ అధ్యక్షులు వెల మల మన్మధరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, మంగళవాపురం వైసిపి నాయకులు బంకి లక్ష్మణమూర్తి, సర్పంచ్ గోగుల, పాలకొండ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా మంగళవాపురం నుండి పాలకొండ వరకు నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినదాలు చేస్తూ పాలకొండను మారుమ్రోగించారు. అనంతరం మంగళాపురంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు భరోసా కేంద్రాన్ని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌సి విక్రాంత్, ఎంఎల్ఏలు కళావతి, జోగులు ప్రారంభించారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 783158
2nd Prize Rs.7000/- 42021
3rd Prize Rs.3500/-
00468 23463 29144 36227 48405
61165 61560 72941 78950 93590
4th Prize Rs.200/-
0535 1867 3935 5532 5672 6593 6748
7770 7898 9397
5th Prize Rs.100/-
0070 1857 3908 4739 6058 6819 7643
8618 8632 9017
6th Prize Rs.50/-
0034 1025 2448 4410 5461 6952 8873
0098 1178 2614 4455 5480 7070 9113
0116 1224 2785 4469 5625 7380 9605
0206 1286 2810 4512 5662 7381 9621
0216 1320 2825 4577 5848 7591 9632
0345 1380 3002 4599 5851 7680 9715
0359 1598 3062 4623 5854 7707 9798
0481 1672 3126 4633 5886 7715 9828
0492 1896 3170 4648 6018 7762 9848
0516 2007 3399 4679 6185 7878 9945
0517 2126 3455 4786 6193 7982
0566 2129 3469 4897 6286 8199
0666 2150 3588 5186 6334 8432
0748 2305 3704 5217 6530 8612
0837 2315 4170 5257 6844 8872

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 588589
2nd Prize Rs.7000/- 47427
3rd Prize Rs.3500/-
06329 16676 26039 34616 47035
50397 58606 72226 85869 91814
4th Prize Rs.200/-
1379 2752 2910 2935 3099 4315 6408
8041 9143 9797
5th Prize Rs.100/-
1056 1237 2056 4340 4846 5687 6787
8128 8342 9304
6th Prize Rs.50/-
0022 1768 3163 4968 6172 7369 8817
0101 1786 3386 5012 6189 7479 8901
0184 1791 3412 5056 6302 7573 8965
0300 1918 3451 5162 6320 7725 8971
0434 1955 3762 5202 6341 7802 8978
0552 1996 3834 5224 6373 7855 9376
0560 2112 3911 5295 6531 7970 9463
0896 2343 3998 5501 6653 8022 9555
0914 2618 4345 5727 6822 8088 9602
1101 2620 4482 5818 7115 8213 9710
1180 2627 4555 5886 7178 8456
1187 2661 4580 5920 7197 8497
1479 2727 4782 5931 7232 8543
1679 2815 4812 6010 7316 8714
1710 2994 4920 6045 7335 8718

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 772943
2nd Prize Rs.7000/- 73599
3rd Prize Rs.3500/-
07838 18878 42747 57176 61830
65717 66618 93076 93631 95525
4th Prize Rs.200/-
0863 1271 3072 5449 6433 7856 8001
8558 8786 8864
5th Prize Rs.100/-
0338 0721 1798 3619 5691 5951 6502
6717 7528 9757
6th Prize Rs.50/-
0114 1892 3181 4720 6296 7754 9192
0517 1971 3199 4908 6297 7910 9254
0615 2073 3209 4940 6319 7969 9268
0796 2174 3238 4971 6432 8019 9421
0888 2198 3289 5235 6504 8515 9431
0935 2405 3445 5244 6655 8575 9474
0987 2434 3503 5299 6724 8664 9617
1293 2437 3695 5341 7105 8714 9840
1307 2445 3702 5355 7218 8715 9855
1383 2680 4032 5651 7219 8808 9919
1566 2799 4122 5671 7225 8879
1587 2895 4156 5685 7399 8961
1682 2904 4203 5715 7540 9036
1868 2948 4243 5738 7591 9081
1881 3109 4470 5908 7631 9124

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 133187
2nd Prize Rs.7000/- 60041
3rd Prize Rs.3500/-
10235 26286 27232 38599 58459
60386 64264 67174 69930 72932
4th Prize Rs.200/-
1491 2176 3253 3504 3745 5418 6432
7026 7667 9655
5th Prize Rs.100/-
1813 3016 3742 4198 5749 6911 8164
9020 9062 9547
6th Prize Rs.50/-
0004 1769 2961 4603 5895 7557 8897
0316 1810 3009 4639 5990 7634 9088
0343 2047 3239 4668 6083 7647 9307
0368 2083 3370 4845 6223 7864 9395
0540 2100 3376 4923 6393 7892 9464
0665 2219 3379 4974 6480 7898 9544
0688 2232 3390 4986 6633 7941 9574
0816 2349 3438 5379 6877 7989 9613
0867 2417 3757 5405 6967 8194 9637
1119 2424 3803 5417 7007 8219 9714
1283 2573 4019 5420 7201 8352
1445 2661 4233 5428 7203 8408
1451 2744 4373 5455 7336 8585
1618 2810 4435 5753 7353 8742
1726 2868 4474 5772 7476 8761

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 762136
2nd Prize Rs.7000/- 79525
3rd Prize Rs.3500/-
20483 22320 25620 27689 58150
70861 89042 94064 97095 97755
4th Prize Rs.200/-
0399 3257 3706 4304 6663 6968 9079
9286 9657 9751
5th Prize Rs.100/-
0651 2399 2738 3047 3406 4508 5768
5868 7796 7952
6th Prize Rs.50/-
0093 2188 3297 5089 6395 7996 9350
0133 2226 3315 5129 6416 8062 9473
0183 2285 3502 5293 6818 8130 9579
0341 2298 3506 5310 6836 8135 9589
0401 2303 4050 5402 7037 8282 9644
0458 2330 4062 5417 7116 8604 9753
0500 2367 4365 5426 7152 8605 9801
0605 2459 4373 5448 7170 8725 9898
0797 2519 4398 5460 7173 8791 9988
1154 2573 4567 5576 7212 9041 9996
1155 3014 4706 5881 7548 9137
1363 3055 4811 5963 7616 9190
1610 3151 4812 6055 7721 9199
1867 3181 5074 6130 7802 9268
1888 3209 5084 6168 7819 9302

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 583682
2nd Prize Rs.7000/- 08180
3rd Prize Rs.3500/-
04329 07409 32767 58407 59627
60103 61094 76359 87906 92248
4th Prize Rs.200/-
1569 1701 1868 2652 3092 4076 6569
7359 7923 9205
5th Prize Rs.100/-
1188 2406 2910 3477 4342 5475 6620
7104 7961 8748
6th Prize Rs.50/-
0197 1681 2489 4293 5544 7264 9178
0327 1682 2574 4557 5676 7547 9192
0826 1695 2616 4567 5688 7550 9232
0870 1742 2718 4711 5962 7600 9271
0989 1847 2949 4712 6142 7664 9486
1005 2022 3058 4821 6160 7867 9502
1073 2036 3163 4940 6422 7933 9669
1202 2045 3378 5014 6428 7964 9764
1207 2101 3665 5064 6437 8049 9883
1239 2116 3795 5067 6469 8188 9918
1276 2140 3847 5104 6500 8196
1281 2159 3956 5117 7050 8334
1421 2285 3960 5200 7087 8454
1568 2290 4181 5400 7143 8493
1677 2302 4194 5424 7185 8997

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 829311
2nd Prize Rs.7000/- 83668
3rd Prize Rs.3500/-
17719 43227 55221 57412 57732
63556 71764 71998 79876 98779
4th Prize Rs.200/-
0506 0890 3601 4737 5310 5759 5951
7015 7043 7070
5th Prize Rs.100/-
0088 1889 2260 2643 4015 4920 6699
7121 7434 9391
6th Prize Rs.50/-
0126 1863 3476 5011 6552 7904 9209
0144 1913 3560 5062 6553 7928 9222
0188 2206 3615 5068 6632 7969 9284
0203 2262 3647 5399 6712 8028 9416
0219 2263 3817 5626 7125 8187 9514
0235 2309 3880 5647 7163 8317 9675
0390 2362 4011 5669 7310 8331 9686
0421 2373 4110 5690 7374 8514 9698
0483 2515 4114 5745 7386 8605 9788
0646 2572 4343 5773 7392 8771 9912
1033 2868 4377 5979 7499 9030
1235 2872 4454 6054 7504 9057
1723 3110 4502 6233 7705 9068
1762 3355 4511 6297 7826 9096
1858 3358 4543 6433 7873 9195

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 948188
2nd Prize Rs.7000/- 28381
3rd Prize Rs.3500/-
27804 33676 37052 37077 37830
67119 79462 83470 91967 92063
4th Prize Rs.200/-
0249 1684 2425 2990 3365 5214 5733
6208 7332 8509
5th Prize Rs.100/-
0056 3411 3526 5212 5587 8212 8376
8724 9760 9849
6th Prize Rs.50/-
0145 1671 2881 4430 6349 7582 9153
0236 1743 2887 4518 6433 7683 9245
0272 1810 2962 4700 6580 7904 9246
0287 1917 3161 5018 6596 8195 9288
0424 2081 3327 5022 6630 8306 9317
0453 2100 3392 5027 6768 8429 9333
0631 2145 3396 5092 6773 8545 9469
0685 2148 3456 5137 7006 8582 9498
0765 2186 3553 5285 7073 8597 9657
0811 2195 3588 5480 7096 8712 9775
0913 2407 3640 5551 7211 8837
1226 2438 3771 5755 7300 8920
1289 2572 4053 5966 7323 8940
1565 2714 4324 6186 7326 8966
1656 2804 4427 6339 7547 8998

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 156300
2nd Prize Rs.7000/- 34459
3rd Prize Rs.3500/-
03623 12336 12758 26285 39692
46022 62818 80528 83622 98971
4th Prize Rs.200/-
1021 1809 3493 4267 5458 6473 6764
7255 7824 9278
5th Prize Rs.100/-
0889 2824 3137 3154 6072 6235 6392
6436 9930 9946
6th Prize Rs.50/-
0051 2105 3595 4866 6717 8235 9496
0565 2135 3643 4877 6794 8384 9515
0630 2387 3745 5317 7145 8603 9576
0723 2437 3826 5705 7297 8611 9656
0853 2463 3845 5766 7366 8701 9674
1072 2469 3976 6044 7487 8843 9780
1074 2501 4079 6045 7516 8853 9786
1300 2516 4209 6116 7555 8867 9799
1331 2752 4404 6119 7820 8871 9809
1516 2807 4449 6360 7848 9131 9829
1557 2828 4651 6427 7890 9155
1580 3034 4708 6441 7998 9257
1707 3148 4714 6590 8004 9309
1714 3383 4798 6620 8061 9430
2019 3398 4848 6703 8166 9438

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 768633
2nd Prize Rs.7000/- 57924
3rd Prize Rs.3500/-
05157 11875 40059 50035 55143
72568 81544 86051 86562 97053
4th Prize Rs.200/-
0764 3974 4942 5838 6407 6770 6987
7057 9015 9476
5th Prize Rs.100/-
0821 2792 3346 3639 6046 7440 7599
7784 7794 7902
6th Prize Rs.50/-
0025 1315 2850 4483 5634 6872 8580
0051 1397 2914 4564 5663 7154 8711
0123 1446 2964 4638 5690 7200 8765
0244 1493 2975 4647 5707 7808 8774
0402 1710 3156 4780 5731 7919 8814
0484 1842 3266 4801 5919 8051 8912
0552 1949 3281 4813 5966 8163 9226
0819 1977 3422 4842 6044 8237 9442
0825 1980 3658 5070 6169 8242 9743
0863 2075 3973 5224 6344 8269 9861
0984 2267 4042 5343 6408 8329
1067 2372 4063 5361 6561 8338
1101 2378 4292 5419 6757 8346
1139 2531 4322 5521 6795 8413
1143 2662 4435 5537 6805 8574

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 638818
2nd Prize Rs.7000/- 51317
3rd Prize Rs.3500/-
16337 27573 49352 51767 62581
73168 73798 84241 95424 95881
4th Prize Rs.200/-
0149 2566 2639 2677 7291 8516 8728
8807 8808 8966
5th Prize Rs.100/-
0390 1383 1995 2925 6748 6831 7207
7383 8171 9222
6th Prize Rs.50/-
0123 1569 2817 4792 6497 7508 8864
0182 1589 2934 4831 6558 7591 8968
0300 1759 3057 4925 6587 7687 8998
0461 1812 3139 4927 6588 8157 9369
0496 1858 3285 4973 6604 8197 9590
0612 1966 3364 5109 6723 8214 9659
0657 2178 3388 5628 6768 8251 9798
0971 2301 3422 5656 6799 8377 9829
1019 2311 3455 5823 6951 8378 9832
1088 2413 3740 5870 6985 8441 9834
1229 2636 3821 6028 7066 8487
1249 2658 4281 6077 7125 8560
1424 2768 4400 6363 7146 8646
1433 2773 4611 6421 7180 8661
1443 2799 4740 6489 7365 8707

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 672796
2nd Prize Rs.7000/- 37312
3rd Prize Rs.3500/-
15970 26466 37592 48825 59793
61467 72290 83381 83670 94545
4th Prize Rs.200/-
0801 2020 2372 3147 3435 6826 6922
7652 7677 8901
5th Prize Rs.100/-
0463 0931 1592 2140 4643 5305 5461
6333 7038 7845
6th Prize Rs.50/-
0023 1738 3267 4112 5296 7407 9163
0036 1909 3344 4114 5326 7437 9169
0110 2227 3352 4191 5487 7450 9318
0149 2304 3404 4209 5595 7653 9426
0223 2377 3465 4226 5602 7816 9440
0290 2414 3469 4350 5814 7955 9445
0514 2441 3570 4359 5829 8084 9585
0633 2565 3571 4479 5899 8111 9671
0760 2759 3675 4494 5997 8127 9814
0829 2789 3683 4847 6308 8158 9958
1241 2791 3826 4864 6703 8300
1348 2797 3948 4875 6894 8365
1562 2875 4072 5171 7277 8435
1563 3089 4085 5244 7336 8559
1620 3199 4102 5267 7357 8781

## వారం - వర్జ్యం

తేది : 25-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
త్రయోదశి సా.5.22, అశ్విని మ.2.55,
వ.ఉ.11.06-12.38,
2) రా.12.11-1.44, దు.సా.6.17-7.02
శుభసమయం ఉ.5.10-5.40 అనురాధ కార్తె
రాహుకాలం మ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మాట తీరులో కొద్దిపాటి మార్పులను చేయడం వలన అధికంగా లాభపడతారు.

**వృషభం :** సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను స్వీకరిస్తారు.

**మిథునం :** స్వయం ఉపాధి పథకాలకు గాను ప్రభుత్వ సహాయం లభిస్తుంది.

**కర్కాటకం :** ప్రజా సంబంధాలు విస్తృత పరచుకోగలుగుతారు. పెండింగ్ బిల్స్ ఓ దరికి వస్తాయి.

**సింహం :** అన్యభాషలు నేర్చుకోవాలనే ఆలోచనలు మెదులుతాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**కన్య :** నిష్ణాతుల నుండి తీసుకునే సూచనల వలన లాభపడతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**తుల :** మొదట కొంత నింపాదిగా పనులు సాగినప్పటికీ తుది ఫలితాలు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం :** సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. సిఫార్సు పత్రాలు చేతికందివస్తాయి.

**ధనుస్సు :** బంధువర్గంతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి. విద్యార్థులకు అనుకూలం.

**మకరం :** క్రయవిక్రయాలకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి. అధికంగా శ్రమిస్తారు.

**కుంభం :** మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పే వారు అధికమవుతారు. వాహన యోగం.

**మీనం :** ఆత్మస్థైర్యం, వ్యక్తిగత విషయాలకన్నా, వృత్తిఉద్యోగాలకు ప్రాముఖ్యత నిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ఎసిబి వలలో ఆర్థికశాఖ సెక్షన్ ఆఫీసర్

### రూ.40వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక శాఖలో పనిచేస్తున్న ఓ సెక్షన్ ఆఫీసర్ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు . వివరాలిలా ఉన్నాయి. రాష్ట్ర సచివాలయంలోశుక్రవారం ఎసిబి దాడులు కలకలం సృష్టించాయి.. సచివాలయంలోని బస్‌షెల్టర్ వద్ద నాటకీయంగా ఆర్థికశాఖ సెక్షన్ ఆఫీసర్ లంచం తీసుకుంటూ ఎసిబి కళ్లకు చిక్కారు. విదేశీ విద్యోన్నత నిధులు మంజూరుకు సంబంధించిన ఫైలు విషయంలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఒంటెద్దు నాగభూషణరెడ్డి రూ.40వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కర్నూలు పట్టణం బలాజీనగర్‌కు చెందిన మహమ్మద్ నదీమ్ హుస్సేన్ కుమారుడు అజంతుల్లా షరీఫ్‌కు విదేశీ విద్య స్కాలర్‌షిప్ మొత్తం విడుదలకు సంబంధించిన ఫైల్‌ను ప్రాసెస్ చేయటానికి గానూ నాగభూషణరెడ్డి లంచం తీసుకుంటూ ఉండగా, ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఈమేరకు కేసు నమోదుచేశారు.

## భక్తులకు 26న కోటి దీపోత్సవ ఆహ్వానాలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 24, ప్రభాతవార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం నిర్వహించనున్నామని, ఈ దీపోత్సవం సాయంత్రం నుండి అమ్మవారి ప్రధానాలయం, ఉపాలయాలు, ఘాట్‌రోడ్డు, కనకదుర్గా నగర్ ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంగణముల్లో అత్యంత వైభవంగా కోటి దీపోత్సవ, 27న సోమవారం ఉదయం ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహించబడు తుందని, భక్తకోటి ఈ దీపోత్సవంలో పాల్గొన వలసినదిగా ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిథిలో ఇంద్ర కీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో కార్తీక సోమవారం సహస్ర మృతిక లింగాలతో ఏకలింగం చేసి ఏకరూపితమైన సహస్ర లింగాలకు చేసి ధూప, దీప నివేదనలు అందించారు.

# సమన్యాయం చేసిన వ్యక్తి జగన్

## సంక్షేమ పథకాల ఆలోచన అనిర్వచనీయం పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

**పాలకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త** పేద, ధనిక నిరుపేద, బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేసిన వ్యక్తి వైస్ జగన్మోహన రెడ్డి అని , సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత చూపి, పార్టీలకు అతీతంగా సమన్యాయం చేసిన వ్యక్తిగా కీర్తి గడించారని రాష్ట్ర పశుసంవర్దక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పాలకొండ సామాజికి సాధికారిత యాత్రల భాగంగా స్థానిక దుర్గ గుడి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం స్థానిక ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి అధ్యక్షతన జరిగింది. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు ఎంతో మంది ప్రజలకు నచ్చాయని, అందుకే ప్రతి కార్యక్రమంలో ప్రజలు పట్ట కడుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి, నిరుపేతలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ఎంతో మందికి నేరుగా మధ్యవర్తిత్వలేకుండా ప్రభుత్వ ఫళాలు అందేలా చూసారన్నారు. స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఇటువంటి ముఖ్యమంత్రి మరలా రారని. ప్రజలు, పేద ప్రజలకోసం ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి వారి అభివృద్ధికి పాటుపడిన సిఎం ఒక్కరే జగన్ అని



సభలో మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

అభిభాషించారు. పలువురు నాయకులు వైసిపి అభివృద్ధి కోసం పాటు పడ్డారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి వస్తే ప్రజలు మరింత అభివృద్ధిబాటన పడతారన్నారు. కార్యక్రమంలో టిటిడి చైర్మన్, రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి గొట్టేటి మాధవి, పార్వతీపురం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, ఎంఎల్‌సి పి.సురేష్‌బాబు, రాజాం ఎంఎల్ఎ కంబాల జోగులు, సాంఘిక సంక్షేమం తరుపున ఎం.నాగార్జున, జిసిసి చైర్మన్ భోభాస్వాతిరాణి, డిసిఎంఎస్ చైర్మన్ గొండు క్రిష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎంపిపి బొమ్మాళి భాను, వైస్ ఎంపిపిలు కనపాక సూర్య ప్రకాష్, వాకముడి అనిల్, పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, మంగళవాపురం వైసిపి నాయకులు బంకి లక్ష్మణమూర్తి, సర్పంచ్ గోగుల, పాలకొండ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా మంగళవాపురం నుండి పాలకొండ వరకు నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినదాలు చేస్తూ పాలకొండను మారుమ్రోగించారు. అనంతరం మంగళాపురంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు భరోసా కేంద్రాని్న డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌సి విక్రాంత్, ఎంఎల్ఎలు కళావతి, జోగులు ప్రారంభించారు.

# నరేంద్ర బెయిల్ విషయం కోర్టు విచారణలో ఉండగానే అరెస్టు కోసం పోలీసుల వెంపర్లాట ఎందుకో?

### - మీడియా సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజం

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నేతలపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడిగా బరితెగిస్తున్నారని, అందుకు ప్రధాన కారణం జగన్‌రెడ్డే అని టిడిపి సీనియర్ నేత అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజమెత్తారు. జగన్ తాయిలాలు, బెదిరింపులకు భయపడి కొందరు పోలీసులు చట్టాలను తుంగలో తొక్కుతూ మితిమీరిన స్వామిభక్తితో ప్రవర్తిస్తూ,, సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని మాణిక్యరావు అన్నారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి తన స్వార్థం కోసం పోలీసులను, అధికారులను వాడుకుని వదిలేస్తారనే వాస్తవాన్ని రెచ్చిపోతున్న కొందరు పోలీసు అధికారులు గ్రహించాలన్నారు.. పోలీసుశాఖతో తెలుగుదేశం పార్టీకి, ఆపార్టీ నేతలకు ఎలాంటి రాజకీయ వైరుధ్యాలు లేవన్నారు.. ఎపి పోలీసు శాఖ, దాని అనుబంధ విభాగాల్లోని కొందరు అధికారులు, కొద్దిమంది సిబ్బంది బరితెగించి ఎందుకు వ్యవహరిస్తున్నారన్నదే తమ ప్రశ్న అన్నారు. టిడిపి ప్రభుత్వంలో రౌడీయిజం, ఫ్యాక్షనిజం, గూండాయిజం, సంఘవిద్రోహ శక్తుల కట్టడిలో సమర్థవంతంగా వ్యవహరించి, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజారక్షణలో దేశస్థాయిలో ప్రశంసలు పొందిన ఎపి పోలీసుశాఖ నేడు ఇలా దిగజారిపోవటానికి కారణం ముమ్మాటికీ జగన్‌రెడ్డే అని పేర్కొన్నారు. తన స్వార్థం కోసం, తన పనులు చక్కబెట్టుకోవటానికి జగన్‌రెడ్డి పోలీసుల్ని , ఇతర అధికారులను బాగా వాడుకుని తర్వాత విసిరి అవతల పడేస్తారనే వాస్తవాన్ని ఇపుడు రెచ్చిపోయి పనిచేస్తున్న పోలీసులు గుర్తించాలన్నారు. గతంలో డిజిపిగా ఉన్న గౌతమ్ సవాంగ్‌ను చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఎల్‌వి సుబ్రహ్మణ్యంను, గతంలో సిఐడి బాస్‌గా వెలగబెట్టిన సునీల్‌కుమార్ పరిస్థితి ఇపుడెలా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు.. శాంతి భద్రతలు, ప్రజారక్షణలో విఫలమై, ప్రతిపక్ష నేతలు, ప్రజలపై తప్పుడు కేసులకు సమాధానం చెప్పుకోవటానికి కొందరు పోలీసు అధికారులు చేతులు కట్టుకుని కోర్టుల్లో



కూడ నిలబడ్డారని అన్నారు. పోలీసులు ఆయన అరెస్టు కోసం వెంపర్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అరెస్టు కోసమని పోలీసులు నేడు పరిధి దాటి వ్యవహరించారని తప్పుబట్టారు. నరేంద్రను అరెస్టు చేయటానికి పోలీసులు ప్రొక్లెయిన్లు తీసుకుని మరీ సంగండెయిరీ ప్రధాన కార్యాలయం వద్ద శుక్రవారం వీరంగం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

## హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్‌పై అంతర్జాతీయ సదస్సు



అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ ,రెక్టార్, డాక్టర్ నాగరాజులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు24, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం యూజిసి సహకారంతో ' ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ ' అనే అంశంపై వచ్చేఏడాది మార్చి15,16,17 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. ఈమేరకు శుక్రవారం సదస్సు పోస్టర్‌ను వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా, దేశంలోనూ వైద్య రంగంలో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిని అధ్యయనం చేస్తూ వైద్య, ఆరోగ్య రంగాల్లో పరిశోధన, ఆసుపత్రుల నిర్వహణలో యాజమాన్య పాత్ర, మార్పులు-అవకాశాలుపై సదస్సులో విస్తృతంగా చర్చ జరుగనుందన్నారు.

ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి ప్రముఖవైద్య నిపుణులు, పరిశోధకులు, ఫార్మాసూటికల్ రంగ నిపుణులు, వివిధ కార్పోరేట్ హాస్పటల్స్ నిర్వాహకులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ చండి ప్రసాద్, డాక్టర్ సాధిఖ్, డాక్టర్ బి. శ్రీధర్ రెడ్డి, జి. డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'అనకొండ' అవినీతి బాగోతం బహిర్గతం


### కోర్టు నోటీసులపై స్పందించే ధైర్యం జగన్‌కు ఉందా?

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు వెనకేసుకున్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మరో రూ.2లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.. జగన్ తన సహ నిందితులకు లక్షల కోట్లు ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్న విషయం ఒకొక్కక్కటీ బట్టబయలవుతున్నాయని అన్నారు. కలుగులోంచి ఎలుకలు బయటకొచ్చినట్టు... జగన్‌రెడినడ అవినీతి కార్యక్రమాలు ఒక్కొక్కటీనేడు కోర్టు ఆదేశాలతో బయటకొస్తోందన్నారు. మైకు దొరికితే చాలు.. నీతులు వల్లించే జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల,పెద్దిరెడ్డి, వాసుదేవరెడ్డి సహా 41 మందికి కోర్టు నోటీసులు ఇవ్వటంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. ప్రభుత్వ ప్రకటనలన్నీ ఏకపక్షంగా జగన్‌రెడ్డి పత్రికకు కట్టబెట్టారన్నారు. ప్రభుత్వ పనుల కోసం సిమెంట్ సరఫరాకాంట్రాక్టుల్ని భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్, పెన్నా సిమెంట్స్‌కు ఇచ్చారన్నారు. 104, 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతలు, రామాయపట్నం, కాకినాడ పోర్టుల్ని తన అవినీతి కేసుల్లోని అరబిందోకు ఇచ్చారన్నారు.. ఇలా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ..తీసుకున్న నిర్ణయాలన్నీ క్విడ్ ప్రోక్లో-2లో భాగమేనని హైకోర్టు నోటీసులతో బహిర్గతమైందన్నారు. శుభం పలికే బల్లి..కుడితలో పడి చచ్చినట్టు.. నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు వల్లించే జగన్‌ముఠా నేడు కోర్టు ఆదేశాలతో కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందన్నారు. తన బినామీలకు, తన అవినీతి సహ నిందితులకు ప్రభుత్వ ఆస్తులు ధారాదత్తం చేస్తూ అడ్డంగా దొరికిపోయారన్నారు. జగన్‌రెడ్డి చేసిన పాపాలన్నీ ఇప్పటిప బట్టబయలయ్యాయని, త్వరలోనే మిగిలిన నిజాలన్నీ బయటకొచ్చి అటు నుంచి తీహార్ జైలుకు పోవటం తథ్యమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

## వన్యప్రాణుల వేటగాళ్లు హల్చల్!

### నాటు తుపాకులు, కారు స్వాధీనం - ఫారెస్ట్ అధికారుల అదుపులో వేటగాళ్లు - నిందితులను తప్పించేందుకు రంగంలో దిగిన ప్రజాప్రతినిధులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 24, ప్రభాతవార్త :** గోకవరం అటవీ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో వన్యప్రాణుల వేటగాళ్ల హల్చల్ చేశారు. ఎర్రపాలెం గ్రామ సమీపంలో రెండు షూటింగ్ రైఫిల్స్‌తో వన్య ప్రాణులను వేటాడుతున్న ముగ్గురిని ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి రెండు రెండు షూటింగ్ రైఫిల్స్ తుపాకులతో పాటు నల్లరంగు ఫోర్డ్ ఎండీవర్ ఏపి39 ఎఫ్ డబ్ల్యూ 1 నెంబరు కారుని స్వాధీనం చేసుకుని, గురువారం తెల్లవారుజామున రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయానికి తరలించారు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న కారులో అడవి పంది లేదా జింక మాంసంను గుర్తి ంచినట్లు సమాచారం. నిందితుల్లో ఒకరు రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న నేషనల్ షూటింగ్ క్రీడాకారుడు ప్రవీణ్, అతని స్నేహితులు సాయి, కరుణాకర్‌లు ఉన్నట్లు సమాచారం. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకూ రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయంలో నిందితులపై కేసు నమోదు కాకుండా అటవీశాఖ అధికారులపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు తేవడంతో ఫారెస్ట్ అధికారులు వెనక్కు తగ్గారని తెలుస్తోంది. మీడియాకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఆరు లక్షలకు నిందితులతో బేరసారాలు జరిపినట్లు తెలుస్తోంది. తీవ్రమైన కేసుగా పరిగణించే వన్యప్రాణులను వేట కేసును నామమాత్రపు పూచికత్తుతో వదిలేశారంటూ అటవీశాఖ అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నత స్థాయి అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.



మీడియా సమావేశంలో మొహమ్మద్ షరీఫ్, పరసా రత్నం

## ఇటు ప్రజల ఛీత్కారాలు, అటు కోర్టు నోటీసులు జగన్ అండ్ కో బెంబేలు

### - మీడియా సమావేశంలో టిడిపి సీనియర్ నేతలు మొహమ్మద్ షరీఫ్, పరసా రత్నం

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం జగన్‌రెడ్డి పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా తయారైందని, ఒకవైపు ప్రజల ఛీత్కారాలు మరోవైపు వెంటాడుతున్న తన అవినీతి కేసులతో సిఎం స్థానంలో ఉండీ భయంభయంగా నిద్రలేని రాత్రుళ్లతో నరకయాతన అనుభవిస్తున్నారని, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసన మండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్, మాజీ మంత్రి పరసా రత్నం పేర్కొన్నారు . శుక్రవారం తెదేపా జాతీయ కార్యాయలంలోమీడియా సమావేశంలో సంయుక్తంగా మాట్లాడారు. జగన్ కేసులకు సంబంధించి తాజాగా వచ్చిన కోర్టు నోటీసులతో జగన్‌రెడ్డి అండ్ కో బెంబేలెత్తునున్నారని అన్నారు. గతంలోతండ్రి అధికారంతో లక్షల కోట్ల ప్రజల సొమ్మును కొల్లగొట్టిన జగన్‌రరెడ్డి , సిబిఐ, ఈడీ విభాగాల దర్యాప్తులో దోషిగా నిరూపించబడి, 16నెలలు జైలు జీవితం గడిపి బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. తన తప్పుల్ని , అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి తగుదునమ్మా అంటూ ప్రజల్లోకి వచ్చి. ఒక్కఛాన్స్ అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు.

నాలుగున్నరేళ్ల పాలనలో తన సహచరులు, గతంలో తనదోపిడీకి సహ కరించిన వారితో కలిసి దాదాపు రూ.2లక్షల కోట్లకు పైగా ప్రజల సొమ్మును కొల్లగొట్టారన్నారు. తెలం గాణ హైకోర్టు తనతోపాటు,తన సహచరులు దోపిడీ భాగస్వాములైన 41 మందికి ఇచ్చిన నోటీ సులపై జగన్‌రెడ్డి నోరు విప్పాలన్నారు.

# తిరుమల సమాచారం



## రేపు కొండలరాయుడికి కార్తీకదీపోత్సవం -27న పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో పౌర్ణమిఘడియలు పురస్కరించుకుని ఆదివారం తిరుమలలో కార్తీకదీపోత్సవం వేడకగా నిర్వహించనున్నారు. ప్రతి ఏటా తిరుమలలో కార్తీకపౌర్ణమి దీపాలు వెలిగించడం ఆనవాయితీ. సాయంత్రం స్వామివారికి కైంకర్యాలు, నివేదనలు పూర్తయిన తరువాత దీపోత్సవం జరుగుతుంది. సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణంచేస్తూ ఆనందనిలయంలో వేంకటేశ్వరునికి హారతి ఇస్తారు

.ఆ తరువాత గర్భాలయంలో, అఖండం, కుల శేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి ఇలా మహద్వారం, స్వామి పుష్కరిణి ఆలయం వెలుపల అంతటా దీపాలు వెలిగిస్తారు. సాయంత్రం జరిగే సహస్ర దీపాలంకరణ సేవ రద్దు చేశారు. 27వతేదీ సోమవారం సాయంత్రం పౌర్ణమిగరుడసేవ వేడుకగా జరిపిస్తారు.

## బాలలు పాఠశాలలో ఉండేలా చూస్తున్నాం

### - బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** 14ఏళ్ళలోపు బాలలు బడిలో ఉండి చదువుకునేలా చూస్తున్నామని,ఇందుకు అన్ని శాఖల అధికారులతో పటిష్టంగా చర్యలు తీసుకుంటున్నామని బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. శుక్రవారం వేకువజామున తిరుమలకు చేరుకుని, శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి అభిషేకసేవలో దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం అందుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## శ్రీనివాసుడి చెంత చక్రతీర్థముక్కోటి పూజలు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని సప్తగిరుల్లో చక్రతీర్థంలో శుక్రవారం ఉదయం చక్రతీర్థముక్కోటి వేడుకలు విశేషంగా నిర్వహించారు. కార్తీకమాసంలో ద్వాదశిరోజు చక్రతీర్థముక్కోటి పూజలు జరిపిస్తారు. శుక్రవారం ఉదయం వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి అర్చకులు, పరిచారకులు, భక్తులు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వార్‌కు, నరసింహస్వామికి, ఆంజనేయ స్వామికి విశేష అభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి హారతిఇచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. శేషగిరుల్లోని 60వేలకోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైన చక్రతీర్థంలో భక్తులు పుణ్యస్నానాలాచరించారు. ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## వేకువజామున ఉగ్రశ్రీనివాసమూర్తి కటాక్షం - కైశిక ద్వాదశిన వేడుకగా ఉత్సవం



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కైశికద్వాదశి పర్వదినాన శుక్రవారం వేకువజామున 4.45 గంటలకు శ్రీదేవిభూదేవిసమేత ఉగ్రశ్రీనివాసమూర్తి భక్తులకు కటాక్షించారు. ప్రతి ఏటా కైశిక ద్వాదశిన మాత్రమే సూర్యోదయానికి ముందు ఉగ్రశ్రీనివాసమూర్తి ఉత్సవర్లు ఆలయంలోపల సన్నిధి నుండి వెలుపలకు వచ్చి భక్తులను అనుగ్రహించారు. అనంతరం కైశికద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తి అమ్మవార్లు ఊరేగింపు అనంతరం ఉదయం 6గంటల నుండి 7.30గంటల వరకు బంగారువాకిలిలో వేంచేపుచేసి అర్చకులు పురాణపఠనంతో కైశికద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథమ్, బోర్డు సభ్యులు సుబ్బరాజు, యానాదయ్య, సౌరభ్‌బోరా, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా తులసీదామోదర పూజ



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ద్వాదశిపర్వదినాన శుక్రవారం సాయంత్రం తిరుమలలోని వసంతమండపంలో తులసీదామోదర పూజ శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు సాయంత్రం 3గంటల నుండి 4.30గంటలవరకు నిర్వహించారు. అంతకుముందు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను వసంత మండపానికి వేంచేపుచేశారు. ఎదురుగా తులసి, ఉసిరి వృక్షాలను కొలువుదీర్చారు. పురాణ పండితు రామకృష్ణశేషసాయి తులసీదామోదర పూజ విశిష్టతను తెలిపారు. కార్తీకమాసంలో ఈ పూజ చేయడం వల్ల పితృదేవతలు విష్ణు సాన్నిధ్యాన్ని చేరుతారని, కోటి జన్మల పుణ్యం లభిస్తుందని చెప్పారు. అనంతరం విష్ణుపూజా సంకల్పం,బ్రహ్మాది దేవతలకు ఆరాధన చేశారు. పండితులు కృష్ణఅష్టోత్తర శతనామావళిని పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పాల్గొన్నారు.

వార్త

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.

-రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్


# కాటేస్తున్న కాలుష్యం!

కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో, ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాలకులు కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారినపడి మంచానికి పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది.ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది.మొన్న దీపావళి పండుగ సందర్భంగా విధించిన నిబంధనలను కొందరు పాటించకపోవడం, ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఫలితంగా పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకరస్థాయికి చేరుకుంటున్నదని వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా, ముంబాయి నగరాలతోపాటు దక్షిణాది బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్షీణిస్తుంది.ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరుమెట్రో నగరాలు ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, ఢిల్లీలలో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, నీటి,గాలి,నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లు పొడుస్తుందన్న విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం, ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలతో అవి ఎక్కడికక్కడే పెరిగిపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకాలేదు. 2019లో భారత్‌లో ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాల ముప్పును 20 నుండి30 శాతం మేర తగ్గించడానికి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీ మరో 30 నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభై శాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయల వరకు వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురావడం లేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో నిబంధనలను ఏమీపట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా ముఖ్యంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. కాలుష్యాలకు మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కారుమోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించింది.అడవుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించిన పొగను వదులుతున్న వాహనాల సంఖ్య కోట్లల్లోనే ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్‌ఆక్సైడ్, దుమ్ముధూళి పెరుగుతున్నది. పెట్రోలు, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. మొత్తం మీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒక విశ్వవిద్యాలయం పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడయింది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి భావితరం బాలికల బతుకు దీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ, పక్షవాతానికి, ఊపిరితిత్తులకు, కేన్సర్‌కు మూలమవుతుందనే విషయాన్ని ఆ పరిశోధనలో బయటపడింది.ప్రజల ఆరోగ్యంపైతీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించడమే కాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.



వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.

సామ్ లెవన్‌సన్



అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.

జార్జి బెర్నార్డ్ షా

# ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్న మేనిఫెస్టోలు!

**మేనిఫెస్టో ప్రకటించడమంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలనైనా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందు,వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, ఆవేశంతోనో ప్రకటించడం ఆ తర్వాత మాట తప్పడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిది కాదు. అందులోనూ కీలక పదవుల్లో ఉన్ననేతలు అన్ని కోణాల్లో ఆలోచించి, సాధ్యాసాధ్యాలు పరిగణనలోకి తీసుకొని పెదవి విప్పాలి. ప్రధానంగా ఇతర రంగాలేమోకానీ రాజకీయాల్లో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం పాలవుతున్నదో అర్థమవుతున్నది.ఎన్నికల్లో ఓట్ల కోసం, సీట్లకోసం, అధికారం కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపదమొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతుంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు అటువైపు చూడని, ఎండపొడ సోకని కొందరు నేతలు ఎన్నికలు వచ్చేసరికి సూర్యోదయాని కంటే ముందే దండాలు పెడుతూ ప్రచారం ప్రారంభించి సూర్యుడు అస్తమించిన రెండు,మూడు గంటల తర్వాత కానీ ఇంటికి చేరుకోవడం లేదు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే చలికాలంలో కూడా చెమటలు పట్టే శ్రమే చేస్తున్నారు. గతంలో ప్రచారం చేసిన ఆనాటి నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము , తమపార్టీ ఆగ్రామానికి, ఆ నియోజకవర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారి వేషభాషల్లో, వ్యవహారశైలిలో ఎంతో హుందాతనం ఉండేది. విమర్శలు, ప్రతివిమర్శలు అన్నీ నిర్మాణాత్మకంగా, సిద్ధాంతపరంగా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. కొందరు డప్పులు, బాజా బజంత్రీలు రకరకాల వేషగాళ్లను చుట్టూపెట్టుకుంటూ ఊరేగింపుగా వెళ్తున్నారు. మధ్యమధ్యలో ఆగి మంగళహారతులు తీసుకుంటారు. రోడ్లపక్కన ఉన్న చిరుహోటళ్లలో తామే తినుబండారాలు తయారు చేస్తారు.మరికొందరు చీపురు పట్టుకొని ఊడుస్తారు. చెప్పులు కుడుతున్నారు. హెయిర్ కట్టింగ్ షాపుకు వెళ్లి క్రాప్ చేస్తున్నట్లు గడ్డం చేయడం లాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించుకోవాలనే ఆలోచన ఆశతో ఈ కళలు ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉపన్యాసాల్లో చివరకు అగ్రనేతలు కూడా తాము ఇంతవరకు చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల కంటే ప్రత్యర్థులపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పత్రికల్లో రాయలేని, వినలేని భాషను కూడా ప్రయోగిస్తున్నారు. అలాంటి భాష వాడినప్పుడు సభలో చప్పట్లు మోగవచ్చు. ఎందుకు కొడుతున్నారో, ఎవరికి ప్రోద్బలంతో కొడుతున్నారో ఆ సమావేశాలు పరిశీలించి చూస్తే వేదికమీద ఉన్నవారి సంకేతాలకు అనుగుణంగా ఈ చప్పట్లు మోగుతున్నాయనేది తెలియనివారు ఉండరు. ఇదంతా ఒకఎత్తు అయితే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక మిథ్యగా మారిపోతున్నాయి. పోటీలుపడి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవేకావు అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోని గతఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏమేరకు పట్టించుకున్నారు? వాటిలో ఎన్ని అమలు చేశారు? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? అనే ప్రశ్నలకు సమాధానం సంగతి దేవుడెరుగు. కనీస ప్రస్తావన కూడా చేయరు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అన్ని పార్టీల్లోనూ ఈ సంప్రదాయం ఎన్నికలకు ఎన్నికలకు పెరిగిపోతున్నది.తాజాగా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలో ప్రధాన పార్టీలు మూడు ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను పరిశీలిస్తే విస్మయం కలుగుతుంది. అవి పూర్తిచేయడానికి ఎన్నేళ్లు పడుతుంది? ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి? నిపుణుల అంచనాలకే అందడంలేదు. ప్రజలు కూడా అలవాటుపడిపోయారు.ఎన్నికల వాగ్దానాలపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి.

## ఒక్క మాట

ఇవి అయ్యేవా? పోయేవా? ఏదో ఓట్లకోసం చెబుతున్నారని ప్రజలుకూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అంతెందుకు పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? తెలుగు రాష్ట్రాల్లో విభజన సందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన హామీలు దాదాపు దశాబ్దం కాలం గడుస్తున్నా నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదంటే ఇక మేనిఫెస్టోల గురించి ఎవరు పట్టించుకుంటారు. అలా ప్రకటించిన అన్ని వాగ్దానాలు పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడం లేదు. అనుకూలమైనవి, చేయగలిగిన వాటిలో కొన్నింటిని మాత్రమే కొంత వరకే చేస్తున్నారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంచనాలు పూర్తిచేయాలంటే డబ్బు ఎంత అవుతుంది?ఎలా ఎక్కడి నుంచి సేకరిస్తారు? పర్యవేక్షణకు అవసరమైన మేరకు సిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి వెళ్లడంలేదు. అసలు ఆచరణలో సాధ్యాసాధ్యాల జోలికి వెళ్లడంలేదు. పోనిమిగులు బడ్జెట్ అంటే అదీ లేదు.ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు అప్పు చేశారు. వేలాది కోట్ల రూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా'నన్నట్లుగా ఉంది ఆర్థిక పరిస్థితి. అప్పులు సేకరించడానికి కార్పొరేషన్లు అంటూ రకరకాల మార్గాలను నిత్యం అన్వేషణ చేస్తుంటారు. ప్రజాసొమ్ముకు కాపలాదారులమనే విషయాన్ని విస్మరించి ఇష్టానుసారంగా వెచ్చించడంతో ఆర్థిక పరిస్థితి దిగజారిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. అప్పులు పుట్టని పరిస్థితివస్తే మిగిలింది పన్నులే. ఇప్పటికే అటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వేసిన పన్నులతో పెరిగిన ధరలు సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ఈ హామీలన్నింటిని పూర్తి చేయాలంటే పన్నులు పెంచక తప్పదు. అప్పులు చేసినా, పన్నులు పెంచినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి పోక తప్పదు అన్నట్టు ఈ భారం అంతా ప్రజలపై పడకతప్పదు. ఏ వస్తువు ధర ఎంత పెరిగినా డబ్బు ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఏమీలేదు కానీ రెక్కాడితే డొక్కాడని బడుగు జీవులు, మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి.పన్నులు వేయక, అప్పులు దొరకని పరిస్థితులు ఏర్పడితే ఈవాగ్దానాలను అమలు చేయలేరనేది వాస్తవం. ఎన్నో పథకాలు నిధుల కొరత కారణంగా ఏళ్లతరబడి నత్తనడక నడుస్తున్న విషయం ప్రత్యక్షంగానే చూస్తున్నాం. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లక్షలాది బడుగు,బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే.వారికి అన్నిరకాల సహకారం అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఆదాయాన్నిదృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగానే అడుగులువేయాలి.ఈ ఆర్థిక సూత్రాన్ని విస్మరించి అధోగతిపాలైన రాజులగూర్చి విన్నాం, సంస్థలను చూశాం, చూస్తున్నాం. ఇటీవల పొరుగునున్న శ్రీలంక పరిస్థితిని తిలకించాం. రెండు దశాబ్దాల క్రితంవరకు వారికి ఆర్థిక సమస్యలు లేవు. దశాబ్దాల తరబడి నడిచిన ఎల్‌టిటిఇ సమస్య ఆ దేశపు ఆర్థికవ్యవస్థపై అంతగా ప్రభావం చూపలేకపోయింది. ఎగుమతులు, పర్యాటకం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేవారు.కానీ రాజపక్స కుటుంబం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయాన్ని పట్టించుకోకుండా ఆలోచనారహితంగా నిర్ణయాలు, ప్రకృతి వ్యవసాయంపేరుతో ఒక్కసారి కూడా ముందువెనుక ఆలోచించకుండా రసాయనిక ఎరువులు,క్రిమిసంహారక మందులను నిషేధించడంతో దిగుబడులు తగ్గి ఎగుమతులు పడిపోయి రాబడి దిగజారిపోవడం లాంటి కారణాలతో ఆర్థికవ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. ఆ దేశ ప్రజలు ఎంతటి ఇబ్బందులపాలైనారో తెలియందికాదు. ఇక ఆ సంగతి అలా ఉంచితే మేనిఫెస్టోలకు ఎలాంటి చట్టభద్రత, జవా బుదారీతనం లేకపోవడం కూడా ఇష్టానుసారంగా హామీలు పొందుపరుస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చి తీరాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటుచట్టంలో కానీ లేకపోవడంవల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. మేనిఫెస్టో ప్రకటించడ మంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధా నంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్న మైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజ కీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ●

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

ఎస్.కిష్టయ్య

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. కానీ ఈ మధ్యకాలంలో ఎక్కడపడితే అక్కడ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవిస్తుంది.పాదచారులు,గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు,వరదలు, భూకంపాలు, ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్నిప్రమాదం సమయంలో ప్రతిక్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగలిగితే ఎక్కువ నష్టం కలుగకుండా నివారించవచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుద్ఘాతం, ఎండవేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కనపెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండాకాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారముంది.ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్టవచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడుకంగారు, అయోమయానికి గురికాకుండా ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆస్పత్రులు, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాల చుట్టూ, ముందుభాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాల ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ల తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించడానికి మరో స్టెయిర్‌కేసు సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, ఆస్పత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంటగ్యాస్ కనెక్షన్లు,వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన్ దీపాలను దూరంగా ఉంచాలి.కాగితం వంటి మండే పదార్థం, వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయబడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. అగ్నిప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి. అగ్నిప్రమాదం జరిగినప్పుడు కంగారుపడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. గందరగోళానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి. ●

# ప్రజావాక్కు

## రేషన్ బియ్యం ఇబ్బందులు

ఆహార భద్రత కార్డులలో చాలాసంవత్సరాల నుంచి అందులో మరణించిన కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డుల్లో తొలగించకపోవడంవల్ల ప్రతినెల అదనంగా బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టవేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆహారభద్రత కార్డులు ఉన్నవారందరు చౌక ధరలకు దుకాణాల్లో వేలిముద్రలు వేసి ఈ-కేవైసీ చేయించుకోవాలని చెప్పడంతో ప్రజలందరూ రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సరిగా పడడం లేదు. కొన్ని సాంకేతికసమస్యలవల్ల సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి.అలాగే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని లేకపోతే రేషన్ కార్డుల్లోపేరు ఉండదని,తద్వారా బియ్యం రావనే ప్రచారం జరుగుతుండడంతో ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఆధార్‌కార్డుల అప్డేట్ కోసం జనాలు మీ-సేవ కేంద్రాలకు వెళ్తున్నారు. దీన్ని అదనుగా చేసుకొని మీ-సేవ నిర్వాహకులు కొంతమంది నిర్ణీత రుసుము కంటే ఎక్కువ డబ్బులను వసూలు చేస్తున్నారు.

-కొలిపాక శ్రావణ్, కొండాపూర్

## ఆకలి కేకలు

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి. 125 దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం 96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆ తర్వాతి యేడాది 107కి,తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహార లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది.వంద పాయింట్లు స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## చట్టాల్లో మార్పు తేవాలి

అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తేవారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకు అనుకూలంగా వచ్చేలాచేసుకోవడం, ప్రభుత్వాధినేతల అండదండలతో కేసుల నుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి.

-జి.రమేష్, హైదరాబాద్

## డబ్బులున్న వారిదే గెలుపు

డబ్బులున్న ధనవంతులేరాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతిపనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు. అధికారంలోకి రాగలుగుతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండడం లేదు. ఎంతో మంది ఏకమయినా ఎన్నిపార్టీలు పోటీచేస్తున్నా గెలుపు వారినే వరిస్తోంది. ఉప ఎన్నికల్లో కూడా వీరిని ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమే లేదని తమని ఎవరూ కదిలించలేరని కొన్ని దశాబ్దాల పాటు అధికారం మాదేనని మంత్రులుగా మేమే ఉంటామని చెప్పుకుంటున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికీ అలాంటి పరిస్థితే రాక మానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించక వదలరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## యువతను మార్చాలి

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయిచెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకుపుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటియువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం. ఏదిఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈఅత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

## ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి


తెలుగురాష్ట్రాల్లో పండుగలసందర్భంగా పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతఊళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఎపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులుఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల రవాణాశాఖ కట్టడి చేయాలి. వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి.

-ఎన్.రాము, యాదాద్రిజిల్లా

# చట్టాల అమలు ద్వారానే మహిళలకు భద్రత!

ఐ.ప్రసాదరావు

ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది మహిళలుఅనగా 403 కోట్లు పైబడి (మొత్తం ప్రపంచ జనాభాలో 49.5శాతం) ఉన్న నేటి తరుణంలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా ఖండాల్లో బాలికలు మహిళలు తీవ్రమైన శారీరక, మానసిక, గృహహింసలకు లోనవుతూ జీవితాలు జీవచ్ఛవంలా గడుపుతూ ఉండటంపట్ల అందరం దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. మహిళలను దైవసమానంగా చూసే మనదేశంలో కూడా ప్రతి 16 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతున్నట్లు గణాంకాలుచెబుతున్నాయి. భారతదేశంలో రోజుకు సగటున 77మానభంగాలు (రేప్స్) జరుగుతున్నాయి. 2022లో మొత్తం మహిళలకు సంబంధించి నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ (యన్.సి.డబ్ల్యూ)కు అందిన ఫిర్యాదులు 31వేలు. వీటిలో ప్రత్యేకించి గృహహింసకు సంబంధించిన కేసులు 6,100.వీటిలో 55శాతం బాధితులు ఉత్తరప్రదేశ్ మహిళలవి. పది శాతం ఢిల్లీ, ఐదు శాతం మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు సమాచారం. ప్రపంచంలో ఎక్కువగా గృహహింసకు గురవుతున్న మహిళలు అమెరికా దేశంలోని 'ఓక్లహోమా' రాష్ట్రానికి చెందినవారు. 2023తాజా సమాచారం ప్రకారం 40.7శాతం గృహహింస బారినపడినట్లు నివేదికలు చెబుతున్నాయి.ఇక మనదేశంలో 2022లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం 6,900 గృహహింస కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మహిళా భద్రతలో డెన్మార్క్ మొదటిస్థానంలో ఉండగా,భారతదేశం మహిళా రక్షణ సూచిలో 22స్థానంలో ఉండుట గమనార్హం. జెండర్ ఈక్వాలిటీలో భారత్ 126వ స్థానంలో ఉండుట శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా మహిళల పరిస్థితిని 'యూరో స్టాట్' సర్వే కొన్ని విషయాలు బహిర్గతం చేశారు. ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక ఫిజికల్ సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారు అని. ప్రతి 20 మందిలో ఒకరు మానభంగానికి గురవుతున్నట్లు, ప్రతి ఐదుగురిలో తన భాగస్వామితో వేధింపులకు గురవుతున్నారు అని, ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు శారీరక హింసకు గురవుతున్నారు అని దాదాపు 55 శాతం మహిళలు సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఐదుగురిలో ఒకరిని 'వెంబడించడం (స్టాకింగ్) చేయడం జరుగుతుంది అని తెలిపారు. అంగవైకల్యం కలవారు,లెస్బియన్లు, ట్రాన్స్‌జెండర్ మహిళలు మరింత ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారు అనిపేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా లింగ వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు అంటే చులకన భావం.తక్కువగా చూస్తూ అనేకరకాలుగా అవమానాలు, దోపిడీ చేస్తూ పురుషాధిక్యత ప్రదర్శిస్తూ, నేటికీ అనేక దేశాల్లో పిల్లలు కనేయంత్రంగా, మగవాడికి సేవలు అందించే బానిసగా చూడడం మన కళ్లముందే కదలాడుతూ ఉండే సజీవ సాక్ష్యం. ఉద్యోగాలు చేసే మహిళలు, చదువుకున్న మహిళలు, రాజకీయ పదవుల్లో ఉన్న మహిళలు కూడా పురుషుల ఆధిపత్యం నీడనే



ఉంటున్న విషయం తెలిసిందే.ఈ పరిస్థితిని నుంచి బయటపడినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు. ప్రతి స్త్రీవిద్య నేరవేరాలి. ధైర్యంగాఉండాలి. ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి. చట్టాలపై అవగాహన ఉండాలి. అప్పుడు మాత్రమే వారికి జరిగే దోపిడీలు,అవమానాలు నుంచి బయటపడి ప్రపంచ పటంలో ప్రముఖపాత్ర పోషించగలరు.మనదేశంలో మహిళా క్రీడాకారిణిలపై జరుగుతున్న వేధింపులు ఇటీవల రెజ్లింగ్ క్రీడాకారిణులు న్యూఢిల్లీలో చేసిన పోరాటం ద్వారా బహిర్గతం అయింది. అయినా పాలకులు తగు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. 52 శాతం మహిళలు మాత్రమే నేటికీ వారికి నచ్చినరీతిలో వివాహాలు జరుగుతున్నాయి. అక్రమ రవాణా కేసుల్లో 71 శాతం మహిళలు, బాలికలే. వీరిలో ప్రతి నలుగురిలో ముగ్గురు అఘాయిత్యాలకు గురవుతున్నారు. గర్భంలో ఉన్నప్పుడే భ్రూణహత్యలు 20 శాతం జరుగుతున్నాయి. అంటే ఎంత దారుణ పరిస్థితులు విస్తరించి ఉన్నాయో అర్థం అవుతుంది. ముఖ్యంగా మూడు రకాలుగా సెక్సువల్, ఫిజికల్, సైకలాజికల్ హింసలకు గురవుతున్నట్లు గుర్తించారు.ఈ రోజుకి 49దేశాల్లో మహిళలు గృహహింస నుంచి రక్షించేందుకు చట్టాలే లేవు అంటే ఎంత పురుషాధిక్యత కొనసాగుతుందో మిలిగిన ప్రపంచం ప్రజానీకం అవగాహన చేసుకొనుట సముచితం. ప్రస్తుత పాలస్తీనా, అఫ్ఘానిస్థాన్, ఇరాన్, మహిళల పరిస్థితులు, సిరియాలో శరణార్థుల ఆక్రందనలు తాజా ఉదాహరణలు. 20 ఏళ్లలోపు 120 మిలియన్ల మహిళల్లో పదిలో ఒకటొవంతు సెక్స్, ఇతర లైంగిక చర్యల్లో బలవంతంగా పాల్గొనేటట్లు చేశారు. 30దేశాల్లో 200 మిలియన్ల 5-15 వయస్సు కలిగిన బాలికల జ్ఞానేంద్రియాలు కత్తిరించబడ్డాయి అని యునిసెఫ్ వంటి సంస్థలు చెబుతున్నాయి. ఎంత ఘోరం. ప్రపంచవ్యాప్తంగా చిన్నతనంలోనే వివాహాలు చేయడం వల్ల ప్రతి యేటా 22వేల మంది జీవితాలు ఛిద్రం అవుతున్నాయి. దక్షిణ ఆసియాలో రెండువేల మంది మరణిస్తున్నారు. పశ్చిమ, మధ్యఆఫ్రికాలో 9600 మంది బాలికలు బలైపోయారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస నిరోధించే విధంగా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1979,1999, 2008 వివిధ తీర్మానాలు చేసి, మహిళలకు కనీస రక్షణ, హక్కులు కల్పించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే 1981 నుంచి నవంబర్ 25వ తేదీన మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం జరుపుతూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు.ఈ ఆధునీకరణ ప్రపంచంలో అందరూ సమానమే అనే భావన అందరిలోనూ కలగాలి.సాటి మనిషిగా మహిళలను గౌరవించాలి. స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని గ్రహించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ తీసుకోవాలి.వారుచూసే పలు ఇంటర్నెట్ వెబ్‌సైట్‌లు, చేసే స్నేహాలు పరిశీలన చేయాలి. నైతిక విలువలు, కుటుంబ సంబంధాలు తెలపాలి. ప్రభుత్వాలు కూడా మహిళలకు పలుచట్టాలు నిర్భయ, దిశ,దిశయాప్, షీటీం వంటివి ఏర్పాటుచేసి రక్షణ అందిస్తున్నాయి. బాలికల పాఠశాలలుఏర్పాటు చేస్తున్నాయి.మహిళలు కూడా ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలి. చదువు,ఉద్యోగం,ఉపాధి పొందుట ద్వారానే మహిళలు ఈ నవీన కాలంలో సమాజంలో సగౌరవంగా బతుకగలరు అనే భావన వచ్చినప్పుడే మహిళల సాధికారత కలసాకారం అవుతుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజస్థాన్‌లో పోలింగ్ నేడే

## మొత్తం 199 నియోజకవర్గాలకు ఒకే విడతలో ఎన్నికలు



**జైపూర్, నవంబర్ 24:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్ని కల పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో గురు వారం సాయంత్రంతో ప్రచార పర్వం ముగిసింది. గత నెలన్నర రోజులుగా హోరెత్తిన మైకులు మూ తపడ్డాయి. రాజస్థాన్‌లో 200 అసెంబ్లీ నియోజ కవర్గాలు ఉండగా కరన్‌పూర్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ ఇటీవల మరణించారు. దీంతో మిగిలిన 199 నియోజవర్గాలకు ఒకే విడతగా శని వారం పోలింగ్ జరగనున్నది. దాదాపు 5.25 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకో నున్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రం లో ప్రధాన పార్టీ లుగా ఉన్న అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి ప్రచారంతో హోరె త్తించాయి. ఆయా పార్టీల అగ్రనేతలు విస్తృ తంగా ప్రచారం చేపట్టా రు. తమ ప్రభుత్వ పని తీరు, పథకాలతో కాంగ్రెస్ ప్రచారం చేపట్టింది. ఇక రాష్ట్రంలో మహిళలపై పెరిగిన నేరాలు, అవినీతి, పేపర్ లీకులను లక్ష్యంగా చేసుకుని కమలంపార్టీ పెద్దఎత్తున ప్రచారం చేసింది. రాజ స్థాన్‌లో 2018లో అధికార పీఠమెక్కిన కాంగ్రెస్ వ్యవహారం మొదటి నుంచి కలహాల కాపురంగానే సాగింది. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్నది. సిఎం అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్ పైలట్ మధ్య విభేదాలు హస్తంపార్టీకి తలనొప్పిగా మారా యి. వీరిద్దరి వైరం పార్టీని దెబ్బకొట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అంటున్నారు. ఇండియా కూటమిలోని ఆప్ వంటి పార్టీలు విడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఇది కాంగ్రెస్ గెలుపోటము లపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ సర్కార్ తూట్లు పొడించింది. అయిదేండ్లు అధికారంలో ఉన్నా హామీల అమలులో హస్తం పార్టీ ఘోరంగా విఫలమైందని, ఏ ఒక్కదాన్ని సంపూర్ణంగా నెరవేర్చలేదని ప్రజలు తీవ్ర ఆగ్ర హంతో ఉన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, యువతులకు ఉచిత విద్య, రూ.3,500 నిరోద్య గభృతి, రూపాయికే కిలో గోధుమలు, పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు, ప్రతి పంచాయతీకి ఇంటర్నెట్ సదుపాయం తదితర హామీలిచ్చిన ఆ పార్టీ అమలులో చేతులెత్తేసింది. ఉచిత విద్యుత్ విషయం అటుంచితే గృహ వినియోగ విద్యుత్ బిల్లులను పెంచేసింది. రాష్ట్ర బిజెపి పూర్తిగా ప్రధాని మోడీ చరిష్మానే నమ్ముకొన్నది. ఇందుకు అనుగుణంగా ఆయన రాజస్థాన్‌లో పెద్దఎత్తున ప్రచార సభల్లో పాల్గొన్నారు. రోడ్‌షోలు చేపట్టారు. మరోవైపు పార్టీలో నెలకొన్న అసంతృప్తి బిజెపిని కలవర పరుస్తున్నది. మాజీ సిఎం వసుంధరరాజే వర్గీయులకు టికెట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని ఆమె వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉన్నది. టికెట్ రాని పలువురు నేతలు, వారి అనుచరులు ఏకంగా పార్టీ కార్యాల యాలపైనే దాడులు చేశారు. కొన్ని చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్ ఇవ్వడంపై నిరసనలు వ్యక్తం చేశారు.

Ref.B1/123/2016, dt. 22-11-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**రూఢీ ప్రకటనకు సవరణగా అదనపు అనుబంధము**

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులో భూములు ప్రజహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం కూనవరం మండలం, కొండరాజుపేట గ్రామము తాలూకు స.నెం. 1/2, 1/3 వగైరా., తదితర సర్వేనెంబర్లలో సేకరింపబడిన భూమికి సంబంధించి, స్పెషల్ కలెక్టర్, (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి సూచిక బి1/123/16, తేది. 16.05.2023 లో భూసేకరణ చట్టంనందలి 19(1) సెక్షను ప్రకారం రూఢీ ప్రకటన ఆమోదించబడినది. ఆంధ్రప్రదేశ్ గజెట్ అసాధారణము నెం.పిఐపి/103/23, తేది. 16-05-2023 లో కూడా ప్రచురించబడినది. సదరు రూఢీ ప్రకటన 19(1) కు అదనపు అనుబంధముగా సవరణ పైన తెల్పిన గ్రామమునకు చెందిన చెట్లుకు ఈ ప్రకటన జారీ చేయడమైనది.

**షెడ్యూల్**

మండలం : **కూనవరం** గ్రామం : **కొండరాజుపేట**

| | ప్రచురణ జరిగినది | | | | ప్రచురణ జరగవలసినది | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| వరుస సంఖ్య | సర్వే నెం | ప్లాటు నెం. | ఇంటి యజమాని పేరు, తండ్రి/భర్త పేరు | చెట్లు వివరాలు | సర్వే నెం | ప్లాటు నెం. | ఇంటి యజమాని పేరు, తండ్రి/భర్త పేరు | చెట్లు వివరాలు |
| 1 | 1/6 | 1.85 | 1. గుజ్జ సాయిబు S/o ముత్తయ్య, 2. గుజ్జ సత్యం S/o సాయిబు, 3. గుజ్జ కన్నయ్య S/o సాయిబాబు, 4. గుజ్జ రాజులు S/o ముత్తయ్య, 5. గుజ్జ బూబమ్మ W/o బాబు, 6.గుజ్జ బాబు S/o ముత్తయ్య, | -- | 1/6 | 1.85 | 1. గుజ్జ సాయిబు S/o ముత్తయ్య, 2. గుజ్జ సత్యం S/o సాయిబు, 3. గుజ్జ కన్నయ్య S/o సాయిబాబు, 4. గుజ్జ రాజులు S/o ముత్తయ్య, 5. గుజ్జ బూబమ్మ W/o బాబు, 6.గుజ్జ బాబు S/o ముత్తయ్య, | తాటి-22 ఇప్ప-1 ఐడిమామిడి-1 |
| 2 | 1/7 | 0.37 | 1. సోడే బూబమ్మ W/o నాగులు, 2. సోడే నారాయణ S/o నాగులు | -- | 1/7 | 0.37 | 1. సోడే బూబమ్మ W/o నాగులు, 2. సోడే నారాయణ S/o నాగులు | తాటి-15 |
| 3 | 1/9 | 0.28 | 1. గుజ్జ సాయిబు S/o ముత్తయ్య, 2. గుజ్జ సత్యం S/o సాయిబాబు, 3. గుజ్జ కన్నయ్య S/o సాయిబాబు, 4. గుజ్జ రాజులు S/o ముత్తయ్య, 5. గుజ్జ బూబమ్మ W/o బాబు, 6. గుజ్జ బాబు S/o ముత్తయ్య, | -- | 1/9 | 0.28 | 1. గుజ్జ సాయిబు S/o ముత్తయ్య, 2. గుజ్జ సత్యం S/o సాయిబాబు, 3. గుజ్జ కన్నయ్య S/o సాయిబాబు, 4. గుజ్జ రాజులు S/o ముత్తయ్య, 5. గుజ్జ బూబమ్మ W/o బాబు, 6. గుజ్జ బాబు S/o ముత్తయ్య, | తాటి-6 |
| 4 | 2/1 | 0.80 | 1. సోడె ముత్తమ్మ W/o సంకూరు, 2. సోడే వెంకయ్య | -- | 2/1 | 0.80 | 1. సోడె ముత్తమ్మ W/o సంకూరు, 2. సోడే వెంకయ్య | ఇప్ప-1 |
| 5 | 2/7 | 1.20 | 1 .సీసం ముత్తమ్మ W/o ధర్మయ్య, 2.ఇరకం లాలమ్మ W/o ముత్తయ్య, 3. సీసం శాంతమ్మ W/o నారాయణ, | -- | 2/7 | 1.20 | 1 .సీసం ముత్తమ్మ W/o ధర్మయ్య, 2.ఇరకం లాలమ్మ W/o ముత్తయ్య, 3. సీసం శాంతమ్మ W/o నారాయణ, | తాటి-12 |
| 6 | 2/11 | 0.35 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | -- | 2/11 | 0.35 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | తాటి-14 |
| 7 | 2/12 | 1.05 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | -- | 2/12 | 1.05 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | తాటి-18 |
| 8 | 2/13 | 0.62 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | -- | 2/13 | 0.62 | గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్యగుజ్జ కన్నయ్య, గుజ్జ మోహన్ రావు | తాటి-16 |
| 9 | 2/15 | 1.08 | 1. సోడె శాంతమ్మ W/o ముద్దయ్య, 2 . సోడే రమణ W/o పాండయ్య 3.సోడె ముత్తయ్య | -- | 2/15 | 1.08 | 1. సోడె శాంతమ్మ W/o ముద్దయ్య, 2 . సోడే రమణ W/o పాండయ్య 3.సోడె ముత్తయ్య | తాటి-13 |
| 10 | 3/1 | 1.92 | 1. గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్య, 2. గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య | -- | 3/1 | 1.92 | 1. గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్య, 2. గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య | ఇప్ప-1 |
| 11 | 3/2 | 1.75 | 1. గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్య, 2. గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య | -- | 3/2 | 1.75 | 1. గుజ్జ వెంకమ్మ W/o కన్నయ్య, 2. గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య | తాటి-11 |
| 12 | 3/3 | 2.80 | 1. సోడె శాంతమ్మ W/o సోడే ముద్దయ్య, 2. సోడే రమణ W/o పాండయ్య, 3.సోడె ముత్తయ్య, సోడే మహాలక్షి | -- | 3/3 | 2.80 | 1. సోడె శాంతమ్మ W/o సోడే ముద్దయ్య, 2. సోడే రమణ W/o పాండయ్య, 3.సోడె ముత్తయ్య, సోడే మహాలక్షి | తాటి-176 ఇప్ప-5 |
| 13 | 3/4 | 1.07 | 1.సోడె ముత్తమ్మ W/o సంకూరు, 2.పాయం శ్రీరాములు | -- | 3/4 | 1.07 | 1.సోడె ముత్తమ్మ W/o సంకూరు, 2.పాయం శ్రీరాములు | ఇప్ప-1 |
| 14 | 4/5 | 0.50 | జోడే వీరమ్మ W/o లేటు మల్లయ్య, సోడే కృష్ణ S/o సీతయ్య , జోడే పాండయ్య S/o సుబ్బయ్య | -- | 4/5 | 0.50 | జోడే వీరమ్మ W/o లేటు మల్లయ్య, సోడే కృష్ణ S/o సీతయ్య , జోడే పాండయ్య S/o సుబ్బయ్య | ఇప్ప-1 |
| 15 | 4/9 | 2.02 | 1.పాయం కాంతమ్మ W/o కామయ్య, 2.పాయం కామయ్య S/o బజారు, | ఇప్ప-2 తాటి-230 | 4/9 | 2.02 | 1.పాయం కాంతమ్మ W/o కామయ్య, 2.పాయం కామయ్య S/o బజారు, | ఇప్ప-3 తాటి-71 |
| 16 | 4/10 | 1.05 | సోడే కృష్ణ S/o సీతయ్య, | -- | 4/10 | 1.05 | సోడే కృష్ణ S/o సీతయ్య, | ఇప్ప-1 |
| 17 | 4/12 | 1.05 | పాయం కాంతమ్మ W/o కామయ్య , పాయం కామయ్య S/o బజారు, | -- | 4/12 | 1.05 | పాయం కాంతమ్మ W/o కామయ్య , పాయం కామయ్య S/o బజారు, | తాటి-50 చింత-1 ఇప్ప-2 ఖోకు-1 |
| 18 | 5/5 | 0.25 | 1. సోడె పుల్లమ్మ W/o చిన్నబ్బి, 2. సోడె చిన్నబ్బి S/o మల్లయ్య | -- | 5/5 | 0.25 | 1. సోడె పుల్లమ్మ W/o చిన్నబ్బి, 2. సోడె చిన్నబ్బి S/o మల్లయ్య | తాటి-2 |
| 19 | 5/8 | 0.40 | లచ్చయ్య S/o రామయ్య, 3. సోడే కిక్కల కృష్ణయ్య S/o రామయ్య, 4. సోడే కిక్కల బుచ్చయ్య S/o రామయ్య | -- | 5/8 | 0.40 | లచ్చయ్య S/o రామయ్య, 3. సోడే కిక్కల కృష్ణయ్య S/o రామయ్య, 4. సోడే కిక్కల బుచ్చయ్య S/o రామయ్య | తాటి-13 చింత-1 |
| 20 | 6/4 | 0.87 | 1. సోడే కిక్కల నారాయణ S/o రామయ్య 2. సోడే కిక్కల లచ్చయ్య S/o రామయ్య, 3. సోడే కిక్కల కృష్ణయ్య S/o రామయ్య, 4. సోడే కిక్కల బుచ్చయ్య S/o రామయ్య | -- | 6/4 | 0.87 | 1. సోడే కిక్కల నారాయణ S/o రామయ్య 2. సోడే కిక్కల లచ్చయ్య S/o రామయ్య, 3. సోడే కిక్కల కృష్ణయ్య S/o రామయ్య, 4. సోడే కిక్కల బుచ్చయ్య S/o రామయ్య | తాటి-198 చింత-1 వేప-1 మామిడి-7 |
| 21 | 7/1A | 0.86 | పాయం నర్సమ్మ W/o బొజ్జి, పాయం బొజ్జి | -- | 7/1A | 0.86 | పాయం నర్సమ్మ W/o బొజ్జి, పాయం బొజ్జి | తాటి-35 ఇప్ప-1 |
| 22 | 7/2A | 0.10 | 1. మడకం బజారు S/o పెద వెంకయ్య. 2. మడకం పెద వెంకయ్య S/o కన్నయ్య | -- | 7/2A | 0.10 | 1. మడకం బజారు S/o పెద వెంకయ్య. 2. మడకం పెద వెంకయ్య S/o కన్నయ్య | తాటి-35 |
| 23 | 7/3 | 0.32 | 1. సోడే పెద వెంకయ్య S/o కన్నయ్య, 2. పూనెం ముత్తమ్మ W/o ముత్తయ్య | -- | 7/3 | 0.32 | 1. సోడే పెద వెంకయ్య S/o కన్నయ్య, 2. పూనెం ముత్తమ్మ W/o ముత్తయ్య | తాటి-11 |
| 24 | 7/4C | 0.22 | మడకం చిన వెంకయ్య S/o రాజులు | -- | 7/4C | 0.22 | మడకం చిన వెంకయ్య S/o రాజులు | తాటి-12 |
| 25 | 7/5 | 1.78 | 1. సోడె శాంతమ్మ W/o రామయ్య, 2 . సోడే సీతమ్మ W/o సత్యం 3. సోడె రమణ W/o పాండయ్య ఇరకం లాలమ్మ, సోడె మల్లయ్య, పీసం శాంతమ్మ | తాటి-130 | 7/5 | 1.78 | 1. సోడె శాంతమ్మ W/o రామయ్య, 2 . సోడే సీతమ్మ W/o సత్యం 3. సోడె రమణ W/o పాండయ్య ఇరకం లాలమ్మ, సోడె మల్లయ్య, పీసం శాంతమ్మ | తాటి-123 చింత-1 |
| 26 | 7/6 | 0.67 | 1. సోడె శాంతమ్మ W/o రామయ్య, 2 . సోడే సీతమ్మ W/o సత్యం 3. సోడె రమణ W/o పాండయ్య ఇరకం లాలమ్మ, సోడె మల్లయ్య, పీసం శాంతమ్మ, సోడె మహాలక్ష్మి | -- | 7/6 | 0.67 | 1. సోడె శాంతమ్మ W/o రామయ్య, 2 . సోడే సీతమ్మ W/o సత్యం 3. సోడె రమణ W/o పాండయ్య ఇరకం లాలమ్మ, సోడె మల్లయ్య, పీసం శాంతమ్మ, సోడె మహాలక్ష్మి | తాటి-11 |
| 27 | 7/7 | 0.97 | 1. సోడె దుర్గమ్మ W/o లచ్చయ్య 2. సోడె సంకూరు S/o లచ్చయ్య, 3.సోడె రామకృష్ణ | -- | 7/7 | 0.97 | 1. సోడె దుర్గమ్మ W/o లచ్చయ్య 2. సోడె సంకూరు S/o లచ్చయ్య, 3.సోడె రామకృష్ణ | తాటి-32 ఇప్ప-1 |
| 28 | 11/1 | 0.25 | పాయం వెంకయ్య S/o నాగులు | -- | 11/1 | 0.25 | పాయం వెంకయ్య S/o నాగులు | తాటి-10 |
| 29 | 17/2 | 3.37 | 1. కట్టం తమ్మయ్య S/o ముత్తయ్య, 2. కట్టం ముత్తయ్య, 3. కట్టం రామారావు, 4. కట్టం పాపారావు S/o తమ్మయ్య,కట్టం ముత్తమ్మ | చింత-1 సాగ్రూన్-1 తాటి-320 ఇప్ప-3 మామిడి-1 | 17/2 | 3.37 | 1. కట్టం తమ్మయ్య S/o ముత్తయ్య, 2. కట్టం ముత్తయ్య, 3. కట్టం రామారావు, 4. కట్టం పాపారావు S/o తమ్మయ్య,కట్టం ముత్తమ్మ | తాటి-180 ఇప్ప-3 టేకు-1 మామిడి-1 |



# టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతాసిద్ధం

## సొరంగం నుండి కార్మికులను బయటకు రప్పించే పైప్ ఏర్పాటు

### రోలింగ్ స్ట్రెచర్లను రెడీగా ఉంచిన అధికారులు

**డెహ్రాడూన్, నవంబర్24:** ఉత్తరాఖండ్‌లోని ఉత్త రకాశీ జిల్లాలో సిల్క్యారా సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసే పనులు నేటితో చివరి రోజుకు చేరుకున్నాయి. ఈ కూలీ లందరినీ తరలించేందుకు ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెస్క్యూ పైపు కార్మికుల వద్దకు చేరిన వెంటనే ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కార్మికులను ఒక్కొక్కరిగా బయటకు తీస్తుంది. ఇందుకోసం రోలింగ్ స్ట్రెచర్లను కూడా సిద్ధంగా ఉంచామని, వాటిపై కార్మికులను సురక్షితంగా తరలిస్తామ న్నారు. కార్మికులంతా ఆరోగ్యంగా ఉన్నారని నోడల్ అధికారి నీరజ్‌ఖైర్వాల్ తెలిపారు. మానసిక ఆరోగ్య నిపుణులు అతనితో నిరంతరం టచ్‌లో ఉన్నారు. 41 అంబులెన్స్‌లను బయట సిద్ధంగా ఉంచారు. కార్మికులను తరలించిన వెంటనే గ్రీన్ కారిడార్ ద్వారా నేరుగా ఆసుపత్రికి తరలిస్తారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులకు 80 సెంటీ మీటర్ల వ్యాసార్థంలో రెస్క్యూ పైపును అందిం చారు. చివరి పైపును అమర్చే పనులు చివరి దశలో ఉన్నాయని ఖైర్వాల్ తెలిపారు. దీని తరు వాత పైప్ ద్వారా కార్మికులను ఒక్కొక్కరిగా బయ టకు తీస్తారు. 21 మంది సభ్యులతో కూడిన ఎన్ డిఆర్ఎఫ్ బృందం బయట మోహరించబడు తుంది. బయటకు వచ్చిన కార్మికులకు ఆక్సిజన్ ప్యాక్ మాస్క్, రోలింగ్ స్ట్రెచర్ ఉంది. ముందుగా రెస్క్యూ పైపును ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందం శుభ్రపరుస్తుంది. అందులో మట్టి, రాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికులను బయటకు తీయడానికి రెస్క్యూ పైపు సరిపో తుందని ఎన్‌డిఆర్ఎఫ్ డిజి అతుల్ కర్వాల్ తెలి పారు. టీమ్ కూడా రిహార్సల్ చేసిందన్నారు. యం త్రంతో మొత్తం 60 మీటర్ల సొరంగం వేయాల్సి ఉంది. ఇది మరింత స్థలాన్ని పొందడానికి సహా యపడుతుంది. చాలా వరకు పనులు జరిగాయి. కేవలం ఆరు మీటర్ల పొడవునా స్టీల్ పైప్ వేయాల్సి ఉంది. కార్మికులను రోలింగ్ స్ట్రెచర్‌పై పడు కోబెట్టి బయటి నుంచి తాడుతో లాగాల్సి వస్తుం దని పిఎంవో మాజీ సలహాదారు భాస్కర్ ఖుల్బే అన్నారు. కార్మికులను ఒక్కక్కరుగా బయటకు వస్తారు. కార్మికులందరినీ తరలించడానికి ఈ ప్రక్రి య కనీసం మూడు గంటల సమయం పడు తుంది. కార్మికులు 41 అంబులెన్స్‌లలో బయ టకు రాగానే చిన్నాలీసార్‌లోని కమ్యూనిటీ సెం టర్‌లో 41 పడకలతో కూడిన ప్రత్యేక వార్డులో ఉంచుతారు. ఆరోగ్యం మరింత క్షీణించిన కార్మి కులను రిషికేశ్ ఎయిమ్స్‌కు తరలిస్తారు. సొరం గంలోని కార్మికులకు పైపును పంపిణీ చేయడానికి 46.8మీటర్ల తవ్వకం పని పూర్తయింది. తవ్వకా లకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసేందుకు డ్రోన్ల సాయం తీసుకుంటున్నారు. సహాయక చర్య లు చివరి దశలో ఉన్నాయని ఎన్డీఆర్ఎఫ్ తెలి పింది. త్వరలోనే పనులు పూర్తి కాగలవు.

# అమల్లోకి వచ్చిన ఇజ్రాయెల్- హమాస్ కాల్పుల విరమణ

### విడుదల కానున్న 13 మంది బందీలు




**జెరూసలేం, నవంబరు 24:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ మొదలైంది. శుక్రవారం ఉదయం నుంచి రెండు వర్గాల మధ్య కుదిరిన సంధి అమల్లోకి వచ్చింది. సాయంత్రానికి బందీల మార్పిడి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు ఖతార్ ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. బందీల విడుదల, కాల్పుల విర మణ కోసం కొంతకాలంగా అంతర్జాతీయ సమా జం చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలిం చడంతో నాలుగురోజుల కాల్పుల విరమణకు ఇజ్రా యెల్ అంగీకరించింది. ఆ ఒప్పందం శుక్రవారం ఉదయం నుంచి అమలులోకి వచ్చింది. ఇందుకు ప్రతిగా తన చెరలో ఉన్న 240 మంది బందీల్లో 50 మందిని హమాస్ విడిచిపెట్టనున్నది. అటు ఇజ్రాయెల్ కూడా తమ వద్ద జైళ్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, చిన్నారులను విడుదలచేస్తుందని గతంలో ఖతార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంతో గాజాకు మరింత మానవతా సాయం అందించేందుకు వీలు కలుగ నున్నది. ఇదిలా ఉంటే శుక్రవారం హమాస్ 13 మందిని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ బందీల పేర్ల జాబితా ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రభు త్వం వద్దఉంది. ఈ క్రమంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం సమాచారం ఇచ్చింది. అదే సమయంలో ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీలు కూడా విడుదల కానున్నా రని ఖతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడిం చారు. అయితే ఎంతమంది విడు దల చేస్తున్నారనన్న దానిపై స్పష్టత లేదు.

**ఒప్పందం ప్రారంభమైన నిమిషా ల్లోనే వైమానిక దాడి సైరన్లు:** శుక్ర వారం ఉదయం గాజాకు సమీ పం లోని రెండు గ్రామాల్లో ఇజ్రాయెల్ వైమానిక దాడి సైరన్లు మోగాయి. హమాస్ ఉగ్ర వాదులు రాకెట్ దాడి చేయొచ్చని హెచ్చరించింది. కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన నిమిషాల వ్యవధి లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. అయితే, ఇజ్రాయెల్ హెచ్చరించినట్లుగా రాకెట్ దాడి జరిగిందా?లేదా? అనేది తెలియాల్సి ఉంది.

## అసోంలో 7.25 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

**దిస్పూర్, నవంబర్ 24:** అస్సాంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గువాహటిలోని కటాహ్‌బారీ ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈక్రమంలో పోలీ సులు మత్తుమందు సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారిని 7.25 కోట్ల విలువైన 29వేల యాబా ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని ముజక్కిర్ హుస్సెయిన్, సైఫుల్ ఇస్లాంగా గుర్తించారు. ఈ నెల 18న కరీంగంజ్‌లో రూ.50 లక్షల విలువైన మాదక ద్రవ్యాలను పోలీసులు పట్టుకున్నారు. సర్గోల ప్రాం తంలో ఆటోలో తరలిస్తున్న 1060 కిలోల బరువున్న 96 వేల యాబా ట్యాబ్లెట్లను పోలీసులు గుర్తించారు. దీంతో వాటిని సీజ్ చేశారు.

(మిగతా 6వ పేజీలో)

# చెరువు విస్తరణ, అండర్ డ్రైయినేజికి రూ.186కోట్లు మంజూరు: ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



**ప్రభాతవార్త - నరసాపురం.** జిల్లాలోని నరసాపురం మున్సిపాలిటీలో 70 సంవత్సరాలుగా సమస్యాత్మకంగా వున్న కుళాయి నీరు సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజిలకు చెక్ పెడుతు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్.ఎల్.ఎ. ముదునూరి ప్రసాదరాజు రూ. 186 కోట్లు మున్సిపాలిటీకి మంజూరు చేయించారు. మంచినీటి చెరువు విస్తరణ నూతన పైప్‌లైన్ గొట్టాల మార్పు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం తదితర పనులకు రూ. 82 కోట్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజి నిర్మాణానికి రూ. 84 కోట్లు వచ్చాయని ఆయన తెలుపారు. స్థానిక ఒకటి,రెండు వార్డులకు సంబంధించి శుక్రవారం శ్రీహరిపేటలో జరిగిన జగన్ మళ్ళీ ఎందుకు అవసరం కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన అమలు జరుగుచున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే రోజుల్లో జగన్‌కు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. జనవరి 1 నుంచి నెలకు రూ. 3,000/- పెన్షన్ ఇస్తారని తెలిపారు.నరసాపురం నియోజక వర్గంలో ఇల్లులేని పేదలను గుర్తించి 4,500 మందికి ఇళ్ళ స్తలాలు ఇవ్వడం జరిగిందని ఇందుకు 100 ఎకరాలు సేకరించి లేఅవుట్ చేసామని మౌలిక వసతుల కల్పన కూడా జరిగిందన్నారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, కమీషనర్ డా. కె. వెంకటేశ్వరరావు, బూసారపు జయప్రకాష్, వై.కె.ఎస్. బొంతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

(5వ పేజీ తరువాయి)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 30 | 17/8 | 0.98 | 1.మద్దా వెంకటరమణ W/o రాంబాబు, 2.కట్టం లచ్చయ్య S/o కన్నయ్య, 3.కట్టం బొజ్జి S/o కన్నయ్య, | -- | 17/8 | 0.98 | 1.మద్దా వెంకటరమణ W/o రాంబాబు, 2.కట్టం లచ్చయ్య S/o కన్నయ్య, 3.కట్టం బొజ్జి S/o కన్నయ్య, | తాటి-5 |
| 31 | 17/9 | 0.50 | 1.కట్టం పెదరాజులు S/o లచ్చయ్య, 2.కట్టం వీరయ్య S/o లచ్చయ్య, 3. కట్టం చిన రాజయ్య S/o లచ్చయ్య, 4. కట్టం రాజయ్య | -- | 17/9 | 0.50 | 1.కట్టం పెదరాజులు S/o లచ్చయ్య, 2.కట్టం వీరయ్య S/o లచ్చయ్య, 3. కట్టం చిన రాజయ్య S/o లచ్చయ్య, 4. కట్టం రాజయ్య | తాటి-5 |
| 32 | 17/11 | 0.15 | 1) మద్దా వెంకటరమణ W/o రాంబాబు, 2) కట్టం లచ్చయ్య S/o కన్నయ్య, 3) కట్టం బొజ్జి S/o కన్నయ్య, | -- | 17/11 | 0.15 | 1) మద్దా వెంకటరమణ W/o రాంబాబు, 2) కట్టం లచ్చయ్య S/o కన్నయ్య, 3) కట్టం బొజ్జి S/o కన్నయ్య, | తాటి-10 |
| 33 | 18/5 | 1.12 | 1) సోడె చిన్న నారాయణ S/o నాగులు, 2.సోడె భూలమ్మ W/o నాగులు, | తాటి-26 చింత-1 ఇప్ప-2 | 18/5 | 1.12 | 1) సోడె చిన్న నారాయణ S/o నాగులు, 2.సోడె భూలమ్మ W/o నాగులు, | తాటి-26 ఇప్ప-2 టేకు-1 |
| 34 | 21/3 | 0.80 | 1.సోడె రాము S/o వెంకటేశ్వర్లు, 2.సోడె అశోక్ S/o వెంకటేశ్వర్లు, 3.సోడె కృష్ణ S/o చిన లచ్చయ్య 4.సోడె నారాయణ S/o చిన లచ్చయ్య 5. సోడె చిన నారాయణ S/o చిన లచ్చయ్య 6. సోడె వెంకటేశ్వర్లు S/o చిన్న లచ్చయ్య, 7.సోడె రాజు, | తాటి-9 ఇప్ప-2 | 21/3 | 0.80 | 1.సోడె రాము S/o వెంకటేశ్వర్లు, 2.సోడె అశోక్ S/o వెంకటేశ్వర్లు, 3.సోడె కృష్ణ S/o చిన లచ్చయ్య 4.సోడె నారాయణ S/o చిన లచ్చయ్య 5. సోడె చిన నారాయణ S/o చిన లచ్చయ్య 6. సోడె వెంకటేశ్వర్లు S/o చిన్న లచ్చయ్య, 7.సోడె రాజు, | తాటి-10 ఇప్ప-1 |
| 35 | 21/7 | 1.10 | 1.సోడె చిన్న నారాయణ S/o పొట్టి మల్లయ్య, 2.సోడె భూలమ్మ W/o నాగులు, | ఇప్ప-1 | 21/7 | 1.10 | 1.సోడె చిన్న నారాయణ S/o పొట్టి మల్లయ్య, 2.సోడె భూలమ్మ W/o నాగులు, | ఇప్ప-1 |
| 36 | 23/3 | 1.25 | 1.మొట్టుం బ్రహ్మయ్య S/o 2.మొట్టుం సీతయ్య స/ఓ బ్రహ్మయ్య | -- | 23/3 | 1.25 | 1.మొట్టుం బ్రహ్మయ్య S/o 2.మొట్టుం సీతయ్య స/ఓ బ్రహ్మయ్య | తాటి-10 |
| 37 | 25/5 | 1.45 | 1.కట్టం ముత్తమ్మ W/o తమ్మయ్య, 2.కట్టం ముత్తయ్య S/o గంగులు, | -- | 25/5 | 1.45 | 1.కట్టం ముత్తమ్మ W/o తమ్మయ్య, 2.కట్టం ముత్తయ్య S/o గంగులు, | తాటి-10 |
| 38 | 25/6 | 1.10 | 1.కట్టం భద్రమ్మ W/o పెంటయ్య, 2. కట్టం పెంటయ్య S/o పెంకయ్య, | తాటి-10 వెదురు-3 చింత-1 | 25/6 | 1.10 | 1.కట్టం భద్రమ్మ W/o పెంటయ్య, 2. కట్టం పెంటయ్య S/o పెంకయ్య, | చింత-2 ఇప్ప-2 |
| 39 | 26/7 | 1.20 | 1. కట్టం చిన రాజయ్య S/o లచ్చయ్య, 2. కట్టం రామయ్య, 3. పరమళ్ల శ్రీను, 4. వెంకటేష్ S/o పెద రాజులు, 5. కట్టం వీరయ్య S/o రాజులు | తాటి-21 | 26/7 | 1.20 | 1. కట్టం చిన రాజయ్య S/o లచ్చయ్య, 2. కట్టం రామయ్య, 3. పరమళ్ల శ్రీను, 4. వెంకటేష్ S/o పెద రాజులు, 5. కట్టం వీరయ్య S/o రాజులు | తాటి-22 |
| 40 | 27 | 6.30 | కట్టం భద్రమ్మ W/o పెంటయ్య,సోడే చిన రామయ్య S/o తమ్మయ్య, సోడే ముత్తమ్మ W/o శంకురు, | -- | 27 | 6.30 | కట్టం భద్రమ్మ W/o పెంటయ్య,సోడే చిన రామయ్య S/o తమ్మయ్య, సోడే ముత్తమ్మ W/o శంకురు, | ఇప్ప-1 |
| 41 | 28/1 | 1.00 | 1. కట్టం ముత్తమ్మ W/o తమ్మయ్య, 2. సోడే చిన రామయ్య S/o తమ్మయ్య, 3.కట్టం పెదరాజులు, కట్టం చిన రాజయ్య, సోడే రాంబాబు | -- | 28/1 | 1.00 | 1. కట్టం ముత్తమ్మ W/o తమ్మయ్య, 2. సోడే చిన రామయ్య S/o తమ్మయ్య, 3.కట్టం పెదరాజులు, కట్టం చిన రాజయ్య, సోడే రాంబాబు | టేకు-1 |
| 42 | 28/3 | 1.10 | 1. కట్టం రామయ్య S/o పెద్ద రాజయ్య, 2. కట్టం చిన్నరాజయ్య S/o లచ్చయ్య, | -- | 28/3 | 1.10 | 1. కట్టం రామయ్య S/o పెద్ద రాజయ్య, 2. కట్టం చిన్నరాజయ్య S/o | తాటి-7 |
| | | | 3. కట్టం వీరయ్య S/o లచ్చయ్య, 4. కట్టం రాజయ్య | | | | లచ్చయ్య, 3. కట్టం వీరయ్య S/o లచ్చయ్య, 4. కట్టం రాజయ్య | |
| 43 | 31 | 7.00 | గుజ్జ తమ్మయ్య S/o కన్నయ్య, గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య, గుజ్జ కన్నయ్య S/o తమ్మయ్య | వెదురు-1 | 31 | 7.00 | గుజ్జ తమ్మయ్య S/o కన్నయ్య, గుజ్జ మోహన రావు S/o తమ్మయ్య, గుజ్జ కన్నయ్య S/o తమ్మయ్య | వెదురు-1 తాటి-4 |
| 44 | 34/1 | 2.00 | 1) పీసం ముత్తమ్మ W/o దానమయ్య 2) ఇరకం లాలమ్మ W/o ముత్తయ్య 3) పీసం కాంతంగ W/o నారాయణ 4)సోడె రామయ్య | -- | 34/1 | 2.00 | 1) పీసం ముత్తమ్మ W/o దానమయ్య 2) ఇరకం లాలమ్మ W/o ముత్తయ్య 3) పీసం కాంతంగ W/o నారాయణ 4)సోడె రామయ్య | తాటి-14 |

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

# జన నీరాజనంలో వైఎస్సార్సీ సామాజిక బస్సు యాత్ర

## -శ్రీశైలం నియోజకవర్గంలో పది వేల మందితో భారీ సభ

**ఆత్మకూరు,నవంబర్ 24,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వై.యస్.ఆర్.సి.పి.ప్రభుత్వం బడుగు బహీన వర్గాలకు చేసిన మేలును మరో సారి ప్రజలకు వివరించేందుకు సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా అణగారిన వర్గాలలోని ఎసీ స్,ఎస్టీ,,బీసి, మైనార్టీలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్దితో పాటు చట్ట సభలతో పాటు స్తానిక సంస్థల్లో కల్పించిన అవకాశాలను ప్రతి నియోజకవర్గానికి వెళ్ళి వివరిస్తూన్నారు. నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులు కట్టబెట్టి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కలిపించింధి. చేసిన మంచిన వివరించేందుకు ఏర్పాటు చేసిన సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు మండ పరిధిలోని వై.యస్.ఆర్.స్మృతి వనంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు 5కి.లో మీటర్ల మేరకు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు వై.యస్.ఆర్.స్మృతి వనంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి రాష్ట మంత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం స్మృతి వనంలో ముస్లీం మైనార్టీ ఎస్టీ ఎస్సీ బీసి సామాజిక వర్గం సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎథిక్ కమిటీ చైర్మన్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మేల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, యువనాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటి సి.యం.నంద్యాల జిల్లా ఇన్‌చార్జి అంజాద్‌బాష, రాష్ట మున్సిపల్ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్, నంద్యాల ఎం.పి.పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల పార్లమెంట్ మాజీ ఎం.పి,బుట్టారేణుక, నందికొట్కూరు ఎమ్మేల్యే తోగూరు ఆర్థర్, కర్నూలు ఎమ్మేల్యే హాఫీజ్‌ఖాన్, నారాయణస్వామి సమావేశంలో ముస్లీం ఎస్టీ,ఎస్సీ,బీసి సంఘం నాయకులు మంత్రులకు తమతమ సమస్యలను విన్నవించుకున్నారు. రాష్ట మంత్రుల సమావేశంలో మాట్లాడుతు జగన్‌మోహాన్‌రెడ్డి మళ్ళి ఎందుకు సి.యం.కావాలో అందుకు మనం చేయవలసిన కృషిని వారికి వివరించారు. సి.యం.జగన్‌మోహాన్‌రెడ్డి ఒక ప్రత్యేక లక్ష్యంతో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. సాయంత్రం అయిదు గంటలకు ఆత్మకూరు పట్టణంలో గౌడు సెంటర్‌లో బస్సుయాత్ర సభను ప్రారంభించారు. ముందుగా నియోజకవర్గం ఎమ్మేల్యే మాట్లాడుతు రాష్ట ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి రాష్ట ప్రజలకు అన్ని రంగాలలో పెద్దపీత వేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో బడుగు బలహీనవర్గాలకు అండగా నిలవడంతో వైసిపి సామాజిక బస్సు యాత్రకు జననీరాజనం పట్టారు. బస్సు యాత్ర 10 వేల మందితో విజయవంతం అయిందన్నారు. బస్సు యాత్ర ముందుబాగంలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చి కార్యకర్తలు పెద్దఎత్తున సంభరాలు చేశారు.సభా వేదికకు రావడానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది. నియోజకవర్గంలో అయిదు మండలాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు మహిళలు తరలిరావడంతో సభ విజయవంతం కావడంతో రాష్ట మంత్రులు హార్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డా.మారూఫ్‌యాసియా, మండల యం.పి.పి.నల్లకాలువ తిరుపాలమ్మ, వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సిఎం జగన్ బెయిల్ కొనసాగింపు కేసులో ఆయనతో సహా సిబిఐ, ప్రతివాదులందరికి సుప్రీంకోర్టు నోటీసులు

**విజయవాడ,నవంబర్24,ప్రభాతవార ప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హనరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.జగన్,సీబీఐ సహా ప్రతివాదులందరికి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత వ్యంలోని ధర్మాసనం నోటీసులు ఇచ్చింది.గత పదేళ్ళగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, అధికారంలోకి వచ్చాక సాక్ష్యాలు చెరిపేస్తు న్నారని,వెంటనే బెయిల్: రద్దు చేయాలని ఎంపీ రఘురామ పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది,సాక్ష్యాలు చెరిపేస్తు న్నారు అనటానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా? అని ధర్మాసన పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది.జగన్‌కు బెయిల్ మంజూరు చేసిన తరువాత, దర్యాప్తు సంస్థలు ఉన్నత న్యాయస్థానం లో సవాలు చేయలేదని కోర్టు దృష్టికి తీసుకునివచ్చారు.దీంతో ప్రతివాదులందరికి నోటీసులు జారీ చేయాని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది.

# 26న కార్తీకపౌర్ణమి కోటి దీపోత్సవం



సహస్ర లింగార్చనలో శ్రీ స్వామివారి అలంకారం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 24, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా ఈనెల 26 ఆదివారం నాడు కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర భంగా పౌర్ణమి పర్వదినాన ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే 27 సోమవారం ఉదయం 7 గంటలకు గిరి ప్రదక్షిణ వుంటుందన్నారు. బెజవాడ దుర్గమ్మ ఆలయంలో భవానీ మాలధారణకు వచ్చే భక్తుల సందడి పెరిగింది. 2వ రోజు శుక్రవారం పెద్దఎత్తున తరలి వచ్చి భవానీ మాలధారణలు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర భంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను శుక్రవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యా కాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వ హించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

# ఎస్ఐ నియామకాలపై రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక నిర్ణయం

**- హైకోర్టు నియమించే బృందం సమక్షంలో తిరిగి అభ్యర్థుల ఎత్తు కొలత**

**- పిటిషన్‌దారుల ఆరోపణ తప్పని రుజువైతే ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా**

విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్ర తినిధి: ఏపీలో ఎస్ఐ నియామకాలపై ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక నిర్ణయం తీసుకుంది.అభ్యర్థుల ఎత్తు విషయంలో అవకతవకలు జరిగాయనే అంశంపై హైకోర్టు నియమించే బృందం సమక్షంలో అభ్యర్థులకు తిరిగి ఎత్తు కొలుస్తామని డివిజన్ బెంచి న్యాయమూర్తి తెలిపారు.ఈ సందర్భంలో అభ్యర్థులు తప్పుడు ఆరోపణలు చేసినట్లు నిరూపితమైతే ఒక్కో అభ్యర్థికి రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది.ఈ నెల 29న ఎంతమంది హాజరవుతారో తెలపాలని పిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేసింది. తదు పరి విచారణను ఈ నెల 29కి హైకోర్టు వాయిదా వేసింది.అంతకు ముందు ఏపీలో ఎస్ఐ నియామకాలపై గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది.

# ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో వ్యవహారించండి

## - ప్రధాని మోడీ పర్యటనపై సిఎస్ డాక్టర్ జవహార్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులకోసం రెండురోజులపర్యటననిమిత్తం తిరుమలకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాల్లో అధికారులు ప్రణాళికాబద్ధంగా,సమన్వయంతో వ్యవహరించాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహార్‌రెడ్డి ఆదేశించారు. 26వతేదీ సాయంత్రం 6.30గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుని, రాత్రి 8గంటలకు తిరుమలకు విచ్చేస్తారని, ఏర్పాట్లు, సదుపాయాలు,ఆయన భద్రతా పరంగా జిల్లా యంత్రాంగం,టిటిడి ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రదాని పర్యటన సమయంలో భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు. వచ్చే భద్రతా సిబ్బందికి,రాష్ట్రప్రభుత్వం అధికార యంత్రాంగానికి సకల సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతినుండి సిఎస్ డాక్టర్ జవహార్‌రెడ్డి తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పి.పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ,



జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్ పాల్గొని ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రధానమంత్రి మోదీ భద్రత అధికారులు శుక్రవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని పర్యటన ఏర్పాట్లు, భద్రతా అంశాలపై సమీక్షించారు.

# మీ ఎక్స్‌పైరీ డేట్ 3 నెలలే

## -టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్

అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోవైకాపా పాలన తీరును ప్రశ్నిస్తూ టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ శుక్రవారం స్పందించారు..ఈమేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు.' నిన్ను మేం సైకో అని ఊరికే అనలేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజారాజధాని అమరావతిలో సెక్రటేరియట్‌ను టిడిపి ప్రభుత్వం కట్టిందన్నారు. అందులో కూర్చొని ఇదేం రాజధాని అంటూ జగన్ అంటున్నారని,. విశాఖను రాజధాని చేస్తానంటున్నారని అన్నారు. కోర్టుల ఆదేశాలున్నా..వ్యవస్థల్ని బెదిరించి దొడ్డిదారిన ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించేందుకు సిఎం జీవోలను ఇప్పిస్తారంటూ దుయ్యబట్టారు. ఐటి డెవలప్‌మెంట్ కోసం టిడిపి సర్కారు కట్టిన మిలీనియం టవర్‌ను ఖాళీ చేయించి, వేల కోట్ల ఆదాయంతెచ్చి పెట్టే కంపెనీలను పక్కరాష్ట్రాలకు సిఎం తరిమేస్తున్నారంటూ విమర్శించారు. వేలాది మందికి ఉద్యోగాలు లేకుండా చేశారని, రుషికొండను ధ్వంసం చేశారని, కైలాసగిరిని నాశనం చేశారన్నారు. విశాఖను విధ్వంసం చేసి ఆ శిథిలాలపై కూర్చొని ఏంచేస్తారంటూ ప్రశ్నించారు.. ఇంతా చేస్తే జగన్ పాలన ఎక్స్‌పైర్ డేట్ 3నెలలు మాత్రమే అని చెప్పారు..' మూడు నెలల మీ ముచ్చట ప్రజల సొమ్ము వేలకోట్లు తగలేస్తున్నారంటే సైకోఅనే పిలవాలి' ..అంటూ లోకేష్ పేర్కొన్నారు.

### సంగం డెయిరీని కబ్జా చేయాలని చూశారు...కానీ కుదరలేదు:

సంగం డెయిరని కబ్జా చేయాలని చూశారని, కానీ అది కుదరలేదని లోకేష్ వ్యాఖ్యానించారు.. సర్కారు కబ్జాలకు అడ్డుపడిన టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్రపై సైకో జగన్ కక్షకట్టారని, నరేంద్రపై తప్పుడు హత్యాయత్నం కేసు జగన్ నమోదు చేయించగా,. హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారన్నారు. నరేంద్ర బెయిల్ వచ్చే లోపే అక్రమ అరెస్టుకు యత్నించటం జగన్ సైకోయిజానికి పరాకాష్ట అని లోకేష్ పేర్కొన్నారు. నరంద్రపై వైకాపా పెడుతున్న తప్పుడు కేసులు, నిర్బంధాలు, దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారని లోకేష్ తెలిపారు.

# హైకోర్టు తీర్పుల్ని ధిక్కరిస్తూ ప్రభుత్వ కార్యాలయాల తరలింపు

## - స్వయం ప్రకటిత చక్రవర్తిలా జగన్‌రెడ్డి నియంత పోకడ

## - అచ్చెన్నాయుడు నిశిత విమర్శ



**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇక్కడే ఇల్లుకట్టుకున్నా. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తానని చెప్పి జగన్‌రెడ్డి గత ఎనినకల్లో రాష్ట ప్రజల్ని నమ్మించి మోసం చేశారని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు.. ఉత్తరాంధ్రకు మకాం మారుస్తున్నా.. ఉత్తరాంధ్ర ప్రజల జీవితాలు మార్చేస్తా.. అంటూ మరోమోసానికి ఆయన సిద్ధమయ్యారని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ తన నియంతృత్వ పోకడలను చాటుకుంటున్నారని దుయ్యబట్టారు.. గత ప్రభుత్వ హయాంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన మిలీనియం టవర్స్‌ను బలవంతంగా ఖాళీ చేయించటం జగన్‌రెడ్డి పెత్తందారీ విధానాలకు నిదర్శనమని అన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అకాశాలు నాశనం చేసి ఇక్కడకు సిఎం వచ్చి ఏం సాధిస్తారని అన్నారు. దాదాపు 40వేల కోట్ల విలువైన 70వేల ఎకరాల భూముల్ని ఉత్తరాంధ్రలో కబ్జా చేశారన్నారు.. విశాఖలోని ప్రభుత్వ భూముల్ని తాకట్టు పెట్టి రూ.25వేల కోట్ల అప్పులు తెచ్చుకున్నా రన్నారు.. ఐటి కంపెనీలను తరిమేశారని, లులూ, ఆదానీ డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాండ్యుయెంట్ లాంటి ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులను దూరం చేశారనాననరు. ఏం ఉద్ధరిద్దామని విశాఖకు మకాం మారుస్తున్నారో జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.. ఎన్నికల ముందు అమరావతే రాజధాని అని ప్రకటించి, అధికారంలోకి వచ్చాక భూములిచ్చిన రైతుల ఉసురు తీశారన్నారు.. దాడుల చేసి, కేసులు పెట్టి అరాచకం సృష్టించారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.. ఇపుడు ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయటానికి విశాఖకు మకాం మార్చాననిచెప్పటం హాస్యాస్పదం అని అన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని మాయ మాటలు చెప్పినా, ఎన్ని కబుర్లు చెప్పినా నమ్మేందుకు ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా లేరని గుర్తుంచుకోవాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# 3న కెసిఆర్ మళ్లీ సిఎం ఖాయం

## రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసి తీరుతాం

## కాంగ్రెస్ వస్తే మూడు గంటలే కరెంటు వస్తుంది

## నంగునూర్ బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు



నంగునూర్ భారీ బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**నంగునూర్, నవంబరు 24, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గంలో తనతోపాటు పక్కనే ఉన్న హుస్నాబాద్, జనగామ, మానకొండూరు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే కెసిఆర్ సిఎంగా ఉంటారు..కెసిఆర్ గెలిస్తేనే మనంతా సల్లంగా ఉంటామని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నంగునూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన భారీ రోడ్ షోలో అయన పాల్గొని అనంతరం నిర్వహించిన సభలో పాల్గొని మాట్లాడారు. పక్కనే ఉన్న అయా నియోజకవర్గాలలో సైతం బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపులో నంగునూర్ మండల ప్రజల పాత్ర ఉండాలన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటల కరెంటు వస్తుంది ఉన్న పథకాలు ఊడిపోతాయన్నారు.

రిస్కు వద్దను కుంటే కారుకే ఓటు వేయాలన్నారు. కెసిఆర్ వస్తేనే మళ్లి అభివృద్ధి జరుగుతుంది..సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సిద్దిపేటలో వెయ్యి పడకల అసుపత్రి నిర్మించుకున్నాం..అన్ని రకాల మంచి వైద్య సేవలు అందుతున్నాయన్నారు. సిద్దిపేట చదువులకు నిలయంగా మారిందన్నారు. సిద్దిపేటకు అనేక రకాల చదువులను తెచ్చుకున్నాం. నర్మెటలో మూడు వందల కోట్లతో అయిల్‌ఫామ్ కార్మగారం తెచ్చుకున్నామన్నారు. మీరు అంతా నా కుటుంబ సభ్యులుగా భావించి పని చేస్తున్నానని తెలిపారు. నంగునూర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. మూడో తేదీ తర్వాత సిఎం కెసిఆర్ అవుతుండు ప్రతి ఒక్కరికి రుణ మాఫీ చేసి తీరుతమన్నారు. ఇండ్ల స్థలాలు, ఇల్లు కట్టుకోవాల్సిన అవసరం ఉందని పేదలందరికి ఇండ్లు కట్టి ఇస్తానని తెలిపారు. సిద్దిపేట అంటే గౌరవం ప్రత్యేక ఉందన్నారు. నేను ఏమి చేశానో మీకు తెలుసునని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో మొత్తం కరువే ఉండేదని నేడు సిఎం కెసిఆర్ పాలనలో కరువు పూర్తిగా పోయిందన్నారు. కాంగ్రెస్ వస్తే అన్ని సమస్యలే వస్తాయి. ప్రజలే నా దేవుళ్లు, ప్రజలే నాకుటుంబ సభ్యులుగా భావించి సేవ చేశానని తెలిపారు. రోడ్లను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు.

బిఆర్ఎస్ కొత్త మ్యానిఫెస్టో ఎంతో గొప్పగా ఉంది ప్రజలకు వివరించా లన్నారు. సభలో ప్రజాప్రతినిధులు అరుణదేవి, ఉమా, జాప శ్రీకాంత్‌రెడ్డి, మల్లయ్య, సారయ్య, లింగంగౌడ్, రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీకి చెందిన పలువురు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.

# రాష్ట్రంలో మరో రెండురోజులు వర్షాలు

## అత్యధికంగా దామరచర్లలో 27.5 మి.మీ. నమోదు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరు ములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపింది. తూర్పు, ఆగ్నేయ దిశల నుండి తెలంగాణ వైపునకు గాలు లు వీస్తున్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ప్రజలకు అధికారులు సూచిం చారు. వర్షాల దృష్ట్యా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద ఉండకూడదని, ఇళ్ల నుండి బయటకు రాకూడదని హెచ్చరిం చారు. కాగా గత 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా సగటున 0.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోనే అత్య ధికంగా నల్లగొండ జిల్లా దామరచర్లలో 27.5 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డ యింది. అలాగే తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో 15.9 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 10.2 మిల్లీ మీటర్లు, హన్మకొండలో 5 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 2.3 మిల్లీ మీటర్లు, సిద్ధిపేట్‌లో 3.6 మిల్లీ మీటర్లు, జనగామలో 7.1 మిల్లీమీటర్లు, భువనగిరిలో 12.9 మిల్లీమీటర్లు, హైదరా బాద్‌లో 14 మిల్లీమీటర్లు, రంగారెడ్డిలో 7.6 మిల్లీమీటర్లు, నల్లగొండలో 4 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 11.6 మిల్లీమీటర్లు, ఖమ్మం జిల్లాలో 8.7 మిల్లీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# రూ.2,182 కోట్ల డివిడెండ్ చెల్లించిన ఎన్టీపిసి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి 2,182 కోట్ల రూపాయల మేర మధ్యంతర డివిడెండ్‌ను చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ దిగ్గజం నేషనల్ థర్మర్ పవర్ ప్లాంట్ (ఎన్టీపీసీ) ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం తెలి పిన వివరాల ప్రకారం.. 2023-24 సంవత్సరానికి సంబంధించి మొదటి మధ్యంతర డివిడెండ్‌ను ఈ నెల 23న విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది కంపెనీ చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో 22.50 శాతం అని పేర్కొంది. తన పెట్టుబడి దారులకు స్థిరమైన రాబడిని అందిం చడంలో దాని అంకితభావాన్ని నొక్కి చెబుతూ డివిడెండ్‌లను చెల్లించడం ఇది వరు సగా 31వ సంవత్సరమని తెలియచేసింది. భారతీయ ఇంధన రంగంలో కీలకమైన విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉండటమే కాకుండా వ్యూహాత్మక కార్యక్రమాలను అమలుచేయడం ద్వారా బలమైన ఆర్థిక, స్థిరమైన వృద్ధిరేటును సాధిస్తున్నట్లు పేర్కొంది.




సమావేశంలో మాట్లాడుతున్న యోగేంద్రయాదవ్, ఎన్.సుకుమార్, జాహిద్ ఖాద్రీ, కిరణ్‌కుమార్ తదితరులు

# రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నారు

## బిఆర్ఎస్‌పై సామాన్యుల్లో తీవ్ర అసంతృప్తి

## భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ ప్రొ.యోగేంద్రయాదవ్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుం టున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని భారత్ జోడో అభియాన్ (పౌర సమాజ వేదిక) జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ అ న్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై సామాన్యులు అసం తృప్తితో ఉన్నారని అన్నారు. ఈ మేరకు శుక్రవారం భారత్‌జోడో అభియాన్ సంస్థ ఆధ్వ ర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ ఎన్నికలు మార్పు కోసం పౌర సమా జం పిలుపు' అనే అంశంపై తెలంగాణ పీపుల్స్ జేఏసీ నేత విస్సా కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజల సమస్యలపై పనిచేస్తున్న ప్రజా సంఘాలు, ఉద్యమ నాయ కులు బిఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేయొద్దని టిపిజేసీ, జాగో తెలంగాణ, ముస్లిం జేఏసీ వంటి వేదిక ద్వారా ప్రజలను కోరుతున్నామన్నారు. 12 నియోజకవర్గాల్లో పర్యటించి విస్తృతంగా ఓటర్లతో కలిసి మాట్లాడినట్లు తెలిపారు. తెలంగాణ ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలకు కూడా టోన్‌సెట్ చేస్తాయని అత్యంత శక్తివంతంగా కనిపించే నాయకులు, ప్రభుత్వాలను కూడా సామాన్య ప్రజలు దించగలరని ఈ ఎన్నిక చూపిస్తుం దన్నారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి, బిజెపికి వేస్తే బిఆర్ఎస్‌కు వేసినట్లే అన్న సందేశాన్ని తెలంగాణ ఓటర్లందరికీ ఇస్తున్నామన్నారు. దేశంలో సమావేశంలో భారత్‌జోడో అభియాన్ జాతీయ ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ ఎన్.సుకుమార్, పంకజ్ పుష్కర్, జాగో తెలంగాణ నేత జాహిద్ ఖాద్రీ, అడ్వకేట్ జెఏసి నేత బివి శేషగిరి, ఆలిండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిది

- తెలంగాణ వచ్చాక అభివృద్ధిని చూడండి
- మంచిర్యాల జిల్లా ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్



శుక్రవారం ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శుక్రవారం మంచిర్యాల జిల్లాలో జరిగిన ప్రజాశీ ర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం రాకముందు వచ్చాక అభివృద్ధి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని, ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అనేక పార్టీలు, వ్యక్తులు వస్తూ ఉంటారని, పార్టీల పరిస్థితిని,వ్యక్తుల గురించి పూర్తిగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, తమ తల రాతలను మార్చేది ఓటేనని అది ఏదో సరదా కోసం వేసేది కాదని అన్ని ఆలోచించి, అభివృద్ధి చూసి ఓటు వేయాలని అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారో, ఏ పార్టీని గెలుపించాలో లాభనష్టాలు చర్చించి ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని అన్నారు. పార్టీలు ప్రజల గురించి ఆలోచించి నప్పుడు మాత్రమే తమకు న్యాయం జరుగు తుందని అన్నారు. 50సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించాందని ఈ కాలంలో ప్రజా సంక్షేమమం ఎలా ఉండేదో ప్రజలకు తెలుసునని అన్నారు. కరెంటు సిరగా ఉండేదికాదని రైతుల పంటలకు సరిగా నీరులేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు ఉండేవని అన్నారు. రైతు భీమా లేదని, కానీ నేడు రైతులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుభీమాతో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే మంచిర్యాల జిల్లా ఏర్పాటు అయి ఉండేదా అని అన్నారు. మంచి ర్యాల జిల్లా ఏర్పడ దానికి ముఖ్య కారణ మని మీ ఎమ్మెల్యే జిల్లా నాయ కుల కృషేనని అన్నారు. ఆదిలాబాద్ దట్టమైన అడవి ప్రాంతం కావున అది ఎలాగో జిల్లాగానే ఉంది కాబట్టి మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ నాలుగు జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉమ్మడి ఆదిలాబాద్‌లో నాలుగు జిల్లాలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆడపడుచులు ప్రసవం కోసం ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగే వృధా ప్రయాస తప్పిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వస్తువులు కల్పించామని ఆడపల్లి పుడితే 13000, మగపిల్లాడు పుడితే 12000 ఇవ్వడం జరుగుతుందన్నారు. వారికి ఎలాంటి కష్టం కలగకుండా అంబులెన్స్‌లో ఇంటి వద్దకు సుఖంగా చేరేలా చూస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులకు 3గంటలు మాత్రమే కరెంటు ఇస్తాననడం వారి విజ్ఞతను తెలియజేస్తుందన్నారు. రైతుల కష్టాలు తీర్చడం కోసమే ధరణి పోర్టలన ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి ఆక్రమాలు జరుగకుండా, రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రతిధి, నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. పది సంవత్సరాల పానలో కరువులేదు, మత కల్లోలాలు లేవు, శాంతియుతంగా పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎలాంటి పాలనను అందించారో ప్రజలు గమినిస్తారని అన్నారు. సమాజంలో దళితులు ఆణచివేతకు గురవుతూనే వచ్చారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పాలకులుదళితుల గురించి పట్టించుకుని ఉంటే ఈ దమనీయ పరిస్థితి ఉండేది కాదని, బిఆర్ఎస్ దళితులను అన్ని వధాల ఆదుకునేందుకు ముందుకు వస్తున్నామనానరు. సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. గత కాంగ్రెస్ హాయంలో పెన్షన్ 200 ఉంటే ఇప్పుడు 2000 అయిందన్నారు. ప్రతి వారి గురించి ఆలోచించడం జరుగుతుందని అన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రైతులకు 24గంటల పాటు కరెంటు పోకుండా సాగుకు నీరందించే విధంగా చేస్తున్నామన్నారు.

# బిఆర్ఎస్‌తోనే సింగరేణికి మనుగడ

## గోదావరిఖని సభలో సిఎం కెసిఆర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి సిరిలొలికించే సింగరేణి బొగ్గు గనులు కొంగు బంగారంలా ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. శుక్రవారం నాడు గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రు స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సింగరేణి కాలరీస్ సంస్థ వేలాది మంది కార్మికులతో విజయవంతంగా కొనసాగుతుందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏనాడు వెనుకంజ వేయలేదని ఆయన అన్నారు.

సింగరేణి కార్మికులకు ఈ మధ్యనే లాభాల వాటా, పిఎల్ఆర్ బోనస్ ఒక వెయ్యి కోట్ల రూపాయలు పంపిణీ చేసినట్లు సిఎం కేసిఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో సింగరేణి బొగ్గు గనులు నష్టాల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని సిఎం గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన ఈ పదేళ్ల కాలంలో సింగరేణి కార్మికులకు తిరిగి రావనుకున్న వారసత్వ ఉద్యోగాలు మరో రూపంలో సాధించామని ఆయన తెలిపారు. వారసత్వ ఉద్యోగాల పునరుద్ధర చేసి దాదాపుగా 15వేల మంది యువకులకు కొత్త ఉద్యోగావకాశాలు బిఆర్ఎస్ పార్టీ, టిబిజికెఎస్ సంఘం సాధించిందని సిఎం వివరించారు. సింగరేణి కార్మికులు ఇతర అలవెన్సులపై వస్తున్న ఆదాయం పన్ను మినహాయింపు చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ మేరకు సిఎం మందమర్రి సభలో జరిగిన సభలో కూడా ఈ విషయం ప్రకటించారు. సింగరేణి కార్మికుల పక్షాన తాను ఉన్నానని తెలిపారు. అంతకు ముందు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు వివరించారు.

# రేవంత్ సమక్షంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం కాంగ్రెస్‌లో చేరిక



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అలంపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం

**హైదరాబాద్/ఇటిక్యాల, నవంబరు 24, ప్రభాత వార్త:** బిఆర్ఎస్ అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు.

సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ టిక్కెట్ల జాబితాలో ఆయన పేరు మొదట ఖరారు అయినప్పటికీ, చివరిక్షణంలో ఆయనకు బిఆర్ఎస్ అధిష్ఠానం బి ఫామ్ ఇవ్వలేదు. దీంతో ఆయన బిఆర్ఎస్‌కు దూరమయ్యారు. రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచిన ఆయన బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

### ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం: మల్లు రవి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లో అమలు చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధమైనారు. దేశానికి కాంగ్రెస్ స్వతంత్ర్యం తీసుకొచ్చింది. తెలంగాణ స్వప్నంసాకరంచేసింది సోనియా గాంధీ మాత్రమే అని ప్రజలు భావిస్తున్నారు.

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలకు మధ్య పోరు జరుగుతోందని ఆయన భాష్యం చెప్పారు. రానున్న ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

### కెసిఆర్ పెద్దదొంగ, కెటిఆర్ చిన్నదొంగ : ఎఐసిసి మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్

తండ్రీకొడుకులలో కెసిఆర్ పెద్ద దొంగ, కెటిఆర్ చిన్నదొంగ అని వీరిని ఎవ్వరు కాపాడలేరని ఏఐసిసి మీడియా ఇన్‌చార్జి అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ను ప్రశాంత్ కిషోర్ కాదు దేవుడు వచ్చి కూడా కాపాడలేరు. తెలంగాణలో రానున్న ఎన్నికలల్లో బిఆర్ఎస్ కు ఓటమి తప్పదని ప్రశాంత్ కిషోర్ తెలిపాడని ఆయన చెప్పారు. తెలంగాణ మేధావులు సచివాలయంకు రానిముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపాలని చూస్తున్నారని ఆయన తెలిపారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పిస్తాం దళిత బంధు పేరుతో కెసిఆర్ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన అన్నారు.

## హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను అభ్యర్థులకు తెలపండి

### ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తుల చేసుకున్న వారి వివరాలు నియోజకవర్గంలో పోటీలో వుండే అభ్యర్థులకు సమాచారం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ కోరారు. హోమ్ ఓటింగ్‌లో ఓటు వేసేప్పుడు వీడియో చిత్రీకరణ చేయాలని కోరారు. ఓటు వేయకపోతే మీ పెన్షన్ ఆగి పోతుందని అధికార పార్టీ నేతలు వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 80సంవత్సరాలకు పైబడిన వృద్ధులు,వికలాంగులు ఓటు వేయడం కోసం మీ దగ్గరకు వస్తున్నామని ముందుగా సమాచారం ఇవ్వాలని కోరారు. హోమ్ ఓటుపై కాంగ్రెస్ నేతలకు సమాచారం ఇవ్వడంలేదు. నాలుగు రోజుల్లో ప్రచారం ముగుస్తుంది ఓటర్ స్లిప్‌లు ఇంకా పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదు. బిఎల్‌వోలు 26 సాయంత్రం కూడా పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ స్లిప్‌లు అందుబాటులో వుంచాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన ఎన్నికల సంఘానికి శుక్రవారం విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఆడిట్ వారోత్సవాలు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ విభాగం ఆధ్వర్యంలో ఆడిట్ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆడిట్ అండ్ అకౌంట్(ఎజి) కార్యాలయంలో వారోత్సవాల చివరి రోజు శుక్రవారం నాడు ముగిశాయి. అద్భుతమైన సంగీత ప్రదర్శనతో ముగింపు వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కమర్షియల్ ఆడిట్ విభాగం డైరక్టర్ జనరల్ ఎంఎస్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ జెఎస్ కరాపే, (ఖాతాలు, హక్కులు), ప్రిన్సిపల్ డైరక్టర్ ఆఫ్ ఆడిట్ (సెంట్రల్) అనింద్యదాస్ గుప్తా, ప్రిన్సిపల్ డైరక్టర్ ఆఫ్ ఆడిట్ (దక్షిణ మధ్య రైల్వే) సుహాసిని గోత్మారేతో పాటు ఎం నాగేశ్వర్‌రెడ్డి, ప్రియాంక ఎల్ నాయక్




తదితర అధికారులు పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ప్రియాంక ఎల్ నాయక్ అతిధిలు, ఇతర అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత విభాగం హెచ్‌ఓడీలు పలువురు ప్రసంగించారు. ఆడిటింగ్, అకౌంటింగ్ గురించి సాధారణ ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించేందుకు ఈ వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆడిట్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అవార్డులు, బహుమతులు ప్రదానం చేశారు.

# కాంగ్రెస్ నుంచి ఆదిలాబాద్ నేతల బహిష్కరణ: చిన్నారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి స్వతం త్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న సంజీవరెడ్డిని, ఆది లాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్, జిల్లా పార్టీ నేతలు భార్గవ్ దేశ్‌పాండే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాతలను కాం గ్రెస్ నుంచి బహిష్కరించారు. ఈమేరకు శుక్ర వారం పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ప్రకటన చేశారు. బహిష్కరించిన అభ్యర్థి, జిల్లా కాంగ్రెస్ నేతలకు పార్టీ శ్రేణులు ఎవ్వరూ సహక రించకూడదని సూచిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు వద్ద 170 కిలోల గంజాయి స్వాధీనం

**శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు టోల్‌గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగ రెండు కార్లలో 170 కిలోల గంజాయిని తరలిస్తుండగ పట్టుకున్నట్లు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డులో గంజాయిని వాహనాల్లో కొందరు తరలిస్తున్నట్లు సమాచారం అందటంతో శామీర్‌పేట ఓఆర్ఆర్ టోల్‌గేట్ వద్ద రెండు కార్లను తనిఖీలు చేయగ గంజాయి పట్టుపబడినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఓఆర్ఆర్ రూట్‌లో రెండు కార్లలో గంజాయిని తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో పోలీసులు నిఘా పెట్టి పట్టుకోవటం జరిగిందన్నారు. బెలోనా కారులో, మారుతి స్విఫ్ట్‌కారులో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు. ఓఆర్ఆర్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగ ఉదయం 6గంటల సమయంలో ఒక బ్లూకలర్ మారుతి సుజికి , బెలోనా కారులో రెడ్‌కలర్ మారుత సుజికిలో వాటిలో తనిఖీలు చేయగ మొదటి కారులో ముగ్గురు ఎండి అయూబ్ షేక్ ముస్సా, సద్దాం హనీఫ్‌ఖాన్, సోహెల్ అహ్మద్ ఇస్తియాక్ మహారాష్ట్రకుచెందిన వారు అని, మరో కారులో సయ్యద్ రహీమ్ హైదరాబాద్ కార్లను తనిఖీ చేయగ ఓ కారులో 70ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్లు, సుమారు 140కిలోలు ఉంటుందని, మరో కారులో తనిఖీ చేయగ 15ప్యాకెట్లు ఉన్నట్లు సుమారు 30కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆ రెండు కార్లలో సుమా రు 170కిలోల గంజాయిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకు న్నట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమానితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకున్న ఎస్ఐ, హోంగార్డు పట్టివేత

## మహిళ మిస్సింగ్ కేసు

## ఆసిఫాబాద్ జిల్లాలో ఎసిబి దాడులు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** మహిళ మిస్సింగ్ కేసులో అనుమానితుడుగా వున్న వ్యక్తిని ఎఫ్ఐఆర్‌లో నిందితుడుగా చేర్చకుండా వుండేందుకు 20 వేల రూపాయల లంచం తీసుకున్న ఎస్ఐతో పాటు అతని సహాయకుడుగా వున్న హోంగార్డును ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కుమురం భీం ఆసిఫా బాద్ జిల్లా చింతలమానెపల్లి పోలీసు స్టేషన్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. ఎసిబి డిజి రవి గుప్తా దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వె ల్లడించారు. చింతలమానెపల్లిలోని దిమ్డా గ్రామంలో కొన్ని రోజుల క్రితం ఓ మహిళ కనిపించకుండా పోయింది. దీనిపై చింతలమానెపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు న మోదు కాగా ఈ కేసును ఎస్ఐ వెంకటేషం విచారిస్తున్నారు. ఈ కేసులో దిమ్డా గ్రామానికి చెందిన డోకె ప్రకాష్ అనుమానితుడుగా వున్నాడు. ఈ క్రమంలో ఎస్ఐ వెం కటేషం, ప్రకాష్‌ను పలుమార్లు విచారించి అతని సెల్‌ఫోన్‌ను కూడా జప్తు చేశారు. అయితే మహిళ కనిపించకుండా పోయిన ఉదంతంలో తన ప్రమేయం లేదని ప్రకాష్, ఎస్ఐ వెంకటేషంకు చెప్పినా అతను వినిపించుకోలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో నీపేరు లేకుండా వుండాలంటే 20 వేల రూపాయల లంచం ఇవ్వాలని, లేకుంటే జైలుకు వెళ్లాల్సి వుంటుందని ఎస్ఐ వెంకటేషం హెచ్చరించాడు. దీంతో ఈ విషయాన్నిబాధితుడు ప్రకాష్ నేరుగా జిల్లా ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. వారి సూచనల మేరకు శుక్రవారం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో ప్రకాష్ 20 వేల రూపాయల లంచం సొమ్మును తీసుకుని పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ వెంకటేషంను కలువగా బయట తన సహాయకుడు హోంగార్డు అయిన జనార్దన్ వున్నాడని, అతనికి ఇవ్వాలని చెప్పాడు. ఎస్ఐ వెంకటేషం సూచనల మేరకు బాధితుడు ప్రకాష్ 20 వేల రూపాయల లంచం సొమ్మును స్టేషన్ బయట వున్న హోంగార్డు జనార్దన్‌కు ఇవ్వగా అతను ఈ నగదును జేబులో వేసుకున్నాడు. దీనిని కొంతదూరం నుంచి గమని స్తున్న ఎసిబి అధికారుల బృందం రెప్పపాటులో హోంగార్డు జనార్ధన్‌ను పట్టుకుని లంచం సొమ్ము 20 వేల రూపాయలను జప్తు చేసుకుని, అతన్ని విచా రించగా ఎస్ఐ వెంకటేషం ఆదేశాల మేరకే తాను డబ్బులు తీసుకున్నానని చెప్పాడు. దీని తరువాత వెంటనే స్టేషన్‌లో వున్న ఎస్ఐ వెంకటేషంను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. దీని తరువాత ఎస్ఐ వెంకటేషం, హోంగార్డు జనార్ధన్‌పై కేసు నమోదు చేసి కరీంనగర్ జిల్లా ఎసిబి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలిం చారు. కాగా సర్కారు కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే 1064 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎసిబి డిజి రవిగుప్తా కోరారు.

# 'బబుల్‌గమ్' అందరినీ అలరిస్తుంది: మెగాస్టార్

రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల తొలి చిత్రం బబుల్‌గమ్ ..ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను సొంతం చేసుకుంది..తాజాగా ఈచిత్రానికి సంబంధించిన సెకండ్ సింగిల్, పవర్‌ఫుల్ సెల్ఫ్ రెస్పెక్ట్ ఆంథమ్ ' ఇజ్జత్ ..' సాంగ్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. సుమ, రాజీవ్ కనకాల సుపుత్రుడు రోషన్‌నటించిన తొలి సినిమా బబుల్‌గమ్ రెండో సింగిల్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ పాట యూత్‌ను



రాక్ చేస్తుందన్న నమ్మకం ఉందన్నారు. అంత హుషారుగా ఈ పాట ఉందన్నారు.. ట్రైలర్‌ను చూశానని, చాలా బాగుందన్నారు.. యూత్‌ను ఆకట్టుకునే కొత్తకథాంశంతో ఈచిత్రాన్ని ప్రజెంట్ చేసిన దర్శకుడు రవికాంత్‌ను అభినందిస్తున్నానని అన్నారు. శ్రీచరణ్ మంచి సంగీతం ఇచ్చారన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది... ఈచిత్రం డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ తెలిపారు.

# 'యానిమల్' ట్రైలర్ రిలీజ్

రణ్‌బీర్‌కపూర్ హీరోగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న చిత్రం యానిమల్.. వైల్డ్ యాక్షన్ సాగా యానిమల్ బ్లడీ టీజర్.. అద్భుతమైన సౌండ్ ట్రాక్‌తో సంచలనం సృష్టించింది.. శుక్రవారం యానిమల్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రణబీర్ కపూర్ తన తండ్రి పాత్ర పోషించిన అనీల్‌కపూర్‌తో తనుచిన్నపిల్లాడిగా ఉన్నపుడు జరిగిన ఓ సంఘటన చెబుతూ ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. ఈ సన్నివేశం తండ్రి కొడుకుల మధ్య కాంప్లెక్స్ రిలేషన్‌కు డ్రమటిక్ అండర్ బోన్‌గా



సెట్ చేస్తుంది.. రణ్‌బీర్‌కపూర్ తన నటన విశ్వరూపం ప్రదర్శించారు.. తన పాత్ర ఆర్క్‌మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. యువకుడు, భర్త , ప్రతీకారం తీర్చుకునే కొడుకు చాలా కోణాలు ఉన్న పాత్రలో రణ్‌బీర్ బ్రిలియంట్‌గా నటించారు. రష్మిక మందన్న రణ్‌బీర్ భార్యగా తన పాత్రలో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈచిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ 5భాషల్లో విడుదలకానుంది. భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ టి-సిరీస్, ప్రణయ్‌రెడ్డి వంగా, భద్రకాళి పిక్చర్స్ నిర్మించాయి.

# 'విక్రమ్ రాథోడ్' రిలీజ్ డేట్



విజయ్ ఆంటోనీ రీసెంట్‌గా బిచ్చగాడు, బిచ్చగాడు2 సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకునానరు.. అదే జోష్‌లో ఇపుడు మరో డిఫరెంట్ కాన్సెప్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు... తెలుగు, తమిళ భాషల్లో విక్రమ్ రాథోడ్ తెరకెక్కింది.. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అపోలో ప్రొడక్షన్స్ , ఎస్ఎన్ఎస్ మూవీస్ సంయుక్త సమర్పణలో తెరకెక్కింది.. బాబు యోగీశ్వరన్ దర్శకత్వం వహించారు. రావూరి వెంకటస్వామి, ఎస్. కౌసల్య రాణి నిర్మాతలు.. ఇళయరాజా సంగీతం అందించారు.. ఈసినిమా తెలుగులోఓ శివ గంగా ఎంటర్‌ప్రైజెస్ (కె.బాబూ రావు), పిఎస్ఆర్ ఫిల్మ్ (జీపిఎస్ రెడ్డి) బ్యానర్లపై డిసెంబర్ 1న భారీఎత్తు విడుదల కానుంది.. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తున్నారు. సురేష్‌గోపీ, రమ్య నంబిశన్, సోనుసూదన, సంగీత నటిస్తున్నారు.




# 'ఉషా పరిణయం' షూటింగ్ ప్రారంభం



ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం పేరుతో రూపొందనున్న ఈ లవ్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రారంభోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. పూజా కార్య క్రమాల అనంతరం హీరో, హీరోయిన్లపై సన్నివేశాల చిత్రీకరణతో రెగ్యులర్ షూటింగ్‌ను స్టార్ట్‌చేశారు.. విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా, తాన్వీ ఆకాంక్ష హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది.. వెన్నెల కిశోర్, శివాజీ రాజా , ఆమని, సుధ, ఆనంద్ చక్రపాణి, రజిత, బాలకృష్ణ, సూర్య, మధువాణి తదితరులు ఇతర పాత్రల్లో నటించనున్నారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు.

# 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' నినాదం...

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది 'ఉక్కు సత్యాగ్రహం'.. ఈచిత్రం ట్రైలర్, సాంగ్స్‌ను గద్దర్ కుమార్తె వెన్నెల విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు.. నాన్నగారు ప్రజల కోసం ఎంతో పాటుపడేవారన్నారు. ఆయన రాసిన పాటలు, గేయాలు అన్ని ప్రజల కోసం, ప్రజా సమస్యల మీదనే ఉండేదన్నారు. కరోనా సమయంలో కూడ తెలుగు రాష్ట్రాలో తిరిగి తన వంతు సేవ చేశారన్నారు.. ప్రజా సమస్యలపై పోరాడే చిత్రాల్లో



ఆయన నటించారని ఈసినిమాలో పాటలు రాయటంతోపాటు నటించినట్టు తెలిపారు. కార్యక్రమంలో బస్‌కండక్టర్, గాయని ఝాన్సీ, దర్శకుడు త్రినాధరావు నక్కిన, విశాపట్నం (చోడవరం) ఎమ్మెల్యే ధర్మశ్రీ, దర్శకుడు సత్యారెడ్డి తదితరులు మాట్లాడారు.

# ఒకే స్టూడియోలో ఇండియన్ 2, తలైవర్ 170 షూటింగ్

లెజెండరీ యాక్టర్స్ సూపర్‌స్టార్ రజనీకాంత్, యూనివర్సల్ స్టార్ హీరో కమల్‌హాసన్.. ఇండియన్ మూవీ ఇండస్ట్రీలో వీరికున్న ఫాలో యింగ్ తెలియంది కాదు.. కెరీర్ ప్రారంభం నుంచి ఇద్దరూ కలిసి ఇండస్ట్రీలోకి పలు చిత్రాల్లో నటిం చారు.. ప్రస్తుతం వీరిద్దరూ ఒకే స్టూడియోలో తమ సినిమాలకు సంబంధించిన షూటింగ్స్‌లో పాల్గొ న్నారు. ఒకే స్టూడియోలో ఉన్నామని తెలుసుకున్నవారు ఒకరినొకరు కలుసు కుని ఆప్యాయంగా గతస్మృతులను తలచు కున్నారు. ఒకే స్టూడియోలో వీర్దిద్దరూ కలుసుకోవటం జరిగి 21 సంవత్సరాలు అయ్యింది. శంకర్ దర్శకత్వంలో



లైకా ప్రొడక్షన్స్ ఇండి యన్2 చిత్రీకరణ చెన్నైలోని ప్రసాద్ స్టూడియో ఎరినాలో జరుగుతోంది. దీనికి సమీపంలో సూపర్‌స్టార్ రజనీ కాంత్ హీరోగా జ్ఞానవేల్ దర్శకత్వం లో టిజె లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న మరో భారీ బడ్జెట్ చిత్రం తలైవర్ 170 షూటింగ్ జరుగుతోంది. దీంతో అగ్రహీరోలిద్దరూ కలుసుకునే అవకాశం లభించింది.

# 'డబుల్ ఇస్మార్ట్'లో మణిశర్మ ఆన్‌బోర్డ్

పూరి జగన్నాథ్ , మెలొడీ బ్రహ్మ మణిశర్మలది బ్లాక్‌బస్టర్ కాంబినేషన్.. పోకిరి, చిరుత, ఇస్మార్ట్ శంకర్ చిత్రాలు చార్ట్‌బస్టర్ ఆడియో, బాక్సాఫీసు హిట్స్‌గా నిలిచాయి.. ఉస్తాద్‌రామ్ పోతినేనితో దర్శకుడు పూరిజగన్నాధ్ చేస్తున్న తాజా చిత్రం డబుల్ ఇస్మార్ట్.. కోసం ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ మరోసారి కలిసి పనిచేస్తోంది... ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా ముంబైలో జరుగు



తోంది. బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ ఈచిత్రంలో ఇంపార్టెంట్ లెన్తీరోల్‌లో నటిస్తున్నారు. ఇందులో ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరిజగన్నాధ్, చార్మికౌర్ నిర్మిస్తున్నారు. వచ్చేఏడాది మార్చి 8న శివరాత్రికి తెలుగు, తమిల,కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఫుల్‌లెంగ్త్ కామెడీతో 'ప్లాంట్ మ్యాన్'

హారర్ మూవీస్‌తో ఆడియెన్స్‌ను థ్రిల్ చేసిన డైరెక్టర్ పన్నా రాయల్. ఇపుడు నిర్మాతగా మారి డిఎం యూనివర్సిటీ స్టూడియోస్ పతాకంపై ప్లాంట్ మ్యాన్ అనే విభిన్న చిత్రాన్ని ప్రేక్షకులకు అందిస్తున్నారు.ఫస్ట్‌లుక్, లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. ఫుల్‌లెంగ్త్‌కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. డిసెంబర్‌లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను



ఘనంగా నిర్వహించారు.. డైరెక్టర్ పన్నా రాయల్ కొత్త సంస్థను ప్రారంభించి కొత్తవారిని ప్రోత్సహించాలని, వారికి అవకాశాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు తన డైరెక్షన్‌లో హారర్ బేస్డ్ మూవీస్ వచ్చాయన్నారు. నిర్మాతగా చేస్తుననన ఈచిత్రాన్ని కామెడీబ్యాక్‌డ్రాప్‌లో చేస్తున్నట్టు తెలిపారు. కుటుంబ సమేతంగా అందరూచూడదగ్గ మూవీ అన్నారు.



# 'కలశ' టీజర్

చంద్రజ ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై బిగ్‌బాస్ ఫేం భానుశ్రీ, సోనాక్షివర్మ, అనురాగ్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం 'కలశ'.. కొండ రాంబాబు దర్శకత్వంలో రూపొందింది.. ఈచిత్రాన్ని డాక్టర్ రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు.. షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈసందర్భంగా టీజర్ ఆవిష్కరణ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. బీమ్లానాయక్ మూవీ డైరెక్టర్ సాగర్ చంద్ర టీజ్‌ను విడుదలచేశారు. బ్యానర్ లోగోనున విఎన్ ఆదిత్య లాంచ్ చేశారు. టైటిల్‌లోగోను యాట సత్యనారాయణ, మోషన్ పోస్టర్‌ను వీరశంకర్ లాంచ్ చేశారు.

# వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు 'జోరుగా హుషారుగా'

బేబి చిత్రంలో నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న హీరో విరాజ్ అశ్విన్.. ఇపుడు హీరోగా చేస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా.. పూజిత పొన్నాడ హీరోయిన్‌గా నటించింది.. అను ప్రసాద్ దర్శకుడు, శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్‌పి పతాకంపై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ అండ్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.. ఇందుకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. నిర్మాత మాట్లాడుతూ, యూత్‌ఫుల్ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గాఉంటుందన్నారు. అందరినీ ఆకట్టుకునే వినోదం ఉంటుందన్నారు. చూసినవారందరూ ఓ మంచి సినిమా చూసేమనే ఫీలింగ్‌లో ఉంటారన్నారు. విరాజ్ అశ్విన్‌ను కొత్తగా చూస్తారన్నారు. ఆయన పాత్రలో మంచి ఎనర్జీ కూడ ఉంటుందన్నారు. కొత్తదనం ఆశించే ప్రేక్షకులు తప్పకుండా ఈచిత్రాన్ని ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నామన్నారు. సాయికుమార్, రోహిణి, మధునందన్, చమ్మక్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.



# పదో సీజన్‌కు సిద్ధమైన కబడ్డీ మెగా లీగ్




## డిసెంబరు 2 నుండి ఫిబ్రవరి 21వ వరకూ పోటీలు
## జనవరి 19 నుండి 24 వరకూ హైదరాబాద్ వేదిక
## షెడ్యూల్ విడుదల చేసిన భారత్ కబడ్డీ అసోసియేషన్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కబడ్డీ లీగ్ పదో సీజన్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ పదో సీజన్ డిసెంబరు 2వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. దాదాపు రెండున్నర నెలల పాటు ప్రేక్షకులను అలరించనున్న ఈ లీగ్ పోటీలు 2024 ఫిబ్రవరి 21న ముగియనుంది. ఈ సారి పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటికే 9 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ లీగ్ పోటీలు అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏకెఎఫ్ఐ) ఇప్పుడు పదో సీజన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ మెగా ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ద్వారా గ్లోబల్ లెవల్లో పాపులర్ ఆటగా పదో సీజన్‌కు సిద్ధమవుతోంది. పోటీలకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఖరారు చేసింది. డిసెంబరు 2 నుండి 7 వరకూ అహ్మదాబాద్‌లోను, 8 నుండి 13 వరకూ బెంగుళూరులోను, 15 నుండి 20 వరకూ పూనేలోను, 22 నుండి 27 వరకూ చెన్నైలోను, డిసెంబరు 29 నుండి 2024 జనవరి 3 వరకూ నోయిడాలోను, 5 నుండి 10 వరకూ ముంబైలోను, 12 నుండి 17 వరకూ జైపూర్‌లోను, 19 నుండి 24 వరకూ హైదరాబాద్‌లోను, 26 నుండి 31 వరకూ పాట్నాలోను, ఫిబ్రవరి 2 నుండి 7 వరకూ ఢిల్లీ వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. భారత్‌లో ఐపీఎల్, పీఎస్ఎల్ తర్వాత ఆ స్థాయిలో ఫాలోయింగ్ ఉన్న ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ పోటీల్లోనూ ఆటగాళ్లపై కోట్ల వర్షం కురుస్తోంది. అయితే ఈ సీజన్లో ప్రైజ్ మనీ ఎంత అనే వివరాలు ఆసక్తిని రేపుతున్నాయి. ఈ మెగా లీగ్ పోటీల్లో విజేతతో పాటు, మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన అన్ని జట్లకూ ప్రైజ్ మనీ ఇవ్వనుంది. ఆటగాళ్లతో పాటు, రిఫరీలకూ కూడా ప్రైజ్ మనీ ఉంటుందని భారత్ కబడ్డీ ఫెడరేషన్ తాజాగా వెల్లడించింది. ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ పద సీజన్‌లో మొత్తం ప్రైజ్ మనీ 8 కోట్ల రూపాయలుగా ఉంది. ఐదో సీజన్ నుండి ప్రతీ సీజన్‌లోనూ మొత్తం ప్రైజ్ మనీని భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఈ విధంగానే ప్రకటిస్తూ వస్తోంది. ఇందులో విన్నర్, రన్నరప్‌త పాటు, ఆరో స్థానం వరకూ నిలిచిన జట్లు, ఆటగాళ్లు, రిఫరీలకు ప్రైజ్ మనీని అందించనుంది. ఈ కబడ్డీ మెగా లీగ్ పోటీల్లో విజేతకు 3 కోట్ల రూపాయలు, రన్నరప్‌కు 1.8 కోట్ల రూపాయలు, మూడు, నాలుగు స్థానాలు వచ్చిన వాటికి ఒక్కొక్కరికి 90 లక్షల రూపాయలు, ఐదు, ఆరు స్థానాలకు సంబంధించి ఒక్కో జట్టుకు 45 లక్షల రూపాయలు చొప్పన ప్రైజ్ మనీ ఉంటుంది. ఈ విధంగా మొత్తం 8 కోట్ల రూపాయల ప్రైజ్ మనీలో 7.5 కోట్ల రూపాయలను టాప్ 6 జట్లకు పంచుతారు. ఇక మిగిలిన 50 లక్షల రూపాయలను వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఆటగాళ్లు, రిఫరీలకు అందచేస్తారు. ఇందులో భాగంగా మోస్ట్ వాల్యబుల్ ప్లేయర్‌కు 15 లక్షల రూపాయలు, బెస్ట్ రైడర్‌కు 10 లక్షల రూపాయలు, ఏస్ డిఫెండర్‌కు 10 లక్షల రూపాయలు, ఉత్తమ డెబ్యుటెండ్‌కు 8 లక్షల రూపాయలు, బెస్ట్ రిఫరీ మేల్, ఫిమేల్‌కు ఒక్కొక్కరికి 3.5 లక్షల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీని ఇవ్వాలని భారత్ కబడ్డీ ఫెడరేషన్ నిర్ణయించింది.



# డేవిస్ కప్‌లో వరల్డ్ నంబర్ 1గా జకోవిచ్
## నోరీపై నొవాక్ ఘన విజయం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక డేవిస్ కప్‌లో వరల్డ్ నెంబర్ 1గా నోవాక్ జకోవిచ్ జోరు కొనసాగిస్తున్నాడు. స్పెయిన్‌లో శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో బ్రిటన్‌కు చెందిన కామెరూన్ నోరీపై గెలుపొందాడు. ఏకపక్ష పోరులో జకోవిచ్ 6-4, 6-4తో నోరీని చిత్తు చేశాడు. సింగిల్స్‌లో ఈ స్టార్ ప్లేయర్‌కు ఇది వరుసగా 21వ విజయం కావడం విశేషం. దాంతో బ్రిటన్‌కు 2-0 ఆధిక్యంతో సెర్బియా జట్టు డేవిస్ కప్ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ మూడేండ్లలో ఆ జట్టుకు ఇది రెండో సెమీస్ కావడం గమనార్హం. మరో విషయం ఏమిటంటే జకోవిచ్‌కు ఈ టోర్నీలో ఇది 44వ విజయం. తద్వారా డేవిస కప్ చరిత్రలో విజయవంతమైన సెర్బియా ఆటగాడిగా జకోవిచ్ గుర్తింపు సాధించాడు. తదుపరి మ్యాచ్‌లో సెర్బియా, జన్నిక్ సిన్నర్ నేతృత్వంలోని ఇటలీతో తలపడనుంది.

దేశం తరపున ఆడటం ఎల్లప్పుడూ కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని ఈ సందర్భంగా జకోవిచ్ తెలిపాడు. సుదీర్ఘ టోర్నీలో తాము మంచి స్థితిలో ఉన్నామని, తర్వాత ఇటలీతో ఆడనున్నట్లు తెలిపాడు. ఇటలీ జట్టు బలమైనది అయినప్పటికీ తమ గెలుపు కోసం కోర్టులో సర్వశక్తులూ ఒడ్డుతామని మ్యాచ్ అనంతరం స్పష్టం చేశారు. కాగా మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై 2-1తో ఇటలీ గెలుపొందింది. ఈ వారంలోనే జరిగిన ఏటీపీ ఫైనల్స్‌లో జకోవిచ్, సిన్నర్ ఎదురుపడ్డారు. రెండు సెట్లలో ఆధిపత్యం చెలాయించిన జకోవిచ్ రికార్డు స్థాయిలో 7వ సారి ఛాంపియన్‌గా నిలిచాడు.

# చైనా మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్లోకి భారత్ స్టార్ షట్లర్ ప్రణయ్



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** భారత్ స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ చైనా మాస్టర్స్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. మెన్స్ సింగిల్ ప్రికార్వర్టర్స్‌లో ఎనిమిదో సీడ్ ప్రణయ్ 21-12, 21-18తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జొనాసెన్‌పై ఉత్కర భరితంగా సాగిన గేమ్‌లో విజయం సాధించాడు. 40 నిముషాల మ్యాచ్‌లో భారత్ ప్లేయర్ 6-1 లీడ్‌తో తొలి గేమ్‌ను మొదలు పెట్టాడు. కానీ వెంటనే తేరుకున్న జొనానెస్ క్రాస్ కోర్టు ర్యాలీలతో 8-6, 14-11తో ముందంజ వేశాడు. ఈ దశలో తన అనుభవాన్ని ఉపయోగించిన ప్రణయ్ లాంగ్ ర్యాలీస్‌తో తన ప్రత్యర్థిని నిలువరించి ఉత్కంఠ మధ్య గేమ్‌ను గెలిచాడు. రెండో గేమ్‌లో ఇద్దరూ 15-15, 18-18 స్కోరుతో సమంగా నిలిచారు. చివర్లో ప్రణయ్ సూపర్ స్మాష్‌లతో విన్నర్‌గా నిలిచాడు. క్వార్టర్స్‌లో ప్రణయ్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకాతో తలపడుతున్నాడు. మెన్స్ డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో టాప్‌సీడ్ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ షెట్టి 21-15, 21-16తో జపాన్‌కు చెందిన అకీర కోగా, తైచి సైటోపై గెలిచి క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు.

# హజారే ట్రోఫీలో హైదరాబాద్ బోణీ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజరే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు శుభారంభం చేసింది. జైపూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌కు సంబంధించి ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న హైదరాబాద్ విజయ్ హజారే ట్రోఫీలో బోణీ చేసింది. మణిపూర్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. మణిపూర్ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 5 వికెట్లు కోల్పోయి 29.5 ఓవర్లలోనే ఛేదించింది. టార్గెట్ ఛేజింగ్‌లో కెప్టెన్ రాహుల్ సింగ్ 70 పరుగులతోను, చందన్ సహానీ 41 పరుగులతో నిలకడగా ఆడటంతో తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో మణిపూర్‌పై గెలిచింది. టాస్ ఓడిన మణిపూర్ 50 ఓవర్లలో 203 పరుగులకు ఆల్ ఔట్ అయింది. మిటనన కిషంగ్ బామ్ 41 పరుగులు, బికాస్ సింగ్ 41 పరుగులు, ప్రియోజిత్ 38 పరుగులు, జాన్సన్ సింగ్ 35 పరుగులతో రాణించారు. రవితేజ 3 పరుగులు, రణ్‌రెడ్డి, తనయ్ త్యాగరాజన్ చెరో రెండు వికెట్ల తీశారు. తర్వాత హైదరాబాద్ 29.5 ఓవర్లతో 5 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసి విజయం సాధించింది. రోహిత్ నాయుడు 27 పరుగులు, రాహుల్ బుద్ధి 26 పరుగులు, రవితేజ 23 పరుగులతో నాటౌట్‌గా ఫర్యాలేదనిపించారు. కాగా మణిపూర్ బౌలర్లలో కిషాన్ సింఘా 3 వికెట్లతో రాణించగా, రేక్స్ రాజ్‌కుమార్‌న, బిశ్వర్జిత్ చెరో వికెట్ తీసుకున్నారు. మరోవైపు ఆంధ్ర జట్టు ఓటమితో టోర్నీని మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో ఆంధ్ర జట్టుపై హిమాచల్‌ప్రదేశ్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 47.3 ఓవర్లలో 206 పరుగులు చేసి ఆలౌట్ కాగా, హిమాచల్‌ప్రదేశ్ 43.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసి విజయం సాధించింది. కాగా వన్డే ప్రపంచ కప్‌తో పాటు, ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు పక్కనపెట్టిన సెలక్టర్లకు స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ తన ప్రదర్శనతో గట్టి సమాధానం ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీలో హర్యానా తరపున ఆడుతున్న చాహల్ ఉత్తరాఖండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే 6 వికెట్లతో దుమ్ము రేపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఉత్తరాఖండ్ చాహల్ స్పిన్ మాయలో చిక్కుకుని 47.4 ఓవర్లలోనే 207 పరుగులకే కుప్పకూలింది.

## అత్యధిక సిక్సర్లు చేసిన భారత్ వికెట్ కీపర్‌గా ఇషాన్ రికార్డు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** టీ20 ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ రికార్డు కెక్కాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య విశాఖ వేదికగా జరిగిన తొలి టీ20 సిరీస్‌లో భారత జట్టు చిచ్చరపిడుగు ఇషాన్ కిషన్ ప్రత్యర్థి జట్టు బౌలర్లను ఉతికారేస్తూ హాఫ్ సెంచరీలతో రాణించాడు. 208 పరుగుల ఛేదనలో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కేవలం 39 బంతుల్లోనే 5 సిక్సర్లతో 58 రన్స్ చేశాడు. దాంతో గతంలో రిషభ్ పంత్ పేరిట ఉన్న సిక్సర్ల రికార్డు బద్దలు కొట్టినట్లయింది. 2019లో పంత్ వెస్టండీస్‌పై 42 బంతుల్లోనే 4 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. ఇప్పుడు విశాఖలో ఇషాన్ 5 సిక్సర్లు కొట్టి పొట్టి ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత వికెట్ కీపర్‌గా గుర్తింపు సాధించాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున దంచికొట్టిన ఇషాన్ రెండేళ్ల క్రితం టీ20ల్లో అరగేట్రం చేశాడు. ఇప్పటి వరకూ 30 టీ20 మ్యాచ్‌ల్లో ఈ లెఫ్ట్ హ్యాండర్ 25.65 సగటుతో 744 పరుగులు కొట్టాడు. అందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# స్టాక్ మార్కెట్, రియాల్టీ..దీర్ఘకాలిక రాబడికి ఏది బెటర్!

**ముంబై, నవంబరు 24:** పెట్టుబడుల విషయంలో స్వల్పకాలంలో రాబడి ఇచ్చే వాటి కంటే దీర్ఘకాలిక పొదుపు మార్గాల్లో పెట్టుబడి పెడితే మంచి రాబడి వస్తుంది. కానీ దీర్ఘకాలంలో పెట్టుబడికి ఏ రంగం మంచిదో తెలియక చాలా మంది తికమక పడుతూ ఉంటారు. మార్కెట్ నిపుణులు మాత్రం దీర్ఘకాలిక రాబడి కోసం స్టాక్ మార్కెట్‌తో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడితో మంచి రాబడి పొందవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ రెండు రంగాల్లో ఏదీ మంచిదో తెలుసుకోవడానికి చాలా మంది నిపుణులను ఆశ్రయిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒకేసారి సొమ్ము కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా మార్కెట్‌లో భూమి సంబంధించిన వివరాలు తెలుసుకున్నాకే పెట్టుబడి పెట్టాలి. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో చాలా లాభాలు ఉంటాయి. రియల్ ఎస్టేట్‌లో పెట్టబడి అంటే ప్రత్యక్ష ఆస్తికి నమూనా. మన పెట్టుబడి ఎల్లప్పుడూ మనకు కనిపిస్తూనే ఉంటుంది. ప్రస్తుత రోజుల్లో ద్రవ్యోల్బణం అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఇలాంటి సందర్భంగా మార్కెట్లో భూముల ధరలు పెరుగుతాయి. తద్వారా పెట్టుబడిపై మంచి రాబడి వస్తుంది. మనం కొంటున్న భూమి మంచి ప్రైమ్ ఏరియాలో ఉంటే దారిలో స్థిర ఆదాయం వస్తుంది. ముఖ్యంగా భూమి అద్దెకివ్వడంతో పాటు అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి భాగస్వామ్య పద్ధతి డెవలప్ చేసుకుంటే మంచిరాబడి వస్తుంది. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి లిక్విడ్ క్యాష్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. మనకు ఏదైనా అవసరం వచ్చి డబ్బు అర్జెంట్‌గా కావాల్సి వస్తే నగదు రూపంలో డబ్బు అందుబాటులో ఉండదు. ఎందుకంటే మనం కొన్న భూమి వేరే వాళ్లకు అమ్మేదాకా డబ్బు చేతికి రాదు. అయితే ప్రైమ్ ఏరియాల్లో భూమిని కొంటే మంచి రాబడి వచ్చినా ప్రభుత్వం ఏదైనా రహదారి విస్తరణకు నామమాత్రపు ధరకు భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్ ప్రతి పెట్టుబడిదారుడికి అవకాశాలు ఉంటాయి. అయితే నష్టాల విషయంలో అవగాహనతో మాత్రమే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. స్టాక్ మార్కెట్‌లు అంటే లిక్విడ్ క్యాష్‌కు అనువైన పెట్టుబడి ఎంపిక. మనకు సొమ్ము అవసరమైనప్పుడు మన స్టాక్‌లను విక్రయించి నగదు పొందవచ్చు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడితో ఊహించని రీతిలో రాబడి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రియల్ ఎస్టేట్‌తో పోలిస్తే స్టాక్ మార్కెట్లో చాలా చిన్న మొత్తంతో పెట్టుబడి పెట్టవచ్చు.

## ఇన్వెస్టర్లకు సెబి చీఫ్ హెచ్చరిక!

**ముంబై, నవంబరు 24:** ఒకప్పుడు స్టాక్ మార్కెట్లు అనగానే కంపెనీలు, వాటి షేర్లలో పెట్టుబడిఅంటూ ప్రజలు అనుకునే వారు. కానీ ప్రస్తుతం లక్షాధికారి కావాలంటే ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ మార్గంగా అనేక మంది నయా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అయితే వాస్తవానికి ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ చేసేవారిలో దాదాపు 90 శాతం మంది నష్టాలను మూటకట్టుకుంటున్నట్లు వెల్లడైంది. దీంతో అనేక మంది రిటైల్ ఇన్వెస్టర్లు తమ డబ్బును కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఎందుకు వీటిలో పెట్టుబడి కోసం ఆత్రుత పడుతున్నారో తెలియడంలేదని, ఈ ధోరణిని చూసి తాను ఆశ్చర్యపోవటంతో పాటు అయోమయానికి లోనయ్యాయని మార్కెట్ రెగ్యులేటర్ సెబి చీఫ్ మాధబి పూరి బుచ్ అభిప్రాయపడ్డారు. దీర్ఘకాలికపెట్టుబడులు, రాబడులపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని మాధబి అభిప్రాయపడ్డారు. ఈ వ్యూహం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడులను పెట్టుబడిదారులు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఆసియాలోని పురాతన స్టాక్ మార్కెట్ బిఎస్ఇలో ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఎ) ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించిన సందర్భంగా బుచ్ ఈ కామెంట్స్ చేశారు. ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న 45.24లక్షల మంది ఇన్వెస్టర్లలో కేవలం 11శాతం మంది మాత్రమే లాభాలను పొందుతున్నట్లు ఇటీవలచేసిన పరిశోధన గణాంకాలు స్పష్టం చేశాయి. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారి సంఖ్య ఏకంగా 500 రెట్లు పెరిగినట్లు రీసెర్చ్ వెల్లడించింది. నష్టాల నుంచి తప్పించుకునేందుకు ప్రతి ఒక్కరూ దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాలవైపు మొగ్గుచూపాలని మాధబిబుచ్ అభ్యర్థించారు. ప్రధానంగా ఎఫ్అండ్ఒ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో మూడోవంతు మంది 20-30 యేళ్ల వయస్సు మధ్య వారేఉన్నారని వెల్లడైంది. ఒక వ్యాపారి అతని,ఆమె బ్రోకర్ అంతరాయాన్ని ఎదుర్కొన్న సందర్భంలో ఐఆర్ఆర్ఎని డౌన్‌లోడ్ చేసుకోవడానికి లింక్‌తోఎస్ఎంఎస్‌ను పొందుతారు. రెండుగంటల లోపు ఓపెన్ పొజిషన్‌లను స్క్వేర్-ఆఫ్ చేయగలరని బుచ్ వెల్లడించారు.




## ఎయిర్‌టెల్ నుంచి కొత్త ఐపిఒ

**ముంబై, నవంబరు 24:** దేశీయ టెలికం రంగంలో అతి పెద్ద కంపెనీల్లో ఒకటిగా ఎయిర్‌టెల్ ప్రస్తుతం కొనసాగుతోంది. జియోకు ఏ మాత్రం తగ్గకుండా తన సేవలను అందిస్తూ పోటీలో నిలిచిన ఏకైక కంపెనీగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో చాలా కాలం తర్వాత కంపెనీ నుంచి ఒక ఐపిఒ మార్కెట్లోకి రాబోతోందని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. కంపెనీ సబ్సిడరీ అయిన భారతీ హెక్సాకామ్ ఐపిఒను తీసుకు రావాలని ఎయిర్‌టెల్ యోచిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీని ప్రకారం కంపెనీ దాదాపు రూ.20వేల కోట్ల విలువైన ఐపిఒను ఫ్లోట్ చేసేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని, దీని కోసం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను నియమించుకున్నట్లు తెలుస్తోంది.




వాస్తవానికి భారతీ హెక్సాకామ్ సంస్థను ఏప్రిల్ 20, 1995న స్థాపించడం జరిగింది. ఇందులో ఎయిర్‌టెల్ మెజారిటీ వాటాలను కలిగి ఉండగా, దాదాపు 30శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలిగి ఉంది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్ సర్కిల్‌లో టెలికమ్యూనికేషన్ వ్యాపారాన్ని కలిగి ఉంది. రాజస్థాన్, ఈశాన్య ప్రాంతాలలో అతిపెద్ద మొబైల్ టెలిఫోనీ సేవల ప్రొవైడర్‌గా, రాజస్థాన్‌లో ఫిక్స్‌డ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్ సేవలను కూడా అందిస్తోంది. భారతీ హెక్సాకామ్ మార్చి 2024 నాటికి అన్ని పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని కొన్ని ప్రదేశాలను 5జి సేవలతో కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎయిర్‌టెల్ 5జి ప్లస్ 4జి కంటే 30 రెట్లు వేగవంతమైన డౌన్‌లోడ్ స్పీడ్‌ని అందిస్తోందని కంపెనీ దాని వార్షిక నివేదికలో పేర్కొంది. 5జి హ్యాండ్‌సెట్ పర్యావరణ వ్యవస్థ సరసమైన ధరల వద్ద వినియోగదారులకు మరిన్ని ఆప్షన్లతో క్రమంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొంది.

# పెట్రోల్ బంకుల్లో తస్మాత్ జాగ్రత్త!

**వాణిజ్యం**

**ముంబై, నవంబరు 24:** ఇటీవల కాలంలో అందరూ కారును కలిగి ఉండేందుకు ఇష్టపడుతున్నారు. కరోనా అనంతర పరిణామాల్లో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ వినియోగించడానికి పెద్దగా ఇష్టపడడం లేదు. కుటుంబంతో కలిసి సొంత వాహనం కలిగి ఉండేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే కారును కలిగి ఉండడమే కాదు, దాని మెయింటెనెన్స్‌కు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే కారును కలిగి ఉన్న వారు ఇస్తారు కూడా. అయితే ఒక్క విషయంలో కాస్త నిర్లిప్తంగా ఉంటారు. అదెప్పుడూ అంటే కారులో పెట్రోల్ లేదా డీజిల్ కొట్టించుకునేటప్పుడు. ఆ సమయంలోనే ఎక్కువ మోసపోయేందుకు ఆస్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు. మీ కారులో పెట్రోల్, డీజిల్‌ను నింపడం చాలా సులభమైన పనిలా అనిపించవచ్చు. అయితే బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా లేకపోతే నష్టపోయే అవకాశాలుంటాయి. ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొడుతున్నట్లు చూపిస్తూ తక్కువ లీటర్లు కొట్టి మోసం చేస్తూ ఉంటా రు. అందుకే ఆ సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఆదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల విభాగం ఓ ట్వీట్ ద్వారా తెలియచేసింది. ఆ ట్వీట్‌లో 'వినియోగదారులారా గమనించండి! పెట్రోల్, డీజిల్‌ను నింపే ముందు ఈ పాయింట్‌లను గుర్తించుకోండి. డిస్పెన్సింగ్ మెషీన్ ధృవీకరణ సర్టిఫికెట్ కనిపించాలి. మీటర్ రీడింగ్ 0.00 ఉండాలి. కస్టమర్‌లు వారు ఎంచుకుంటే డెలివరీ చేయబడిన పరిమాణాన్ని ధృవీకరించడానికి గ్యాస్ పంపు వద్ద ఐదు లీటర్ స్కేల్‌ని ఉపయోగించవచ్చు' అని పేర్కొంది. కస్టమర్లకు ఏవైనా సందేహాలు ఉంటే నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915 లేదా లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వినియోగదారుల వ్యవహారాల శాఖ వివరించింది. పెట్రోల్ సాంద్రతలో ఏదైనా వ్యత్యాసం ఉండే, మీరు చాలా డబ్బును కోల్పోవచ్చు. సాంద్రత నేరుగా పెట్రోల్ లేదా డీజిల్ స్వచ్ఛతకు సంబంధించినది కావడం విశేషం. ఇంకా కొన్ని సార్లు ఎంబెడెడ్ చిప్ పంప్‌లోనే చొప్పించబడినందున గ్యాస్ పంపుల నిర్వాహకులు లేదా ప్రాథమిక యజమానులచే స్పష్టమైన మోసం ఉంది. మీటర్ పూర్తి మొత్తాన్ని చూపడంతో, ఈ చిప్ ప్రతిసారీ 3శాతం తక్కువ ఆయిల్‌ను అందిస్తుంది. ఈ విధంగా అంతా బాగానే ఉన్నట్లు అనిపించినా, మీరు రూ.1000 విలువైన పెట్రోల్‌ను అభ్యర్థించినప్పటికీ, మీకు రూ.970 విలువైన పెట్రోల్ మాత్రమే అందుతుంది. అందుకే వినియోగదారులు పెట్రోల్ బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా ఉండాలని లేకుంటే మోసపోతారని నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. బోర్డులో జీరో ఇండికేషన్ చూసుకోవడం, అవసరం అయితే కారు దిగి తనిఖీ చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.



# రిజర్వ్ బ్యాంకు 9 టన్నుల బంగారం కొనుగోలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** రిజర్వు బ్యాంకు సెప్టెంబర్ త్రైమాసికంలో తొమ్మిది టన్నుల బంగారాన్ని కొనుగోలుచేసినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు మొత్తంగా 337 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. దీంతో ఆయా దేశాల వద్ద బంగారం నిల్వలు గత త్రైమాసికంలో భారీగా పెరిగిపోయాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజిసి) ప్రకారం భారత్ వద్ద అధికారికంగా సెప్టెంబర్ చివరి నాటికి గోల్డ్ నిల్వలు 806.7 టన్నులకు చేరుకున్నాయి. ఈ యేడాది ఇప్పటి వరకు ఇండియా 19.3 టన్నులు కొనుగోలు చేసింది. 2017 నుంచి ఇప్పటి వరకు భారతీయ సెంట్రల్ బ్యాంకు మొత్తంగా 248.9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. భారత దేశం మొత్తం విదేశీ నిల్వలు 586.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటిలో కేవలం బంగారం విలువ మాత్రం 43.7 బిలియన్ డాలర్లుగా నిలిచింది. ఎంత కరెన్సీని కలిగి ఉండాలి, ఎంత మొత్తాన్ని కలిగి ఉండాలి అనే విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు అంతర్గత విధానాన్ని కలిగి ఉంటుందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ పేర్కొన్నారు. అమెరికా ట్రెజరీ దిగుబడులు, డాలర్ రేటు తగ్గినప్పుడు బంగారం వైవిధ్యభరితంగా పనిచేస్తుందని అన్నారు. ప్రధానంగా విదేశీ మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరతల కారణంగా రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలను తన వ్యూహాలకు అనుగుణంగా పెంచుకుంటోందని కూడా నిపుణులు వెల్లడించారు.




## గూగుల్ పే కస్టమర్లకు అలర్ట్

**ముంబై, నవంబరు 24:** డిజిటల్ చెల్లింపులు విస్తృతంగా దేశంలో విస్తరిస్తున్నందున దీనికి సంబంధించిన మోసాలు కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా యుపిఐ చెల్లింపులు ప్రజాధరణను పొందడం తెలిసిందే. ఈ క్రమంలో గూగుల్ పే దేశంలోని టాప్-5 డిజిటల్ చెల్లింపు యాప్స్‌లో ఒకటిగా కొనసాగుతోంది. అలాగే ప్రపంచంలో గూగుల్ చెల్లింపుల వ్యవస్థకు భారత్ అతిపెద్ద వ్యాపారాన్ని కలిగి ఉంది. ఈ క్రమంలో యూజర్ల భద్రత కోసం గూగుల్ ఉత్తమమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మోసాలను నివారించే సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించింది. దీనికోసం పరిశ్రమలోని ఇతర కంపెనీలతో కలిసి చురుకుగా పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో వినియోగదారులకు కొన్ని హెచ్చరికలు జారీచేసింది. గూగుల్ పే యాప్ వినియోగించడానికి అన్ని స్క్రీన్ షేరింగ్ యాప్‌లను మూసివేయాలని తెలిపింది. లావాదేవీ చేసినప్పుడు స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఎప్పుడూ ఉపయోగించవద్దని స్పష్టం చేసింది. స్క్రీన్ షేర్, ఎనీడెస్క్, టీమ్‌వివేర్ వంటి స్క్రీన్ షేరింగ్ యాప్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. వాస్తవానికి వీటిని ఏదైనా సమస్యను పరిష్కరించేందుకు రిమోట్ యాక్సిస్ ద్వారా ఉపయోగిస్తుంటారు. వీటి ద్వారా ఫోన్, టాబ్లెట్ లేదా కంప్యూటర్లలో దుర్వినియోగం జరగకుండా వినియోగదారులు చూసుకోవాలి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.

# కేంద్ర పథకాలు చిట్టచివరి వరకు చేర్చాడమే లక్ష్యం....

## కేంద్ర ఆర్థిక సంచాలకులు శోభిత్ గుప్తా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,నవంబర్24,ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రజల సర్వతోము ఖాభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షే మ,అభివృద్ధి పథకాల లబ్ధి చిట్టచి వరి మారుమూల లబ్ధిదారుల వరకు చేర్చాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రచార కార్యక్రమాన్ని కేంద్రం ప్రారంభిం చిందని కేంద్ర ఆర్థిక శాఖ సంచా లకులు శోభిత్ గుప్తా తెలిపారు. శుక్రవారం పేరూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల్ని,ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల్ని చేరుకుని అర్హులందరికీ ఆ పథకాలు అందేలా చూసేందుకు ముందుగా గిరిజన ప్రాంతాలలో ప్రచారాన్ని ప్రారంభించామని వచ్చే ఏడాది జనవరి 25 నాటికి దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాలను కవర్ చేస్తుందన్నారు. ప్రతి ప్రచార వాహనం రెండు గంటలపాటు గ్రామ పంచాయతీలో ఉండి, ప్రభుత్వ పథకాలకు దూరం గా ఉన్న అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి వాటిని అందేలా చూస్తుందన్నారు. దిగువ, మధ్య తరగతి జనాభాకు కేంద్ర పథకాల ప్రయోజనాలను పొందేలా చూడడ మే లక్ష్యంగా నిర్దేశించారన్నారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఈ ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతమని, త్రాగునీటి సమస్యలు ఉన్నాయని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మంజూరు చేస్తున్న నిధులు స్థానికంగా డెల్టా ప్రాంతం కావున రూ.1,80,000 గృహ నిర్మాణానికి సరిపోవడం లేదని,యూనిట్ కాస్ట్ ను ఐదు లక్షల వరకు పెంచాలని, త్రాగునీటి సమస్య పరిష్కారానికి ధవలేశ్వరం నుండి ప్రతిపాదించిన వాటర్ గేట్ పథకానికి కేంద్ర సహక రించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుతోపాటు గా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా కూడా అర్హులైన లబ్ధిదారు లకు మరింతగా ప్రయోజనం చేకూ ర్చేందుకు చర్యలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి కేశవర్ధన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వి కృష్ణకుమారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వి శివ శంకర్ ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు,వక్ఫ్బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, జడ్పీటిసి పందిరి శ్రీహరి సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్,ఉప సర్పంచ్ కే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# కోనసీమ తిరుమల వాడపల్లిలో వైభవంగాతెప్పోత్సవం.

### - ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు.



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కార్తీక శుద్ధ ద్వాదశి మహా పర్వదినం పురస్కరించుకుని గౌతమీ గోదావరి నదిలో అత్యంత వైభవంగాస్వామి వారి తెప్పోత్సవం నిర్వహించారు. ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు అర్చకుల పర్యవేక్షణలో స్వామివారిని పల్లకిపై ఊరేగిస్తూ గౌతమీ నది తీరానికి చేర్చారు. మేళ్ల తాళాలతో ఆలయ అర్చకులు ఆగమ శాస్త్రానుసారం పూజలు సేవలు నిర్వహించిన అనంతరం స్వామివారిని అలంకరించిన నెమలి వాహనంపై గౌతమీ గోదావరి నదిలో తెప్పోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, రొట్టె రాజేశ్వరి రాజబాబు, మన్యం సూర్యకుమారి భాను, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్యసాయి, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొని సహకరించారు.



# కన్నుల పండగగా సత్య దేవుని తెప్పోత్సవం విశేషంగా పాల్గొని భక్తులు

**అన్నవరం( శంకవరం) నవంబర్ 24 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యనారాయణ స్వామి వారి తెప్పోత్సవం కన్నుల పండగగా నిర్వహించారు పవిత్ర కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి పురస్కరించుకుని ఉదయం సాక్షి గణపతి ఆలయం నుండి సత్యజ్యోతిని ఊరేగింపుగా సత్యదేవుని ఆలయానికి తీసుకొచ్చారు సాయంత్రం స్వామి అమ్మవార్లను ప్రధానాలయం నుంచి మేళ తాళాల మధ్య ఘాట్ రోడ్డు గుండా పంపాసరోవరం వద్దకు తీసుకొచ్చారు. వివిధ రకాల సుగంధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ప్రత్యేక వేదికపై ఆశీలను గావించారు మరోపక్క క్షేత్రపాలకులైన సీతారాములు ను ఆసీనులు గావించారు అనంతరం వైదిక బృందం తులసీదాత్రి పూజను నిర్వహించారు తొలి ఏకాదశి పర్వదినాన పాల కడలిలో సైనించిన విష్ణుమూర్తి కార్తికే ఏకాదశి రోజున యోగ నిద్ర నుండి మేల్కొనడానికి ప్రతిగా విష్ణు స్వరూపుడైన సత్యదేవునికి ఈ వేడుక నిర్వహించడం ఆనవాయితీ అనిఆర్చక స్వాములు తెలిపారు. పూజ అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక తీర్చిదిద్దిన హంస వాహనంపై ఉంచి ముమ్మార్లు స్వామి అమ్మవార్లు నౌక విహారం గావించారు వాహనం చుట్టూ రెండు స్పీడ్ బోట్లను ఏర్పాటు చేశారు పంపానది తీరాన ప్రముఖులు నౌకాహారం వీక్షించేందుకు కానీ ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో ప్రతిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ చైర్మన్ ఐ.వి రోహిత్ కార్యనిర్వహణ అధికారి కే రామచంద్ర మోహన్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. సరోవరం వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ దీప కాంతులతో ప్రాంతమంతా వెలుగొందింది. దేవతామూర్తుల కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి స్వామి అమ్మవార్లు విహరించినంత సేపు భారీ బాణసంచా కాల్చారు అనంతరం కొండ దిగు ప్రాంతంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు దలే చిట్టిబాబు బద్రి నారాయణ కొత్తెం దత్తుడు తదితరులు పాల్గొన్నారు. పెద్దాపురం డిఎస్పి పర్యవేక్షణలో అన్నవరం పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.





# ఓటు ఒక వజ్రాయుధం..

## సద్వినియోగం చేసుకోవాలి

## ఓటు హక్కు ను తప్పనసరిగా వినియోగించు కొండి

## :కలెక్టర్ మాధవీలత



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా, బ్యూరో, ప్రభాతవార్త**

ఓటే వజ్రాయుధం ఆ వజ్రాయుధాన్ని వినియోగించు కొనేందుకు అర్హత గల ప్రతి ఓటరు ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టరు డా. కే. మాధవీలత పిలుపునిచ్చారు. శుక్రవారం రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం నగరపాలక సంస్థ పరిధిలో స్థానిక వై జంక్షన్ వద్ద స్పెషల్ సమ్మరీ " స్వీప్" – ఓటరు అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, ఎలెక్టోరల్ నమోదు అధికారి కె. దినేష్ కుమార్, సహాయ కలెక్టర్ సి . యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఓటరు నమోదు అవగాహన పై ఎల్ ఈడీ స్క్రీన్ తో గల వాహనాన్ని, ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా. కే. మాధవీలత మాట్లాడుతూ ఓటు లేని వ్యక్తులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటరుగా నమోదుకు కావడంతో పాటు రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాల్సి ఉందన్నారు. రాబోయే సాధారణ ఎన్నికలు సందర్భంగా విస్తృత స్థాయిలో స్పెషల్ సమ్మరీ కార్యక్రమం జరుగుతోందని ప్రతి ఒక్కరు తమ ఓటును ఉందో లేదో సరిచూసుకొని ఓటరుగా నమోదుకు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. 2024 జనవరి 1 నాటికి ఓటరుగా అర్హత కలిగి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు గా నమోదు కావాలని పిలుపు నిచ్చారు. బి ఎల్ ఓ లు కూడా వారి పరిధిలో ఉన్న ప్రతి ఒక్క అర్హత కలిగిన ఓటరును ఓటరుగా నమోదు చేయడం కోసం పని చేయాల్సి ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవ్వడం పారదర్శక విధానంలో రూపొందించిన ఓటరు జాబితా అని తెలియ చేశారు. పారదర్శకత తో కూడిన స్వచ్ఛ ఓటరు జాబితాను సిద్ధం చేసేందుకు స్పెషల్ సమ్మరీ కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఒకవేళ ఓటు లేకపోతే ఫారం 6 ద్వారా నమోదు కావాలని, ఓటరు జాబితా నుంచి పేరు తొలగింపు , మరణించిన వారి కొరకు ఫారం 7 ద్వారా, ఒక నియోజకవరం నుంచి వేరే నియోజవర్గం మార్పు, పాత చిరునామా నుంచి కొత్త చిరునామా, పేర్లు కు మార్పు కొరకు ఓటుర్ను ఫారం 8 ద్వారాను దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. పారదర్శకత తో కూడిన ఓటరు జాబితా ఏర్పాటు చేసుకుని స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కోవడం మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ముఖ్యమైన ఎనిమిది కూడళ్లలో " కియోస్కో " లని ఏర్పాటు చేశామని, ఓటు హక్కు లేని వారు, మార్పులు చేర్పులు కోసం ధరఖాస్తు చేసుకునే వారు, వారి ఓటు హక్కు ఉందో లేదో పరిశీలన చేసుకునే వారు ఈ కియోస్కో లను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంచి ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజా స్వామ్య వ్యవస్థ లో ఓటు వజ్రాయుధం అని, తప్పకుండా వినియోగించు కొవాలన్నారు. కలెక్టరు మాధవీలత ఓటరును చైతన్య పర్చడంతో పాటు వారిని భాగస్వామ్యులను చేసే విధంగా ద్విచక్రవాహనాలకు స్వీప్ కార్యాచరణ పై అవగాహన కల్పించే విధంగా రూపొందించిన కరపత్రాలను స్వయంగా వాహనాలకు అంటించారు.ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక సమ్మరీ కార్యక్రమం సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన ర్యాలీకి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా " రిజిష్టరు టు ఓటు" "మై ఓటు మై వాయిస్ వై రైట్" " రైట్ టు ఓటు ఏ ఫండమెంటల్ రైట్" అనే ప్లే కార్డుతో ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ .. స్వీప్ కార్యాచరణ లో భాగంగా రాజమండ్రి అర్బన్ ప్రాంతంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఓటరు నమోదు పై అవగాహన కల్పించే విధంగా ఎల్ఈడీ స్క్రీన్ వాహనాన్ని జిల్లా కలెక్టరు వారి చేతుల మీదుగా లాంచ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఓటు మన హక్కుతో పాటు ఓటు యొక్క విలువ ప్రతి ఒక్కరికీ తెలియ చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . జిల్లాలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండడం మాత్రమే కాదు ఓటు ను వేయాల్సి ఉందన్నారు. ఓటు లేని వారు తప్పనిసరిగా ఓటరు గా నమోదు కావాలన్నారు. ఈ మేరకు నగరంలోని పలు చోట్ల కియోస్కీ లను ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టరు సి.యస్వంత కుమార్ రెడ్డి, డిపివో జేవి సత్యనారాయణ, అదనపు కమిషనర్ పి ఎమ్ సత్య వేణి, జిల్లా అధికారులు, కాలేజీ, మునిసిపల్ స్కూల్ విద్యార్థులు, ఆర్ ఎం సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 165వ రోజుకు చేరిన

# మంత్రి గడప గడపకి కార్యక్రమం





**చాగల్లు,నవంబర్24,ప్రభాత వార్త**

తూర్పు గోదావరి జిల్లా,చాగల్లు మండలం చాగల్లు గ్రామం ఇందిరమ్మకాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వనిత నిర్వహించారు. శుక్రవారం 165వ రోజు కార్యక్రమంలో భాగంగా చాగల్లు సచివాలయం 4 పరిధిలో ఆమె పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగన్నరేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తానేటి వనితకు ప్రజలంతా ఘన స్వాగతాలు పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఇందిరమ్మ కాలనీలోని అంగన్ వాడీ కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆమె పరిశీలించారు. అక్కడ ఉన్న చిన్నారులు, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. చిన్నారులు, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్ద పథకం అమలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానన్ని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లోని జగనన్న ప్రభుత్వంలో మాత్రమే అమలు అవుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓట్లు కోసం రాజకీయం చేయట్లేదని.. పిల్లలకు బంగారు భవిష్యత్ ఇవ్వాలని పరిపాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక విద్యా సంస్కరణలకు శ్రీకారం చుడుతూ.. విద్యార్థులను గ్లోబల్ సిటిజెన్స్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జగనన్న అమ్మఒడి, విద్యాకానుక, ఇంగ్లీష్ మీడియం, కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను నాడు-నేడు ద్వారా తీర్చిదిద్దడం, గోరుముద్ద వంటి అనేక కార్యక్రమాలను కేవలం విద్యార్థుల కోసమే ప్రవేశ పెట్టారన్నారు. ఒకవేళ అర్హత ఉండి ఏ సంక్షేమ పథకం అయినా తమకు అందకపోతే.. తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళ్లి వారి కుటుంబానికి అందించిన లబ్ధిని వివరిస్తుంటే.. చాలా మంది మా కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ పథకాలు అందుతున్నాయని, జగనన్న పాలన గురించి చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అవుతారని ప్రజలు దీవిస్తున్నారని హెూంమంత్రి తానేటి వనిత ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..

**సత్యన్నారాయణ స్వామి సేవలో...**స్థానిక నెలుటూరు గ్రామంలో వేంచేసి ఉన్న సత్యనారాయణ స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు... ముందుగా ఆలయ కమిటీ వారు దేవాలయం మర్యాదలతో సాదరంగా ఆహ్వానించారు.. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ దేవాలయం ఎంతో ప్రశాంతంగా ఉందని, దేవాలయ నిర్మాణం కూడా ఎంతో అందంగా ఉన్నదని కొనియాడారు.. ఆ దేవుని దయవల్ల మళ్లీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మన జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కూడా దీవించాలని కోరారు.....

# కొబ్బరి డొక్క లోడు ట్రాక్టర్ బోల్తా..

**అంబాజీపేట, నవంబర్ 24, ప్రభాతవార్త..**

కొబ్బరి డొక్కతో వెళుతున్న ఓ ట్రాక్టర్ అదుపుతప్పి అంబాజీపేట శివారుజయంతినగర్ వద్ద శుక్రవారం బోల్తా కొట్టింది. ముక్కామల నుండి కొబ్బరి డొక్కతోఅంబాజీపేట వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులుతెలిపారు. ఈ ఘటనలో ఎవ్వరికి ఎటువంటి ప్రాణాపాయం జరగలేదన్నారు.



# బస్సు సర్వీస్ కనకాలపేట వరకు నడపండి

**యానం నవంబర్ 24, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం పిఆర్టిసి బస్సు ని కనకాలపేట వరకు నడపాలని కనకలపేట యూత్ సభ్యులు పరిపాలనాధికారి మునిస్వామికి వినతిపత్రం అందించారు.కనకాల పేట నుండి ప్రజలు ప్రభుత్వ ఆఫీసులకు, హాస్పిటల్ కి, కూలి పనులు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి కనకాలపేట వరకు బస్సు నడపాలని కోరుతున్నారు. పి ఆర్ టి సి బస్సు కనకాల పేట నుండి సావిత్రి నగర్ వరకు నడపవలసి ఉండగా కేవలం యానం సావిత్రి నగర్ మాత్రమే బస్సు నడుస్తుంది అన్నారు. పిఆర్టిసి బస్సు ని కనకాల పేట వరకు నడపాలని పుదుచ్చేరి ట్రాన్స్పోర్ట్ కమిషనర్కి, పరిపాలన అధికారి మునిస్వామికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కనకలపేట యూత్ ప్రెసిడెంట్ కోన ఆదినారాయణ, కర్నేడి ప్రసాద్, కోన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాలకు చేరాలి

## కేంద్ర సాంస్కృతిక శాఖ జాయింట్ సెక్రెటరీ ఉమా

**యానం నవంబర్ 24, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం కేంద్ర ప్రభుత్వ పథకాలు అట్టడుగువర్గాలకు సైతం చేరాలన్న ముఖ్య ఉద్దేశ్యంతోటే వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ జాయింట్ సెక్రటరీ ఉమా నందూరి పేర్కొన్నారు. స్థానిక పరిపాలనాధికారి ఛాంబర్లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రపై వివిధ శాఖలతో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి అధ్యక్షతన సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రప్రభుత్వ పథకాలు గూర్చి ప్రదర్శించే వాహనాలకు ఘనస్వాగతం పలికే విధంగా కార్యక్రమాలను మున్సిపల్ కమీషనర్ ఆద్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అరుళ్ ప్రకాశం, విద్యాశాఖాధికారి ప్రవీణ్, ఎస్పీ రఘునాయగం, డిడి రవిశంకర్ తదితరులు పాల్గోన్నారు.




# రక్తదాతల స్ఫూర్తి అభినందనీయం డీఎస్పీ అంబికా ప్రసాద్

**అమలాపురం నవంబర్ 24 ప్రభాతవార్త**

శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం డాక్టర్ యోగా గురువు ఆకుల శ్రీనివాస్ ప్రోత్సాహంతో రక్తదానం ఇవ్వడానికి స్టూడెంట్స్ ముందుకు రావడంతో శుక్రవారం అమలాపురం ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో తల సేమియా పేషెంట్లు కొరకు గర్భిణీ స్త్రీలు కొరకు రక్తహీనతతో బాధపడే వారికి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు గా డీఎస్పీ ఎం. అంబికా ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్, కెవివి ఎస్ ఎస్ మూర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ అంబికా ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానానికి దాతల స్ఫూర్తి అభినందనీయమన్నారు, రక్త దాతలను అభినందించారు.యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎప్పుడుఎవరికి బ్లడ్ అవసరమన్నా స్టూడెంట్, దాతలు సహకారంతో వేల మందికి రక్తదానం చేస్తూ ప్రాణాలు నిలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో రక్తదానం చేసిన దాతలు ఎన్ విన్నీ దొడ్డిపట్ల సాయి మణికంఠ కే ఎన్ ఎస్ రెడ్డి, ఏ ఎస్ ఎన్ ఎస్ వి ప్రసాద్ ఎల్ మనోజ్, కే ప్రవీణ్, కే ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ విజయ రాజు, ఎన్ వినయ్ కుమార్, పి సత్య ప్రకాష్, ఎం జానీ జస్వంత్, పి నరసింహారావు తదితరులు ఉన్నారు.



# మద్యం స్వాధీనం ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**యానం నవంబర్ 24, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం సావిత్రి నగర్ లో మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై శేరు నూకరాజు తెలిపారు. సావిత్రి నగర్ లో పేమ్మాడి నూకరత్నం, అరదాడి వీరేష్ దగ్గర నుండి 13 కేసుల బీర్ బాటిల్స్ 5 కేసులు లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసేమని తెలిపారు.




# మహాధర్నాని జయప్రదం చేయండి

**అమలాపురం,నవంబరు24,ప్రభాతవార్త.**

అమలాపురం యుటిఎఫ్ ఎంప్లాయిస్ హోమ్ వద్ద కేంద్ర కార్మిక సంఘాలు,రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేసం జరిగింది.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్ష వహించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కర్షక,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27,28 తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్ లో జరిగే మహాధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు.పోరాడి సాధించు కున్న హక్కుల కోసం కార్మికులు కర్షకులు,సంఘటితమై ఉద్య మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం,రాష్ట్ర నాయకులు కారెం వెంకటేశ్వర రావు, కె సత్తిబాబు,కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# కామాక్షిపీఠంలో కార్తీక దీప కాంతులు

**అమాలాపురం,నవంబర్24,ప్రభాతవార్త.**

కార్తీక మాసం కావడంతో అమలాపురం కామాక్షిపీఠం దీప కాంతులతో కళకళ లాడింది.శ్రీ కామాక్షి అమ్మవారి తపోమందిరం ఒక వారాన్ని మించి ఇంకొక వారం శుక్రవార వైభవం కార్తిక దీపాలతో మిన్నుముట్టుతోంది.అనేక ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించడంతో కామాక్షి పీఠం కాంతులు వెదజల్లుతోంది.శ్రీ కామాక్షి అమ్మవారి తపోమందిరం, శ్రీలలితా పరమేశ్వరి కొలువు దీరిన కామాక్షి పీఠం దర్శనానికి వచ్చిన భక్తులతో కిటకిట లాడాయి. భక్తులు బారులు తీరారు.కామాక్షి తపోవనంలోనూ, లలిత పరమేశ్వరి కొలువు వద్ద, కామాక్షి ప్రవచన మందిరంలోనూ, కామాక్షి ప్రేమమందిరం స్టడీ హాల్ లోనూ,శ్రీ కామాక్షి ఆధ్యాత్మిక గ్రంధాలయం రీడింగ్ రూమ్ లోనూ,కామాక్షి రూఫ్ గార్డెన్లో కూడా భక్తులు క్రిక్కిరిసి పోయి దీపాలు వెలిగించారు.సుమారు ఆరువేల మంది అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.పీఠాధిపతీ కామేశ మహర్షి ఆధ్వర్యంలో బాల బ్రహ్మచారి విఘనస రాఖీ ప్రేమ్ పీఠంలోని కామాక్షి రామ లింగేశ్వరులకు పంచ సూక్తముల తో పంచామృత అభిషేకాలు జరిపి పంచహారతులు ఇచ్చారు.పీఠ ప్రాంగణమంతా శివ నామాలతో అమ్మవారి నామాలతో మారు మ్రోగింది.విశేష పూజాభిషేకాలు నిర్వహించారు.కార్తీక మాసంలో ప్రతి శుక్రవారాలు కార్తీక దీపాలు వెలిగించి భక్తులు తమ భక్తి ప్రపత్తులు చాటుకుంటారని పీఠాధిపతి కామేశ మహర్షి అన్నారు.డిసెంబరు1,8,తేదీ శుక్రవారాలలో ఇదే శోభితంగా కామాక్షి పీఠం కళ కళ లాడుతుందని చెప్పారు



# స్వాములకు అన్నదానం.

**జగ్గంపేట నవంబర్ 24 ప్రభాతవార్త :**


మండలంలోని జె.కొత్తూరు శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానం అడపా కృష్ణ దంపతులు, బద్ది కృష్ణ దంపతులు సహకారంతో నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ మడగల పెద్దకాపు, తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సంక్షేమమే విజయ కేతనం ఎగురవేస్తోంది

**యు.కొత్తపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమమే రానున్న ఎన్నికలలో వైయస్సార్ సిపి మరలా విజయకేతం ఎగరవేస్తుందని వైస్ ఎంపీపీ చెట్టు బత్తిని సురేష్ కుమార్ మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్ లు అన్నారు. మండలంలోని కొమరగిరి సచివాలయం-1 వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ది బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల అభివృద్దే ధ్యేయంగా సీఎం పరిపాలన సాగిస్తున్నారని, ఇటువంటి పరిపాలన దేశంలో ఆంధ్రప్రదేశ్ లోనే సాగుతుందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిక్సూచిగా పాలన సాగుతుందన్నారు. అనంతరం సుదర్శన్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి జెండాను ఆవిష్కరించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మేడే యనమల రెడ్డి, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు గొల్లపల్లి సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు నరుకుర్తి వెంకటలక్ష్మి, దాసరి పెద్దకాపు, కటారి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.




# ఎ.పి.కి జగనన్న ఎందుకు కావాలంటే....

**మామిడికుదురు.నవంబర్24 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం మండలం లోని మామిడికుదురు.1 గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు,పిఏసీఎస్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్యకుమార్ లు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసినన్ని అభివృద్ధి,సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వం చేయ లేదన్నారు.చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసి మరోసారి జగనన్ననే ముఖ్యమంత్రి చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సూచించే పట్టికను ఆవిష్కరించారు. అనంతరం సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్, ఎంపీటీసీ లు నయినాల మహాలక్ష్మి, వర్ధినేని తులసీ రామ్, మల్లాడి విష్ణు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు చెల్లుబోయిన మోహినీ దుర్గ, కంచి శ్రీ రామ్,కడలి రమేష్ ,మజ్జార్ అలి, సరి?ల్ ముస్తఫా,పంచాయతీ కార్యదర్శి పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కులగణన సర్వేను సక్రమంగా చేపట్టాలి..

## గణాంకాధికారి వెంకట సుధాకర్..

**అంబాజీపేట, నవంబర్ 24, ప్రభాతవార్త..**

కుల గణన ప్రక్రియ ద్వారా సమగ్ర సమాచార సేకరణ చేపట్టి ఆయా వర్గాలప్రజలకు మరింత మెరుగైన పరిపాలన అందించే కార్యక్రమంలో సచివాలయఉద్యోగులు, వలంటీర్లు కీలకమైన విధులను నిర్వర్తించాలని గణాంకాధికారి ఐ.వెంకట సుధాకర్ అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కులగణనసర్వేపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణనలో భాగంగా కుటుంబ సభ్యుల

ప్రాథమిక సమాచారంలో జిల్లా, మండల, గ్రామం వివరాలు, గృహ ద్వితీయవివరాలతో కుటుంబ పెద్ద, ఇంటి చిరునామా, గృహ వివరాలు, ఎంతమంది తదితరఅంశాలను, కుటుంబ సబ్యుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కులగణన సర్వేలో అందరు వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రతీ ఇంటికి వెళ్లి సర్వేనిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిల్డివో ఎం.ప్రభాకరరావు,ఎంపీడీఓ కె. సత్యనారాయణమూర్తి,తహసీల్దార్ టి.మంగతాయారు. ఎంఎస్వో పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల వేటగాళ్ల హల్చల్..





## రెండు నాటు తుపాకులు, కారు స్వాధీనం..

## ఫారెస్ట్ అధికారుల అదుపులో వేటగాళ్లు..

## నిందితులను తప్పించేందుకు రంగంలో దిగిన ప్రజాప్రతినిధులు..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,నవంబర్ 24, ప్రభాతవార్త..**

గోకవరం అటవీ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో వన్యప్రాణుల వేటగాళ్ల హల్చల్ చేశారు. ఎర్రంపాలెం గ్రామ సమీపంలో రెండు షూటింగ్ రైఫిల్స్ తో వన్యప్రాణులను వేటాడుతున్న ముగ్గురిని ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రెండు షూటింగ్ రైఫిల్స్ తుపాకులతో పాటు నల్లరంగు ఫోర్డ్ ఎండీవర్ ఏపి39 ఎఫ్ డబ్ల్యు 1 నెంబరు కారుని స్వాధీనం చేసుకొని, గురువారం తెల్లవారుజామున రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయానికి తరలించారు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న కారులో అడవి పంది లేదా జింక మాంసంను గుర్తించినట్లు సమాచారం. నిందితుల్లో ఒకరు రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ గా పని చేస్తున్న నేషనల్ షూటింగ్ క్రీడాకారుడు ప్రవీణ్, అతని స్నేహితులు సాయి, కరుణాకర్ లు ఉన్నట్లు సమాచారం.గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయంలో నిందితులపైకేసు నమోదు కాకుండా అటవీ శాఖ అధికారులపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు తేవడంతో ఫారెస్ట్ అధికారులు వెనక్కు తగ్గారని తెలుస్తోంది. మీడియాకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఆరు లక్షలకు నిందితులతో బేరసారాలు జరిపినట్టు తెలుస్తోంది. తీవ్రమైన



కేసుగా పరిగణించే వన్యప్రాణులను వేట కేసును నామమాత్రపు పూచికత్తుతో వదిలివేసారంటూ అటవీశాఖ అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ,ఉన్నత స్థాయి అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# ఆధ్యాత్మిక భావనలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది

# చైర్మన్ శ్రీనివాసరావు

# ఆంధ్రాశబరిమలై చైర్మన్ కు సత్కారం

**శంఖవరం నవంబర్ 24 ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక భావనలు పెంపొందించుకోవడం ద్వారానే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆంధ్ర శబరిమలై వ్యవస్థాపక చైర్మన్ కూసుమంచి సత్య శ్రీనివాసరావు పేర్కొన్నారు. వెల్దుర్తి గ్రామంలో జరిగిన అయ్యప్ప లక్ష బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొని పూజా నిర్వహించారు. పూజ అనంతరం పలువురు గురు స్వాములు శ్రీనివాసరావు ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ వ్యయ ప్రయాసలు కూర్చి కేరళ అయ్యప్ప వద్దకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఆంధ్రాలో ప్రకృతి రమణీయ దృశ్యాల మధ్య కొండ కోనల్లో ఆంధ్ర శబరిమల అయ్యప్పను నెలకొల్పుడం ఎంతో అభినందనీయమని వారన్నారు. ఈ సందర్భంగా సత్య శ్రీనివాసరావు మాట్లాడుతూ తన జీవితమంతా అయ్యప్ప సేవకే అంకితం చేస్తున్నానని ఆంధ్ర శబరిమలైలో భక్తులు సౌకర్యార్థం మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నానని ఆయన అన్నారు తనకు గురు స్వాములు చేతుల మీదుగా సన్మానం చేయడం ఎంత ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు



# తిమ్మాపురం గ్రామపంచాయతీ

# కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరు భేష్

# :పర్యవేక్షకులు ఉమా నందూరి

**కాకినాడ రురల్,నవంబర్ 24,(ప్రభాతవార్త):**

మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ కేంద్ర ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తున్నారని సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ పై వికసిత భారత్ సంకల్పయాత్ర పర్యవేక్షకులు ఉమా నందూరి ప్రశంసలు కురిపించారు. శుక్రవారం తిమ్మాపురం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామీణ స్థాయిలో అమలు తీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులతో కలిసి వందే మాతరం గీతం ఆలపించి సభను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉమా నందూరి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్రప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రచారం,లబ్ధిదారుల మనోగతం సేకరించటానికి చేపట్టిన కార్యక్రమం వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమం అని దీని ముఖ్య ఉద్దేశం గ్రామాల వారిగా అత్యధిక అర్హులకు లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాల ప్రచారం చేసి ఇతరులు సైతం సంక్షేమ పథకాలు పొందే విధంగా పోత్సహించటానికి అన్నారు.గ్రామంలో మౌలిక సదుపాయాలైన విద్యా,ఆరోగ్యం,వ్యాపారం,మంచినీరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు.కార్యక్రమంలో విక్షిత్ భారత సంకల్పయాత్రలో భాగమైన జాతియత కల్గి ఉండాలనే విక్షిత్ భారత సంకల్పయాత్ర ప్రతిజ్ఞ సభకు హాజరైన వారితో కలిసి చేసారు.ఈ సందర్భంగా సభాధ్యక్షులు బెజవాడ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో తమ గ్రామంలో లబ్ధిదారులకు అందేలా చేస్తున్నామని,ముఖ్యంగా జల్ జీవన్,ఉజ్వల,ఆయుష్,ఆవాస్ యోజన పథకాలను అర్హత కల్గిన ప్రతీ



ఒక్కరికీ తమ గ్రామంలో లబ్ధిచేకూరేలా చేసమని,లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను చేరవేయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన సచీవాలయ,వాలంటీర్ వ్యవస్థ చాలా సమర్ధవంతంగా పనిచేసిందన్నారు. గ్రామానికి విడుదల అయిన 14,15 ఫైనాన్స్ గ్రాంట్లు పూర్తి స్థాయిలో గ్రామంలో అభివృద్ధి చేసామన్నారు.తమ గ్రామ అభివృద్ధికి గాను సోషల్ సెక్యూరిటీ అవార్డు,ఇతర ఆరు విభాగాల్లో అవార్డులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ నోడల్ అధికారి,రమణా రెడ్డి, డి పి ఓ కె.భారతి సౌజన్య,డిస్టిక్ నోడల్ అధికారి రమణా రెడ్డి, డి ఎల్ డి ఓ పి.నారాయణ మూర్తి,ఎండిఓ కె.స్వప్న,మండల పరిషత్ వైస్ చైర్మెన్ విరీష గ్రామ ప్రజలు, వివిధ పథకాల లబ్ధిదారులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ కు అపూర్వ స్పందన

# : టిడిపి నాయకులు నున్న దొరబాబు

**కాకినాడ రూరల్ ,నవంబర్24(ప్రభాతవార్త):**

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు కటకంశెట్టిప్రభాకర్ (బాబి) నేతృత్వంలో గత నూట పది రోజులుగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు అపూర్వ స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు నున్న దొరబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ పథకం ద్వారా ఐదు రూపాయలతో పేదలకు కడుపు నింపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్ మూసివేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు.ఇంతటి మహోన్నతమైన కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యాన్ని చేసినందుకు కటకం శెట్టి ప్రభాకర్ కు అభినందనలు తెలియజేసారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్, పెద్దిరెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు



# జగన్‌కు జైలుకు పోయే రోజు దగ్గర్లోనే: ప్రత్తిపాటి

# యువగళం విజయవంతంపై జిల్లా నేతలతో సమావేశం

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడం, బెయిల్ రద్దై జగన్ మళ్లీ జగన్ జైలు పోవడం ఖాయమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఒకవైపు స్కిల్ కేసులో చంద్రబాబుకు పూర్తిస్థాయి బెయిల్ రావడం, మరోవైపు యువగళం పునఃప్రారంభంతో వైకాపాలో వణుకు మొదలైందన్నారు ప్రత్తిపాటి. రాష్ట్రంలో వైకాపా రోజులు లెక్క బెట్టుకోవాల్సిందేనని, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఒకవైపు .. భువనేశ్వరి, లోకేశ్ మరోవైపు రాష్ట్రం మొత్తం పర్యటించబోతున్నారని, ఆ హెూరులోనే జగన్ కొట్టుకుబోతున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఈ నెల 27న యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభించనున్న నేపథ్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ముఖ్య నాయకులతో జోన్-2 ఇన్‌ఛార్జిగా ప్రత్తిపాటి పుల్లారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. యువగళం పాదయాత్ర విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కాకినాడలోని తెదేపా కార్యాలయంలో నాయకులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇకపై వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి



తీసుకెళ్లడమే ఏకైక అజెండా అని ఈ సందర్భంగా నాయకులకు ఆయన స్పష్టం చేశారు. జగన్ వైఫల్యాలు, వైకాపా ప్రభుత్వ అరాచకాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడమే ఏకైక లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పనిచేస్తాయని... వచ్చే ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని స్పష్టం చేశారు. హింసించే రాజు 23వ పులకేశి తరహాలో మారిన జగన్ రెడ్డి పక్కరాష్ట్రాలకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకునే పరిస్థితి కూడా లేకుండా నవ్వులపాలు చేశారని మండిపడ్డారు. ఎక్కడైతే ఆగిందో అక్కడ్నుంచే ఈనెల 27న ఉదయం 10.19 గంటలకు పొదలాడ నుంచి లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పొదలాడ నుంచి 2 కి.మీ. పాదయాత్ర తర్వాత తాటిపాక కూడలిలో భారీ బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగిస్తారని వెల్లడించారు. పాదయాత్ర రూట్ మ్యాప్‌పై ఎప్పటికప్పుడు మీడియాకు సమాచారమిస్తామని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో యువగళం పాదయాత్ర 18 రోజుల పాటు అద్భుతంగా జరిగేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జగన్‌రెడ్డి తప్పు మీద తప్పు చేస్తున్నారని.. ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి తప్పు మీద తప్పు చేస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం, పార్టీ అధోగతి పాలైందని అన్నారు. చంద్రబాబుకు ఎక్కడా సంబంధం లేకపోయినా కేసులు పెడుతున్నారని.. వినే అధికారులు ఉన్నారు కదా, వినే సీఐడీ ఉంది కదా అని విచ్చలవిడిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో వైకాపా తరఫున పోటీ చేయాలనుకున్న వారు కూడా పారిపోయే దుస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టేశారని... తెచ్చిన అప్పులను ఏం చేశారో కూడా చెప్పుకోలేని పరిస్థితుల్లో జగన్‌రెడ్డి ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజలను చైతన్యవంతులను చేయడమే ఏకైక లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పనిచేస్తాయని... వచ్చే ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని స్పష్టం చేశారు. రాబోయేది తెదేపా-జనసేన ప్రభుత్వమే అని మరోసారి స్పష్టం చేశారు.

# సామాజిక సాధికార బస్సు యాత్ర ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

**తుని (శంకవరం) నవంబర్ 24 ప్రభాతవార్త**

తుని పట్టణంలో జరగనున్న సామాజిక సాది కారబస్సుయాత్ర బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. శనివారం తుని పట్టణం రాజా గ్రౌండ్ లో జరిగే బస్సు యాత్రలో రాష్ట్ర మంత్రులు ,ఏమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగే రోడ్డు మార్గాలను, సభా వేదిక పరిసరాలను జిల్లా ఎస్పీ స్వయంగా స్థానిక పెద్దాపురం డి ఎస్ పి లతా కుమారి తో కలిసి పరిశీలించారు. స్థానిక పోలీసు అధికారులతో ఎస్పీ ఈ బస్సు యాత్రలో పాల్గొనే మంత్రులు ఇతర ప్రజాప్రతినిధుల భద్రత నిమిత్తం, సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తీసుకోవాల్సిన బందోబస్తు , వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్లింపు అంశాలను సమీక్షించి తగిన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. ఎస్పీ వెంట ఏ ఎస్పీ శ్రీనివాస్ పెద్దాపురం డిఎస్పి లతా కుమారి , ట్రైనీ డీఎస్పీ , తుని పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీ గీతా రామకృష్ణ తదితరులు ఉన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps